Sri Chaitanya
NEET-LONG TERM
VAIDYAH
2026
ADMISSIONS OPEN


www.prajapaksham.in
PRAJAPAKSHAM

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం


Sri Chaitanya
NEET-LONG TERM
VAIDYAH
2026
ADMISSIONS OPEN

సంపుటి 08, సంచిక: 195 | ఆదివారం | 15 -06-2025 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00





NEET 2025 Results
పిల్లలు డాక్టర్ కావాలని ఎన్నో త్యాగాలు చేసి...
అలుపెరుగని శ్రమ చేసిన తల్లిదండ్రులకు
తమ పిల్లలకు దేశం గర్వించే
ర్యాంకులను అందించిన హైదరాబాద్ శ్రీచైతన్య
Infinity Learn
ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1000 లోపు 98 ర్యాంకులు
Smt. Sushma
Academic Director
RANK 108 R BRAHMANI
RANK 116 KANDREGULA NITHI
RANK 129 B V ABHINAY CHOWDARY
RANK 132 UTKARSH JHA
RANK 133 S KAMMUGARI MD SOHAEL
RANK 158 DIVYA
RANK 170 TANMAY TEJUS
RANK 192 NAGA MANASVINI SIVA
RANK 206 PRATEEK SINGH
RANK 208 ADIVISWAMY MATAM A
RANK 222 PONTHALA TRIVIKRAM
RANK 225 PANSHUL SINGH
RANK 228 CHADA AKSHITH
RANK 233 NIVEDITA GUPTA
RANK 238 TATINENI SREENIDHI
RANK 249 V VALLI DEVASENA
RANK 258 R JAGANNIVASAM
RANK 265 SABBANI LALITH VARENYA
RANK 286 HEM HASITH NATTAVA
RANK 294 NITESH R DIPALI
RANK 298 SAUMYE GOYAL
RANK 308 SHRUTI BOYANI
RANK 311 YASHITA
RANK 336 P RACHALA SHAINAND
RANK 341 MOHAMMED YUSUF
RANK 345 M VAISHNAVI
RANK 358 DASARI JAHNAVI
RANK 363 ANUJ GUPTA
RANK 388 LALIT SAI KOSARAJU
RANK 401 ANAS MUZAFFAR
RANK 403 ASHUTOSH VERMA
RANK 430 OM ANAND
RANK 432 AYAN AADEEP
RANK 433 PAGADPWAR HARSHIT
RANK 443 RUCHI GOYAL
RANK 443 GORANTLA SAI RITHVIK
RANK 444 KRUTHIKA J
RANK 464 UNNATI GARG
RANK 469 K AKHIRANAND REDDY
RANK 473 JASWATH C S
RANK 510 PRATYUSH PANDEY
RANK 516 O AARUSH LAKSHMAN
RANK 519 SURYANSH SINGH PATEL
RANK 551 M CHANDAN ABHINAV SAI
RANK 553 SIDDHARTH SASIKUMAR
RANK 565 GURU SAI L V
RANK 583 AGARWAL ANANYA
RANK 601 NAVEEN JAYAVEL V
RANK 609 DAVAN BABU
RANK 612 HEMILA PATEL
RANK 617 PRITHVI S
RANK 629 SARTHAK S VALEKAR
RANK 643 AVANTHIKA SUBASH
RANK 654 SHAIK NIHAL PARVEZ
RANK 660 HARISH GOUTHAM
RANK 672 MARRAPU JAYADEEP
RANK 681 SYEDA FARIYA ADEEN
RANK 682 HARDIK KAPOOR
RANK 706 NALLAM VAMSI KRISHNA
RANK 710 KOSURI EEKSHITH VARMA
RANK 714 CHENNAMARAJU PRAKHYA
RANK 718 BEHARA SAI SAATVIKA
RANK 723 MADHUMITA JOSHI
RANK 738 TIRUMANI DEZINY
RANK 764 NIDHEESH VINAY RAO
RANK 765 ASHUTHOSH M
RANK 767 BANDLAMUDI CHANAKYA
RANK 803 NIHAL SAGAR VISHNU
RANK 817 ZAHEDA AREEBA
RANK 830 P RUDRA SRI GANESH
RANK 840 M AKUL YADAV
RANK 857 VEDANT PATIL
RANK 861 KORADALA PRAGNA
RANK 871 A TANUSHREE
RANK 875 GIRADA LAKSHMI CHARAN
RANK 879 CHETAN SAI V
RANK 903 ATHARVA
RANK 933 ADVIKA MULLAPUDI
RANK 935 JAVVAJI RUPESH
VAIDYAH-26
NEET LONGTERM PROGRAM
Admissions Open
WHILE OTHERS TEACH, WE TRANSFORM ASPIRANTS INTO TOPPERS
Sri Chaitanya's revolutionary VAIDYAH Program for NEET Long-Term aspirants has delivered unmatched success in NEET . With a focused curriculum, expert mentorship and rigorous training, 2 out of every 3 students have achieved their dream of entering top medical colleges!
Personalized guidance by senior faculty
Daily practice & intensive revision
Stress-free, student-friendly learning environment
Proven track record of top ranks and high selection ratio
Merit concessions based on NEET-2025 Marks in Telangana
Marks range | Concession
>370 | 90%
360 to 369 | 75%
350 to 359 | 60%
340 to 349 | 50%
330 to 339 | 40%
320 to 329 | 30%
300 to 319 | 20%
Note: above concessions are applicable upto 20th June 2025
HYDERABAD: DILSUKHNAGAR ZONE: BOYS RESIDENTIAL: HERITAGE BUILDING A/C: 9177529351 | PANANIYA SEMI A/C: 8247845513 | GIRLS RESIDENTIAL: BANDLAGUDA A/C: 8247008202 | LB NAGAR SEMI A/C: 9177034563 | DSNR DAYS ZONAL: 9100114830 | NARAYANAGUDA NEW LTC CAMPUS: 9154137370 | KUKATPALLY ZONE: BOYS RESIDENTIAL: AGASTYA SRI BHAVAN-3 A/C: 9100984961 | AGASTYA SRI BHAVAN-2 SEMI A/C: 9949436457 | VYAS BHAVAN MALLAMPET: 9963964188 | GIRLS RESIDENTIAL: SAI SOUDHAM-2 A/C: 9177507382 | LAND MARK NON-A/C: 9701640765 | VIDHATHRI BHAVAN SEMI A/C: 8977002958, KPHB RAMAN BHAVAN: 9676990309 | KUKATPALLY DAY SCHOLAR: 9177111845 | MADINAGUDA: 9177016306 | SR NAGAR: AKSARA BHAVAN: 8099287694
శ్రీచైతన్య విద్యాసంస్థలు
Scan the QR code for Registration
Sri Chaitanya ACADEMY
India's Most Trusted
Result-Oriented Coaching Center!
ADMISSIONS OPEN
NEET & IIT-JEE
1 & 2 Years Courses
GUKESH DOMMARAJU
World Chess Champion
HYDERABAD: KUKATPALLY - 91778 67087 | KONDAPUR - 95151 11428 | SUCHITRA - 70931 27444 | TRIMULGHERRY - 91774 44837 | DILSUKHNAGAR - 91774 44326 | HIMAYATHNAGAR - 91774 44341 | AMEERPET - 95151 11054 | SHAIKPET - 91774 44350
Know Your Place Among Crores of Students
Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...
India's largest scholarship amount
Get UPTO 100% SCHOLARSHIP*
• NASA Trips
• Gadgets
• Cash Prizes
FOR GRADES 7-12
SCORE 2025
INDIA S LARGEST SCHOLARSHIP EXAM
For students of classes 3 to 11 (CBSE & STATE)
శ్రీచైతన్య స్కూల్
టెక్నో కరిక్యులమ్
Sri Chaitanya Educational Institutions
Infinity Learn
రిజిస్ట్రేషన్లు జరుగుతున్నవి
Exam Dates 28 సెప్టెంబర్ & 12 అక్టోబర్ 2025
Scan the QR code for Registration
SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score






www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★



స్వతంత్రతను కోల్పోతున్న ఎన్నికల కమిషన్

పరీక్షకు సిద్ధమవుతున్న రేవంత్ సర్కార్

మధ్యప్రదేశ్‌లో ఎదురుకాల్పులు

లోపలి పేజీల్లో



సంపుటి 08, సంచిక: 195 | ఆదివారం | 15 -06-2025 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00




## ‘నీట్’లో అర్హత సాధించిన 12.36 లక్షల మంది

- తెలంగాణ విద్యార్థి కాకర్ల జీవన్ సాయికుమార్‌కు 18వ ర్యాంక్
- ఎపి విద్యార్థి కార్తీక్‌రామ్‌కు 19వ ర్యాంక్
- ప్రథమ స్థానంలో రాజస్థాన్ విద్యార్థి మహేశ్ కుమార్

**న్యూఢిల్లీ :** లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న నీట్ (యుజి) ఫలితాలు వచ్చాయి. దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి ఫలితాలను ఎన్‌టిఎ అధికారులు శనివారం విడుదల చేశారు. మే 4న జరిగిన నీట్ యుజి పరీక్ష ప్రాథమిక ‘కీ’ని ఇటీవల విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించిన అధికారులు.. తాజాగా ఫలితాలను ప్రకటించారు. రాజస్థాన్‌కు చెందిన మహేశ్ కుమార్ అగ్రస్థానంలో నిలవగా, మధ్యప్రదేశ్‌కు చెందిన ఉత్కర్ష్ అవధియా రెండవ ర్యాంకు సాధించారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) ప్రకటించింది. మహారాష్ట్రకు చెందిన కృషాంగ్ జోషి మూడవ, ఢిల్లీకి చెందిన మృణాల్ కిషోర్ ఝూ నాల్గవ ర్యాంకు సాధించారు. మహిళలలో ఢిల్లీకి చెందిన అవికా అగర్వాల్ జాతీయ స్థాయిలో ఐదవ ర్యాంకును సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఈ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. తెలంగాణ నుంచి 41,584 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి 36,776 మంది నీట్‌లో అర్హత సాధించారు. తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయికుమార్ 18వ ర్యాంక్, షణ్ముఖ నిషాంత్ 37వ ర్యాంక్, మంగరి వరుణ్ 46వ ర్యాంక్, యంద్రపాటి షణ్ముఖ్ 48వ ర్యాంక్ సాధించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి దర్బా కార్తీక్‌రామ్‌కు 19వ ర్యాంక్, కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంక్ దక్కించుకున్నారు. 22.09 లక్షల మంది పరీక్షకు అర్హత సాధించగా, 12.36 లక్షల మందికి పైగా అభ్యర్థులు అర్హత సాధించారు. గత సంవత్సరం 13.15 లక్షల మంది అర్హత సాధించిన అభ్యర్థులతో పోలిస్తే ఈ సంఖ్య తగ్గింది. అయితే, గత సంవత్సరం పరీక్షకు హాజరైన వారి సంఖ్య తరువాయి 6లో

## సినీ పరిశ్రమ అభివృద్ధికి
# ఏం కావాలో అడగండి





- ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది
- హాలీవుడ్, బాలీవుడ్‌ను హైదరాబాద్ గడ్డపైకి తేవాలి
- రాష్ట్ర ప్రభుత్వం కొంత కఠినంగా ఉన్నా అది అభివృద్ధిలో భాగమే
- తెలంగాణ రైజింగ్ – 2047లో సినీ పరిశ్రమకు చాప్టర్‌ను కేటాయిస్తాం
- తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డుల ప్రదానోత్సవంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటన





### గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్లు

ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆలోచనలు, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకుగానూ గద్దర్ ఫౌండేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. ఫౌండేషన్‌కు అవసరమైన నిధులు కేటాయిస్తామని గతంలో జరిగిన గద్దర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రజాపక్షం/హైదరాబాద్

హాలీవుడ్, బాలీవుడ్‌ను హైదరాబాద్ గడ్డమీదకు తీసుకురావాలని, రాష్ట్ర ప్రభుత్వం తరపున సినీ పరిశ్రమకు పూర్తి సహకారం, ప్రోత్సాహాన్ని కల్పిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, అందరూ కలిసికట్టుగా అభివృద్ధి పథంవైపు నడవాలని సినీ పరిశ్రమను సిఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొంత కఠినంగా కనిపిస్తున్నప్పటికీ, అది అభివృద్ధిలో భాగమేనని, సినీ పరిశ్రమను ఎంతో అభిమానంగా చూసుకుంటామని, తోడ్పాటునందిస్తూ, సముచిత స్థానాన్ని కల్పిస్తామని హామీనిచ్చారు. సినీ పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తరపున ఏం కావాలో అడగాలని, అందుకు పూర్తి సహకారాన్ని అందిస్తామని, పూర్తి అండగా ఉంటామని రేవంత్ రెడ్డి భరోసానిచ్చారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ‘తెలంగాణ గద్దర్ ఫిలిం’ తరువాయి 6లో




## విమాన ప్రమాదం పరిశోధనకు ఉన్నతస్థాయి ప్యానెల్

- దర్యాప్తు సజావుగా సాగుతోంది
- విమానం కూలిపోవడానికి ముందు ఏం జరిగిందో తెలుసుకోవడానికి అతృతతో చూస్తున్నా
- ప్రమాదాన్ని అన్ని కోణాల్లోనూ విశ్లేశిస్తున్నాం
- పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ :** గుజరాత్ అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదానికి గల కారణాలను పరిశోధించడానికి ఉన్నత స్థాయి ప్యానెల్‌ను ఏర్పాటు చేశామని, దర్యాప్తు సజావుగా సాగుతోందని ప్రభుత్వం శనివారం తెలిపింది. గురువారం కూలిపోయిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్ బాక్స్‌ను శుక్రవారం సాయంత్రం సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ డీకోడింగ్ ద్వారా విమాన ప్రమాదానికి కొన్ని క్షణాల ముందు ఏమి జరిగిందో తెలుస్తుందని పౌర విమానయాన మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. దేశంలో చాలా కఠినమైన విమానయాన భద్రతా ప్రమాణాలు, బలమైన ప్రోటోకాల్‌లు ఉన్నాయని, భద్రతను మరింత మెరుగుపరచడానికి చేయాల్సినవి అన్నీ చేస్తామన్నారు. విమాన ప్రమాదం చుట్టూ ఉన్న అన్ని కోణాలను విశ్లేషిస్తామన్నారు. హోం కార్యదర్శి అధ్యక్షతన ఉన్నత స్థాయి బహుళ క్రమశిక్షణా కమిటీ వేశామని, ఈ కమిటీ సోమవారం సమావేశమవుతందని, మూడు నెలల్లో నివేదికను సమర్పిస్తుందని భావిస్తున్నామన్నారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తు సజావుగా జరుగుతుందని పౌర విమానయాన కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా అన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎఎఐబి) ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తోంది. కాగా, విలేకరుల సమావేశానికి ముందు, ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన వారికి నివాళులర్పించడానికి ఒక నిమిషం మౌనం పాటించారు. బాధితులను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించడానికి డిఎన్‌ఎ పరీక్షలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. డిఎన్‌ఎ ప్రక్రియలో గుజరాత్ ప్రభుత్వం తరువాయి 6లో

# బనకచర్లను అడ్డుకోండి

- ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను నిలువరించండి
- పిఎఫ్‌ఆర్‌ను తక్షణమే తిరస్కరించాలి
- కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్
- కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌కు రాసిన లేఖ విడుదల



ప్రజాపక్షం/హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీ ఫీజబిలిటీ రిపోర్ట్ (పిఎఫ్‌ఆర్)ను తక్షణమే తిరస్కరించాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్‌ను(డిపిఆర్) అడ్డుకోవడంతో పాటు ఆ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను నిలువరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు శుక్రవారం రాసిన లేఖను శనివారం విడుదల చేశారు. నీటి కేటాయింపులు లేకుండా ప్రాజెక్టులు నిర్మించే నైతికత ఆంధ్రప్రదేశ్‌కు తరువాయి 6లో

## గోదావరిలోనూ
# జలదోపిడీ

- ఎపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలి
- పూర్తిగా నష్టం జరగకముందే ప్రాజెక్టును నిలువరించాలి
- రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఎలాంటి పోరాటాలకైనా బిఆర్‌ఎస్ కలిసివస్తుంది
- మాజీమంత్రి హరీశ్‌రావు

ప్రజాపక్షం/హైదరాబాద్

కృష్ణా జలాల్లో జలదోపిడీ జరిగినట్టుగా గోదావరి జలాలను కూడా ‘బనకచర్ల’ ద్వారా ఎపి ప్రభుత్వం దోపిడీ చేస్తోందని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు దుయ్యబట్టారు. బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు మౌనం వీడి, ఎపి సిఎం చంద్రబాబు చేస్తున్న జల దోపిడిని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి, పూర్తిగా నష్టం తరువాయి 6లో




ఇండ్ల స్థలాల కోసం పేదల నిరీక్షణ ఇంకెన్నాళ్లు?
గుడిసెవాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి 05





ప్రతిసారీ అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్స్ చివరిలో తడబడి, ఓటమిపాలై వెనుదిరిగే చేదు అనుభవాల నుంచి దక్షిణాఫ్రికా బయటపడింది. 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత, మొట్టమొదటిసారి అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) ట్రోఫీని టెస్టు చాంపియన్‌షిప్ రూపంలో కైవసం చేసుకుంది. ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్ తొలి ఇన్నింగ్స్‌లో 74 పరుగులు వెనుకంజలో ఉన్నప్పటికీ, ప్రత్యర్థిని రెండో ఇన్నింగ్స్‌లో 207 పరుగులకు కట్టడి చేసింది. విజయానికి అవసరమైన 282 పరుగుల లక్ష్యాన్ని ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించి, ఐదు వికెట్ల తేడాతో విజయభేరి మోగించింది. ప్రపంచ టెస్టు చాంపియన్‌గా నిలిచింది.

## తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే
# అన్ని జిల్లాలకూ నీరందేది

- కాళేశ్వరం బ్యారేజీలు పునర్‌నిర్మించొద్దు
- వాటి నిర్వహణ కోసం ఏటా వేలకోట్ల రూపాయలు ఖర్చుచేయొద్దు
- కాళేశ్వరం అంటేనే కెసిఆర్ అన్నవాళ్లు నేడు నోరుమూసుకుంటున్నారు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి

గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, ప్రజలపై భారం మోపే ప్రాజెక్టులోని బ్యారేజీలను పునర్‌నిర్మించకుండా రద్దుచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కాళేశ్వరం నిర్వహణ కోసం ఏటా వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును ఖర్చు చేయొద్దు అని ప్రభుత్వానికి సూచించారు. శనివారం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కెసిఆర్ అంటే కాళేశ్వరం... కాళేశ్వరం అంటే కెసిఆర్ అన్నోళ్లు నేడు నోరు మూసుకున్నారని, తన మెదడును కరిగించి డిజైన్ చేశానని, కాళేశ్వరానికి అన్నీ నేనే అన్న కెసిఆర్ ఇప్పుడు నాకు సంబంధం లేదంటున్నారని తరువాయి 6లో

## మానేరు రివర్ ఫ్రంట్ అవినీతిపై
# విజిలెన్స్ విచారణ

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్
- తీగల వంతెన నిర్మాణ పనుల్లోనూ అవినీతి
- పర్యాటకరంగ అభివృద్ధికి చేపట్టిన పనులు మధ్యలోనే ఆగిపోయాయి
- మాజీమంత్రి గంగుల కమలాకర్ అనుచరులకే కాంట్రాక్ట్ ఇచ్చారు
- అన్ని పనులూ లోపభూయిష్టంగా మారాయి
- మాజీ ఎమ్మెల్యే ఆరోపణ



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి

పర్యాటరంగ అభివృద్ధి కోసం కరీంనగర్ జిల్లాలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన మానేరు రివర్‌ఫ్రంట్, తీగల వంతెన నిర్మాణ పనుల్లో పూర్తిగా అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని విజిలెన్స్ ద్వారా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి తరువాయి 6లో

## ఆహార కేంద్రంవద్ద ఐడిఎఫ్ కాల్పులు

16 మంది పాలస్తీనియన్లు మృతి

**గాజా :** గాజాలో శనివారంనాడు ఇజ్రాయెల్ సైన్యం చేసిన దాడుల్లో 16 మంది పాలస్తినా పౌరులు మరణించారు. మరో 125 మంది గాయపడ్డారు. నెట్‌జారిమ్ కారిడార్ సమీపంలో ఇజ్రాయెల్, అమెరికా మద్దతుతో నడుపుతున్న మానవ ఆహార సహాయ ఫౌండేషన్ కేంద్రానికి భారీసంఖ్యలో ప్రజలు ఆహారంకోసం వెళుతున్నప్పుడు ఇజ్రాయెల్ సైనికులు కాల్పులు జరిపారని, ఈ కాల్పుల్లో 11 మంది మరోచోట కాల్పుల్లో ఐదుగురు మరణించారనీ ప్రజలు మరణించారని అల్ అవ్దా, అల్ అక్సా ఆసుపత్రుల వైద్యులు శనివారంనాడు చెప్పారు. ఐతే ఈ విమర్శలపై ఇజ్రాయెల్ రక్షణ బలగాలు ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. గాజాలో ప్రస్తుతం ఇజ్రాయెల్–అమెరికా సహాయంతో తరువాయి 6లో



## ప్రభుత్వ పెద్దలు చెబితేనే
# ఫోన్ ట్యాప్ చేశా

‘సిట్’ విచారణలో ప్రభాకర్ రావు వెల్లడి?



ప్రజాపక్షం/ హైదరాబాద్

అవును ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డాము.. ఇందు కోసం ఎస్ఐబిలో ప్రత్యేక ఆపరేషన్స్ టీమ్ (ఎస్ఒటి)ని ఏర్పాటు చేశామని ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ 1 నిందితుడు ఎస్ఐబి మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావు సిట్ విచారణలో శనివారం వెల్లడించినట్లు తెలిసింది. వెస్ట్‌జోన్ డిసిపి విజయ్ కుమార్‌తో పాటు జూబ్లీహిల్స్ ఏసిపి వెంకటగిరి మరో ఐదుగురు సభ్యులు గల సిట్ బృందం ప్రభాకర్ రావును లోతుగా తరువాయి 6లో




## ఆకాశంలో షికార్లు



గుజరాత్‌లో చోటు చేసుకున్న విమాన ప్రమాదం దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసింది. విమాన ప్రయాణం అంటేనే భయపడే పరిస్థితిని నెలకొంది. అయితే, కొంత మంది విమానంలో ప్రయాణించడానికి ఉత్సాహం చూపిస్తారు. అలాంటి వారిలో జపాన్‌కు చెందిన టాకుయా ఇవామోటో నెంబర్ వన్. అతను విమాన ప్రయాణాలు చేయడమేకాదు.. ఆకాశంలో షికార్లు కొట్టడంలో రికార్డు కూడా సృష్టించాడు. ఇవామోటో 2021 నవంబర్ 1 నుండి 30 వరకు 228 షెడ్యూల్డ్ విమాన ప్రయాణాలు చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించాడు. అంతేకాదు, ఒక సంవత్సరంలో అత్యధిక షెడ్యూల్డ్ విమాన ప్రయాణాలు చేసిన రికార్డు కూడా అతని పేరుమీదే ఉంది. 2021 అక్టోబర్ 1 నుండి 2022 సెప్టెంబర్ 29 వరకు 2,475 షెడ్యూల్డ్ విమాన ప్రయాణాలు చేసి మరో గిన్నిస్ రికార్డు సాధించాడు. విమానాలకు సంబంధించిన ఇతర రికార్డుల విషయానికి వస్తే, ఎఎన్ఎ బేస్ మెయింటెనెన్స్ టెక్నిక్ కంపెనీ లిమిటెడ్ సాంకేతిక బృందం కేవలం 4 గంటలు 4 నిమిషాలు 17 సెకన్లలో వాణిజ్య విమాన ఇంజిన్‌ను మార్చి గిన్నిస్ రికార్డు నెలకొల్పింది. జపాన్‌కు చెందిన విమానయాన ఫొటోగ్రాఫర్ చార్లీ ఫురుషో 156 విమాన సంస్థల విమానాల్లో ప్రయాణించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సొంతం చేసుకున్నాడు. జున్ టకాహాషి (జపాన్, జననం: 1922 అక్టోబర్ 8) ఫుజికావా ఎయిర్‌ఫీల్డ్ గ్లైడర్లను టోవ్ చేస్తూ వృద్ధ వాణిజ్య పైలట్‌గా గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించాడు. న్యూ ఇషిగాకి ఎయిర్‌పోర్ట్ నిర్మాణ సమయంలో, 1,700 మంది స్థానికులు, పర్యాటకులు కలిసి 107.6 మీటర్ల పొడవైన కబాబ్‌ను తయారు చేసి గిన్నిస్ పుస్తకంలో చోటు సంపాదించారు. న్యూ ఇషిగాకి ఎయిర్‌పోర్ట్ నిర్మాణ సమయంలో, 1,700 మంది స్థానికులు, పర్యాటకులు కలిసి 107.6 మీటర్ల పొడవైన కబాబ్‌ను తయారు చేసి గిన్నిస్ పుస్తకంలో చోటు సంపాదించారు.

## ఎఐ మాయాజాలం!



కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఎఐ) అన్ని రంగాల్లోనూ ప్రకంపనలు సృష్టిస్తున్నది. సోషల్ మీడియాలో ఎఐని విస్తృతంగా ఉపయోగిస్తున్న తరుణంలో, ఏది నిజమో, ఏది అబద్ధమో తెలుసుకోవడం అసాధ్యమవుతున్నది. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన 'ఎమోషనల్ సపోర్ట్ కంగారూ' వీడియో అలాంటిదే. ఇది నిజమైనది కాదని, ఎఐ సాయంతో సృష్టించిందని నిర్ధారణ కావడంతో అంతా ఆశ్చర్యపోతున్నారు. అంతగా వైరలైన ఆ వీడియోలో, ఒక మహిళ తన 'ఎమోషనల్ సపోర్ట్' కంగారూను విమానంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా, విమాన సిబ్బంది అడ్డుకుంటున్న వైనం ఉంది. వారితో ఆమె వాగ్వాదానికి కూడా దిగినట్టు ఉంది. కాగా, కంగారూ తన చేతిలో బోర్డింగ్ పాస్ పట్టుకొని, శాంతంగా నిలబడి ఉండడం కూడా వీడియోలో కనిపిస్తున్నది. ఇది నిజమేనని చాలా మంది నమ్మారు. కానీ, అంతా ఎఐ మాయాజాలమేనని తేలడంతో నివ్వెరపోయారు. ఈ వీడియోను 'ఇన్ఫినిట్ అన్‌రియాలిటీ' అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీ ఎఐ సాయంతో రూపొందించింది. ఈ పేజీ, హిప్పో, జిరాఫ్, పంది వంటి జంతువులను విమానాల్లో ప్రయాణిస్తున్నట్లు చూపించే అనేక ఎఐ వీడియోలను పోస్ట్ చేస్తుంది. కాగా, తాజా వీడియో ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్), ఫేస్‌బుక్ వంటి ప్లాట్‌ఫామ్స్‌లో లక్షలాది వ్యూస్‌ను సంపాదించింది. విచిత్రం ఏమిటంటే, దీనిని పోస్ట్ చేసిన వ్యక్తి, ఎఐ అని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, అత్యధిక శాతం మంది దానిని గమనించకపోవడం. ఎఐ సాయంతో సృష్టించిన కంటెంట్ ఎంత నిజమైనదిగా కనిపిస్తుందో, అది ప్రజలను ఎలా మోసం చేయగలదో ఈ ఘటన నిరూపిస్తున్నది. కాబట్టి, సోషల్ మీడియాలో కనిపించే అసాధారణ వీడియోలను చూసేటప్పుడు, అవి నిజమైనవో కృత్రిమంగా సృష్టించబడినవో అనే విషయంలో జాగ్రత్తగా పరిశీలించాలి.

## పిచ్చికి పరాకాష్ట..




'ఎవరి పిచ్చి వారికి ఆనందం' అంటారు. నిజమే... కానీ, ఆ పిచ్చి ప్రాణాలు తీసేదిగానో, తీసుకునేదిగానో మారకూడదు. సోషల్ మీడియాలో హఠాత్తుగా సెలబ్రిటీగా మారిపోవాలన్న తపన... రీల్స్‌కు ఎక్కువ వ్యూస్ రావాలన్న కోరిక ఎంతో మందిని ప్రమాదాల్లోకి నెడుతున్నది. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు తీస్తున్నది. అమెరికాలో 19 సంవత్సరాల రెన్నా ఒరూర్కీ అనే అమ్మాయి మృతి సోషల్ మీడియా వేలం వెర్రికి అద్దం పడుతున్నది. అమెరికాలో ఇప్పుడు వైరల్‌గా మారిన 'డస్టింగ్ చాలెంజ్'లో పాల్గొనడమే ఆమె మరణానికి కారణమని వైద్యులు ప్రకటించారు. ఇంతకీ 'డస్టింగ్ చాలెంజ్' అంటే ఏమిటి? ఇళ్లలో వస్తువులు, ముఖ్యంగా కంప్యూటర్ స్క్రీన్, కీబోర్డులను శుభ్రం చేయడానికి ఉపయోగించి 'స్ప్రే'లను పీల్చడం. గతంలో బ్లూవేల్, బ్లాకౌట్ వంటి ప్రమాదకర సవాళ్ల జాబితాలోకి 'డస్టింగ్ చాలెంజ్' కూడా చేరుతుంది. ఈ చాలెంజ్‌ని సీరియస్‌గా తీసుకున్న కొంత మంది క్లీనింగ్ స్ప్రేను గట్టిగా పీల్చి అనారోగ్యానికి గురవుతున్నారు. చాలా మంది గుండె పోటుకు గురవుతున్నారు. అయినప్పటికీ, సోషల్ మీడియాలో పాపులర్ అవడం కోసం రెన్నా వంటి వాళ్లు ఈ ఛాలెంజ్ స్వీకరించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఏరోసోల్ ప్రొపెల్లెంట్‌లను పీల్చుకుంటున్న వైనాన్ని వీడియో తీసి, సోషల్ మీడియాలో పెట్టే వెర్రి పెరిగిపోవడం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. క్లీనింగ్ స్ప్రేల ఉత్పత్తుల్లోని రసాయనాలు తల తిరగడం, వికారం, అస్పష్టమైన మాటలు, మన్వయ లోపానికి కారణమవుతాయి. అంతులేని ఆనందం లేదా తీవ్రమైన భావోద్వేగం వంటి లక్షణాలు కనిపిస్తాయి. డస్టింగ్ ఛాలెంజ్‌తో ముడిపడి ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాలలో ఒకటి సడన్ స్నిఫింగ్ డెత్ సిండ్రోమ్ (ఎస్ఎస్‌డిఎస్). రూర్కీ మృతికి ఇదే కారణమని వైద్యులు తేల్చారు. గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస సరిగ్గా తీసుకోలేకపోవడం వంటి కారణాలతో మరణం సంభవిస్తుంది. ఇలాంటి ప్రమాదకరమైన చాలెంజ్‌కి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

## ఏకాంత జీవితం



యాంత్రిక జీవితంతో విసుగు చెందినప్పుడు, ఎక్కడికైనా దూరంగా వెళ్లి, కొన్ని గంటలు లేదా కొన్ని రోజులు ప్రశాంతంగా ఉండాలని జీవితంలో ఒకసారైనా అనుకోని వారు దాదాపు ఉండరు. అయితే, చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌కు చెందిన 35 ఏళ్ల మిన్ హెంగ్‌కై మాత్రం శాశ్వతంగా ఏకాంతవాసాన్ని ఎంచుకొని అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాడు. కుటుంబ భారం మోయడానికి అతను రోజుకు పది గంటలు రైడ్‌హెయిలింగ్ డ్రైవర్‌గా పనిచేస్తూ, నెలకు 1,400 డాలర్లు సంపాదించేవాడు. కానీ, ఖర్చులతోపాటు అప్పులు కూడా పెరగడంతో, ఎంత కష్టపడ్డా ఫలితం ఉండదన్న నిర్ణయానికి వచ్చాడు. ఉద్యోగం, వివాహం అనేవి అర్థరహితమని భావించి, ఏకాంతంగా ఒక గుహలో నివాసం ఉండాలని తీర్మానించుకున్నాడు. అనుకున్న వెంటనే ఆ ఆలోచనను ఆచరణలో పెట్టాడు. అప్పటికి అతను వివిధ బ్యాంకులకు 42,000 డాలర్లు బాకీ పడ్డాడు. బంధువులు తన ఆస్తులను అమ్మేయడంతో, బ్యాంకు రుణాన్ని చెల్లించే ప్రయత్నాన్ని మానుకున్నాడు. 50 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఒక చిన్న గుహకు నివాసాన్ని మార్చుకున్నాడు. దానిని ఒక ఇల్లుగా మార్చడానికి 6,000 డాలర్లు ఖర్చు చేశాడు. రోజూ ఉదయం 8 గంటలకు దినచర్య మొదలుపెడతాడు. పొలంలో పని చేస్తాడు. రాత్రి పది గంటలకు నిద్రపోతాడు. ఆరుబయట పండించిన కూరగాయలే తింటాడు. అత్యవసరమైనప్పుడు మాత్రమే డబ్బు ఖర్చు చేస్తాడు. తన ఆర్థిక పరిస్థితిని నిత్యం గుర్తు చేసుకోవడానికి, నివాసం ఉంటున్న గుహకు 'బ్లాక్ హోల్' అని పేరు పెట్టుకున్నాడు. ఏకాంత జీవితమే మేలనుకుంటున్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం హెంగ్‌కై పాపులయ్యాడు. అతనికి సుమారు 40000 మంది ఫాలోయర్లు ఉన్నారు. తన దినచర్యను సోషల్ మీడియాలో పెడుతూ విపరీతమైన పాపులారిటీ సంపాదించాడు. ఏకాంత జీవితాన్ని కోరుకోవడం, గుహలో నివాసం ఉండడం వంటి చర్యలతో హెంగ్‌కై అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాడు. అతని నిర్ణయంపై పెద్దస్థాయిలో చర్చ కూడా జరుగుతున్నది. అతని చర్యను సమర్థిస్తున్న వారు ఉన్నట్టే, విమర్శిస్తున్న వారు కూడా ఉన్నారు. అయితే, ఎవరినీ పట్టించుకోకుండా, హెంగ్‌కై ఏకాంత జీవితం గడిపేస్తున్నాడు.

**బిఎస్ఎస్ మైత్రేయి**

# ఇజ్రాయెల్ దురాగతం

ప్రజాపక్షం
15-06-2025, ఆదివారం

ఇజ్రాయెల్ దురహంకారానికి అంతం లేదా? ఒకవైపు పాలస్తీనా వెస్ట్ బాంక్‌ను దురాక్రమించి, రెండో వైపున గాజాను సర్వనాశనం చేస్తున్న ఇజ్రాయెల్ తాజాగా ఇరాన్‌పై ఎటువంటి కవ్వింపు లేకుండా ఎందుకు బాంబుల వర్షం కురిపించినట్లు? ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఇంత ధైర్యం ఎక్కడి నుండి వచ్చింది? పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు రగిలించే అవకాశమున్న ఈ చర్యకు ఒడికట్టడంలో ఇజ్రాయెల్ ఉద్దేశమేమిటి? ఇరాన్ అణు కార్యక్రమం తమ అస్థిత్వానికి ముప్పు అయినందున ఆ శక్తిని నిర్వీర్యం చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ పాలకులు చెబుతున్నప్పటికీ అది ఈ సమయాన్నే ఎందుకు ఎంచుకుంది? తమ రక్షకుడు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుమతి లేకుండా టెల్ అవీవ్ ఇంతటి దుస్సాహసానికి పాల్పడగలదా?

ఈ 15వ తేదీన ఒమన్‌లో జరిగే అమెరికా–ఇరాన్ చర్చల్లో అమెరికాతో అణు ఒప్పందంపై ఇరాన్ సంతకం చేసేటట్లు ఒత్తిడి చేయడం ఇజ్రాయెల్ దాడుల ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తున్నది. ఇజ్రాయెల్ బాంబుదాడులకు తమకు సంబంధం లేదని అమెరికన్ అధికారులు చెప్పినప్పటికీ, ట్రంప్ మాటలు గమనించదగినవి. 'అణు ఒప్పందానికి నేను ఇరాన్‌కు రెండు నెలల క్రితం 60 రోజుల సమయమిచ్చాను. గడువు ముగిసింది. నేడు 61వ రోజు' అని అన్నారాయన. ఆర్థిక, సైనిక రంగాల్లో ప్రత్యర్థులను బెదిరించి లొంగదీసుకునే ట్రంప్ బ్లాక్‌మెయిల్ ఎత్తుగడలకు ఇరాన్ తలొగ్గలేదు. లొంగదీయటానికి ఇజ్రాయెల్ పెద్ద ఎత్తున దాదాపు 100 ప్రదేశాలపై బాంబులు వేసి ఇరాన్ అణు శక్తి శుద్ధి వసతులకు, ఇతర వ్యవస్థలకు తీవ్రమైన నష్టం కలుగజేసింది. అరడజను మంది సైనికాధికారులు, పలువురు అణు శాస్త్రవేత్తలు హతులైనారు. ఇరాన్ ప్రతీకారంగా 100 డ్రోన్లతో జెరూసలెం, టెల్‌అవీవ్‌పై దాడులు చేసింది. తమ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' ఒక్క రోజుకే పరిమితం కాదని ఇజ్రాయెల్ ప్రకటించగా, ఇజ్రాయెల్‌కు చావు దెబ్బ తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖామ్‌నీ సమాధానమిచ్చారు. యుద్ధం విస్తరిస్తే ఇజ్రాయెల్‌కు అండగా ఉండేందుకు గాను అమెరికా తమ నౌకలు, ఇతర మిలటరీ వనరులను అటుగా పంపుతున్నది.

పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు బద్ధశత్రువు ఇరాన్. అది హిజ్బుల్లా, హమాస్ తదితర 'టెర్రరిస్టు' గ్రూపులకు ఆయుధ, ఆర్థిక సహాయం చేస్తున్నదని ఇజ్రాయెల్ ఆరోపణ. ఇరాన్ అణుబాంబులు తయారుచేస్తున్నదని, అది తమ యూదు రాజ్యానికి పెనుముప్పు అంటున్నది. గాజాలో హమాస్‌పై దాడులు కొనసాగిస్తూనే ఇజ్రాయెల్ లెబనాన్‌లో హిజ్బుల్లా స్థావరాలపై కూడా దాడులు చేస్తున్నది. ఒక్కసారి వెనక్కు వెళ్లి చూస్తే ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2015లో ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిరోధించేందుకు అమెరికా సహా భద్రత మండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలు–ఇరాన్ మధ్య అంతర్జాతీయ ఒప్పందం జరిగింది. చైనా, ఫ్రాన్స్, యుకె, రష్యా, అమెరికాలతో పాటు జర్మనీ కూడా (పి5+1) సంతకం చేసిన ఆ ఒప్పందం పేరు జాయింట్ కాంప్రహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ (జెసిపిఒఎ). అయితే ట్రంప్ తొలి పర్యాయం అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత అమెరికాను ఆ ఒప్పందం నుంచి ఉపసంహరించారు. రెండవసారి పదవీకాలానికి ట్రంప్ జనవరిలో అధికారం చేపట్టాక ఇరాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించి అణు కార్యక్రమం సాగిస్తోందని ఆరోపిస్తూ తమతో నేరుగా ఒప్పందానికి పట్టుబట్టారు. గాజాలో ఇప్పటికే 50వేల మందికిపైగా పౌరులను హతమార్చిన జాత్యాహంకార యూదు రాజ్యం ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకుంది. ఇప్పుడు యుద్ధ మేఘాలు అలుముకున్నాయి. ఇరాన్ డ్రోన్‌లు, క్షిపణులతో ఎదురుదాడి చేస్తోంది. ఆ ప్రాంతంలోని రాజ్యాలు ఇజ్రాయెల్ దాడులను ఖండించాయి. కాగా అంతర్జాతీయంగా అనేక దేశాలు, భారత సహా ఉద్రిక్తోపశమనకు విజ్ఞప్తి చేస్తూ సంభాషణల ద్వారా పరిష్కార సాధనకు విజ్ఞప్తి చేశాయి. 200 విమానాలతో ఒకేసారి ఎంచుకున్న 100 లక్ష్యాలపై బాంబులు కురిపించిన ఇరాన్‌కు అపారనష్టం కలగజేసిన ఇజ్రాయెల్ మూల్యం చెల్లించుకోక తప్పదు. 1979లో అమెరికా అండతో ఇరాన్‌ను పాలిస్తున్న నియంత షాపై ఇరానీయన్‌లు తిరుగుబాటు చేసి జనవరి 16న ఇస్లామిక్ రిపబ్లిక్ ఏర్పాటు చేసుకున్న రోజు నుంచి అమెరికా ఇరాన్‌పై కత్తి గట్టింది. అమెరికన్ సామ్రాజ్యవాదం ఇజ్రాయెల్‌ను అరబ్ రాజ్యాలపై ఎగదోస్తూ పశ్చిమాసియాలో రావణ కాష్టం రగుల్చుతున్నది. ఇజ్రాయెల్ శక్తిమంతమైంది. తమ రాజ్య అస్థిత్వం పేరుతో ఆగడాలు చేస్తున్నది. ఆ కొనసాగింపే తాజా ఏకపక్ష దాడులు. ఐరాస జోక్యం చేసుకోవాలి.

# స్వతంత్రతను కోల్పోతున్న ఎన్నికల కమిషన్

**డాక్టర్ జ్ఞాన్‌పాఠక్**

భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఎన్నికల కమిషన్ దేశ వ్యాప్తంగా ప్రజలకు విశ్వాసం కలిగించే విధంగా ఎన్నికలు నిర్వహిస్తూ వచ్చింది. స్వాతంత్ర్యం పొందిన ఏడు దశాబ్దాల తరువాత ఎన్నికల కమిషన్‌పై ఇప్పుడు ప్రజల్లో అపనమ్మకం పెరిగింది. బీజేపీ నాయకుడు ప్రధాని నరేంద్రమోదీ పాలనా కాలంలో ఎన్నికల కమిషన్‌పై గతంలో ఏనాడు లేనంతగా అవిశ్వాసం ఏర్పడింది. ప్రజలు స్వేచ్ఛగా ఎన్నికల కమిషన్‌పై అవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నారు. ఎన్నికల పోరాటంలో తటస్థంగా ఉండే అంపైర్ (మధ్యవర్తి) మాదిరిగా వ్యవహరించాలి. అయితే మోదీ అధికారంలోకి వచ్చిన పదకొండేళ్లలో ప్రజల్లో అవిశ్వాసం క్రమంగా పెరుగుతూ వచ్చింది. అత్యంత విచారకరమైన అంశం ఏమంటే అనేక సందర్భాలలో ఎన్నికల కమిషన్ ప్రధాన మంత్రి కార్యాలయం మాదిరిగా పనిచేస్తున్నది. ఈ విషయంపై ప్రజల్లో బహిరంగంగా చర్చ సాగుతోంది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల కమిషన్ స్వయం ప్రతిపత్తి హరించుకుపోతోంది. ఎన్నికల సమయంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి అనుకూలంగా పనిచేస్తున్నట్టు ప్రజలు విశ్వసిస్తున్నారు. కమిషన్‌కు ఉన్నటువంటి న్యాయమైన సాధనాలను కత్తిరించి వేస్తున్నారు. ఎన్నికల సమయంలో మోదీకి అనుకూలంగా కమిషన్ పనిచేస్తున్నదనే భావన సర్వత్రా వ్యాపించింది. మోదీ విద్వేష ప్రసంగాలను కూడా ప్రజలు ఇటీవల తిరస్కరిస్తున్నారు. ఎన్నికల తరువాత ఓట్ల సమాచారాన్ని కూడా స్వేచ్ఛగా ప్రకటించటం లేదు. ఓట్లు వేసే సమయం ముగిసిన తర్వాత వెల్లడించిన ఓట్ల సమాచారం మరుసటి రోజుకు మారిపోతోంది. ఇలాంటి విషయాలు ఎన్నికల కమిషన్‌పై అపనమ్మకం పెరగడానికి దోహదం చేస్తోంది.

2024 అక్టోబరు 5 వ తేదీన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అలాగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2024 నవంబరులో జరిగాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ఈ రెండు రాష్ట్రాల ఓటర్ల సమాచారాన్ని ఖచ్చితమైన తేదీని ఓటు వేసిన ఓటర్ల సంఖ్యను కోరుతున్నారు. ఓటర్ల సమాచారాన్ని ఎన్నికల కమిషన్ ఇవ్వడం మంచి చర్య అవుతుంది. డిజిటల్ రూపంలో, మిషన్ మీద చూసి చదువుకునేందుకు వీలు కల్పించే విధానంలో అందజేయాలి. అయితే ఎన్నికల క్రమంలో ప్రభుత్వం ఎలా జోక్యం చేసుకుంటుంది? ఇది ఎన్నికల కమిషన్ బాధ్యత. అయితే ప్రధాన మంత్రి కార్యాలయం కోరిన విధంగా ఎన్నికల కమిషన్ ప్రవర్తిస్తోందని ప్రజలు విశ్వసిస్తున్నారు. 2025 డిసెంబరులో ప్రధానమంత్రి కార్యాలయం కోరిన విధంగా ఎన్నికల కమిషన్ సమాచారం అందించింది. 1961 నియమ నిబంధనల ప్రకారం కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ నియమం (రూల్) 93(2)ను సవరించింది. ఓటర్ల సమాచారాన్ని పేపర్లు లేదా డాక్యుమెంట్ల రూపంలో ప్రజలు చూసేందుకు అనుమతివ్వాలి. ఓటర్ల సమాచారానికి సంబంధించిన అంశం సుప్రీంకోర్టుకు చేరింది. సుప్రీంకోర్టుకు దాఖలు చేసిన పిటిషన్‌దారులు ఎన్నికల (రెండవ సవరణ) నియమ నిబంధనలు (రూల్స్) 2024 రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 19, 21 ప్రకారం ఎన్నికలకు సంబంధించిన కీలకమైన పత్రాలను పౌరులకు అందించరాదని నిర్దేశించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఓటర్ల సమాచారం రహస్యమైందని దానిని పరిరక్షించాలని తెలిపింది.




ఎన్నికల సమాచారాన్ని ప్రజలకు అందించకూడదని ప్రభుత్వం నిబంధన విధించింది. ఎందుకంటే ప్రభుత్వానికి ప్రయోజనం ఉంటుంది కనుక. ఆర్టికల్స్ సవరించిన నాటి నుంచి ఎన్నికల కమిషన్ ఓటర్ల సమాచారాన్ని ఇవ్వడం నిలిపివేసింది. పోలింగ్ అనంతరం ఓటర్ల సమాచారాన్ని మోదీ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఎందుకు దాచివేస్తున్నాయి. ఎన్నికల నిర్వహణ క్రమంలో పారదర్శకత ఎక్కడ ఉంది? ఎన్నికల నిర్వహణలో తటస్థత ఉందని నమ్మడం ఎలాగ? ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఖచ్చితంగా ఓటర్ల సమాచారాన్ని ఇవ్వడం లేదు. ఎన్నికల కమిషన్ మోదీ ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడుతోందని ఈ ఒక్క సమాచారమే మనకు రుజువు చేస్తోంది. అలాగే ఎన్నికల బాండ్ల పథకం విషయాన్ని మనం గుర్తు తెచ్చుకుందాం. 2024 లోక్‌సభ ఎన్నికలు జరగడానికి కొన్ని నెలల ముందు ఎన్నికల బాండ్ల పథకం అక్రమమని మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం పూర్తిగా చెల్లుబాటు కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతేకాదు ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసిన వారి పేర్లు, ప్రయోజనం పొందిన రాజకీయ పార్టీల పేర్లు ప్రచురించాలని ఎన్నికల కమిషన్‌కి సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. అయినప్పటికీ ఎన్నికల కమిషన్ ఈ సమాచారాన్ని వెల్లడించకుండా ఉండేందుకే శాయశక్తులా ప్రయత్నిస్తోంది. సుప్రీంకోర్టు ఒత్తిడి చేసిన తరువాత కూడా ఎన్నికల కమిషన్ సమాచారాన్ని ప్రచురించలేదు. నరేంద్ర మోదీ ప్రభుత్వంతో ఎన్నికల కమిషన్ కలిసిపోయిందని స్పష్టంగా తెలుస్తోంది. 2018 ఎన్నికల బాండ్ల పథకం ప్రకారం బాండ్లను కొనుగోలు చేసిన వారి పేర్లను రహస్యంగా పరిరక్షించాలని ఎన్నికల కమిషన్ వాదించడం ద్వారా సమాచారాన్ని రహస్యంగా దాచివేస్తుంది. నరేంద్రమోదీ ఆదేశాలను పాటిస్తున్న ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్ అత్యంత బలహీనంగా ఉంది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్లు (నియమించటం, సర్వీసు నియమాలు నియమిత కాలం) చట్టం 2023 ప్రకారం ఇద్దరు కమిషనర్లను రాజ్యాంగం ప్రకారం రక్షించవలసిన అవసరం లేదు. కేవలం ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను రాజ్యాంగం ప్రకారం తొలగించకుండా రక్షించాలి. తక్కిన కమిషనర్లు పనిచేసే కాలం కమిషన్ తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఉంటుంది. నూతన చట్టం ప్రకారం తక్కిన ఇద్దరు కమిషనర్లను ప్రధానమంత్రే నియమిస్తారు. ఎన్నికల కమిషనర్ల నియామకంలో కూడా పారదర్శకత లేదు.

2021 నవంబరులో ఎన్నికల కమిషనర్ ప్రధానమంత్రితో సమావేశానికి రావాలని కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఎన్నికల కమిషన్‌కు తెలియజేసింది. ప్రధాని ఆదేశం ప్రకారం కమిషన్ సమావేశానికి హాజరు కావడంతో ఎన్నికల కమిషన్ ప్రధానమంత్రి కార్యాలయానికి లొంగి పనిచేస్తున్నదని స్పష్టం అయింది. వివాదం తలెత్తినప్పుడు న్యాయశాఖ మంత్రి వివరణ ఇచ్చారు. కమిషన్ నోడల్ ఏజెన్సీ అని 2011 నుంచి ఎన్నికల సంస్కరణల విషయంలో అనేక అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాగే సమాచారం ఇవ్వడానికి మాత్రమే సమావేశం జరిగిందని ప్రధానమంత్రి కార్యాలయం వివరణ ఇచ్చింది. ఎన్నికల కమిషన్‌ను ఒక పద్ధతి ప్రకారం బలహీనం చేస్తున్నది. 2019 ఎన్నికల సందర్భంగా జరిగిన సంఘటన ఈ అంశాన్ని స్పష్టం చేస్తోంది. ప్రధాని నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్‌షా ఎన్నికల నిర్వహణ మోడల్ కోడ్‌ను ఉల్లంఘించారని, విద్వేష ప్రసంగాలు చేయడం ద్వారా మోడల్ కోడ్‌ను ఉల్లంఘించినట్టుగా ఫిర్యాదు అందింది. అయినప్పటికీ ఎన్నికల కమిషన్ వారిపై ఎటువంటి చర్యా తీసుకోకుండా వదిలేసింది. కమిషన్‌లో ఒక సభ్యుడు నిరసన నోట్ రాశారు. ఇది జరిగాక నిరసన తెలియజేసిన సభ్యుడి భార్యకు ఆదాయం పన్నును శాఖ నోటీసులు జారీచేసింది. అనంతరం నిరసన తెలిపిన కమిషనర్‌ను సమావేశానికి కూడా పిలవకుండా మైనారిటీ నిర్ణయాలను ప్రకటిస్తున్నారు. బహుళ సభ్యుల చట్టబద్ధమైన సంస్థలు పాటించిన మంచి సంప్రదాయాలను అణచివేస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఒక ఎన్నికల కమిషనర్ రాజీనామా చేశారు. కోల్‌కత్తాలో జరిగిన సమావేశంలో ప్రధాన కమిషనర్‌కి, మరో కమిషనర్‌కి మధ్య వివాదం ఏర్పడింది. దిల్లీ చేరిన తర్వాత మామూలు కమిషనర్ రాజీనామా చేశారు. సాధారణ కమిషనర్‌కు రాజ్యాంగ రక్షణ లేదు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగ స్వయం ప్రతిపత్తి క్రమంగా దిగజారిపోతున్నదని స్పష్టమైంది. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ ఎన్నికల కమిషన్‌పై ఫిర్యాదు చేశారు. 2024 నవంబరులో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని అన్ని వివరాలు వెల్లడించారు. రిగ్గింగ్ ఎలా జరిగిందనేందుకు రుజువుగా అయిదు దశలను వివరించారు. వీటికి సమాధానం చెప్పాలని రాహుల్‌తో పాటు అనేక మంది ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ నుంచి సమాధానం కావాలని ప్రజలు కోరుతున్నారు. అయితే ఎన్నికల కమిషన్‌కు బదులుగా ప్రయోజనం పొందిన బీజేపీ, ఆ పార్టీ నాయకులు జవాబు చెబుతున్నారు.

# పరీక్షకు సిద్ధమవుతున్న రేవంత్ సర్కార్

**రాజధాని సందడి**
**– బొమ్మగాని కిరణ్‌కుమార్**

తెలంగాణలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావొస్తుంది. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై నిర్దిష్ట ప్రజాభిప్రాయం వెలువడలేదు. శాసనసభ ఎన్నికల తరువాత ఆరు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పటికీ, కాంగ్రెస్ తన బలాన్ని నిలుపుకొని 8 స్థానాలను గెలుచుకుంది. అయితే, ఆ ఎన్నికలలో ప్రతిపక్ష బిఆర్ఎస్ ఒక్క చోట కూడా గెలవకపోగా, రెండవ స్థానంలోకి బిజెపి రాగలిగింది. నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎంఎల్‌సి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ సిట్టింగ్ స్థానాలను కైవసం చేసుకుంది కాంగ్రెస్. ప్రభుత్వం వచ్చిన తొలినాళ్ళలోనే ఆ రెండు ఎన్నికలు జరగడంతో అధికార పార్టీపై ప్రజలు విశ్వాసాన్ని కొనసాగించారు. అవి జరిగి ఏడాది పూర్తయింది. ఇటీవల కరీంనగర్ పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానంలో 5వేల స్వల్ప ఓట్ల తేడాతో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. దీనికి కారణాలు అనేకం. మొత్తమ్మీద లోక్‌సభ ఎన్నికలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వంతో పాటు, ఇతర పార్టీలపై ప్రజాభిప్రాయం వ్యక్తీకరణకు అవకాశం రాలేదు. స్థానిక సంస్థల ఎన్నికల దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. వచ్చే జూలై మాసంలో వాటిని నిర్వహించాలని ప్రభుత్వ పెద్దలు గత నెలలోనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ ఎన్నికలే రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని ఆవిష్కరించడంతో పాటు పరిపాలన తీరుపై ప్రజల మనోగతం తెలియజేసేందుకు వేదిక కానున్నాయి. ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ అగ్రస్థానంలోనే ప్రస్థానాన్ని కొనసాగిస్తుంది. పాలనలో ఆరంభంలో తప్పటడుగులు, ఆటంకాలు, ఆర్థిక ఇబ్బందులు, సమన్వయ లోపాలు ఎదురైనప్పటికీ, క్రమంగా సర్దుకుంటూ పట్టాలు ఎక్కుతున్న భావన నెలకొంది. ప్రశ్నల్లా ద్వితీయ స్థానమెవరిదనే? దీనికి బిఆర్ఎస్, బిజెపిల మధ్య తీవ్రపోటీ ఉండొచ్చు.

### త్రిముఖ వ్యూహం

వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయడం ద్వారా తన సత్తాను చాటుకునేందుకు అధికార కాంగ్రెస్ పావులు కదుపుతున్నది. ఇందుకు ప్రభుత్వపరంగా, పార్టీపరంగా, రాజకీయంగా త్రిముఖ వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటుంది. ప్రభుత్వపరంగా ఏడాదిన్నరగా పెండింగ్‌లో ఉన్న మంత్రివర్గ విస్తరణను వారం క్రితం పూర్తి చేయడంతో పాటు, భారీగా ఐఎఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్‌ల స్థానచలనం చేసారు. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయ కోణాన్ని ప్రస్ఫుటం చేశారు ముఖ్యమంత్రి. సీనియర్‌ల నుంచి తీవ్రమైన ఒత్తిడి ఉన్నప్పటికీ ఇద్దరు దళితులు, ఒక బిసిని మంత్రివర్గంలో తీసుకోవడం ద్వారా మంత్రులలో ఎస్‌సి,ఎస్‌టి, బిసిల సంఖ్యను 57 శాతానికి చేర్చారు. తద్వారా కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానమైన సామాజిక న్యాయాన్ని పాటించామనే సంకేతాలు వెలువడ్డాయి. ఇప్పటికే బిసిల రిజర్వేషన్‌లను 42 శాతానికి పెంచుతూ శాసనసభలో ఏకగ్రీవంగా చట్టాన్ని తీసుకువచ్చినప్పటికీ, కేంద్రం వద్ద పెండింగ్‌లో పడింది. తాజాగా, జనగణనతో పాటు కులగణన చేస్తామనే కేంద్ర ప్రకటనలతో ప్రస్తుత స్థానిక సంస్థలకు ఆ రిజర్వేషన్‌లకు గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం లేదని ప్రభుత్వం నిర్ధారణకు వచ్చింది. సర్పంచ్‌ల కాలపరిమితి గత ఏడాది జనవరిలో, జిల్లాపరిషత్, మండలపరిషత్‌ల కాలపరిమిత జూలైలో ముగియడంతో ఏటా ఆర్థిక సంఘం నిధులను రూ.1500 కోట్లకు పైగా కోల్పోతున్నందున, ఇప్పటికే నిధుల కటకటను ఎదుర్కొంటున్న తరుణంలో వాటి ఎన్నికల నిర్వహణకు ఇక ఏమాత్రం ఆలస్యం చేయరాదనే నిర్ణయానికి వచ్చింది అధికార కాంగ్రెస్. చట్టబద్ధంగా బిసి రిజర్వేషన్‌లు పెంపు అమలు కాకున్నా, పార్టీ పరంగా 42 శాతం ఇవ్వాలనే అభిప్రాయానికి వచ్చింది. కిందిస్థాయిలో ఇంకా అధికార సాధికారత సాధించలేదని అభిప్రాయంలో ఉన్న క్యాడర్‌ను ఉత్సాహపరిచేందుకు స్థానిక సంస్థల ఎన్నికలు ఉపయోగపడతాయని కాంగ్రెస్ పెద్దల అంచనా. ఎన్నికల కోసమే సంస్థాగత ఏర్పాట్లలో భాగంగా సామాజికన్యాయం పాటిస్తూ ఇటీవలే టిపిసిసి జంబో కార్యవర్గాన్ని కూడా ప్రకటించారు. త్వరలోనే డిసిసి అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను కూడా పూర్తి చేయనున్నారు. ఇలా పార్టీని ఎన్నికలకు సన్నద్ధం చేసుకుంటున్నారు.

ఒకవైపు ప్రభుత్వం, పార్టీపరంగా స్థానిక సంస్థలకు కాంగ్రెస్ ఏర్పాట్లు పూర్తి చేసుకోగా, రాజకీయంగా కూడా సానుకూల వాతావరణం కల్పించుకునేందుకు చకచకా చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తన మంత్రివర్గ సహచరులతో విస్తృతంగా జిల్లా పర్యటనలు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాలలో వందల కోట్ల అభివృద్ధి, సంక్షేమ పనులకు సిఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ, భారీ సభల ద్వారా ప్రజల్లో సానుకూల వాతావరణాన్ని తీసుకువచ్చేందుకు మమ్మురం కృషి జరుగుతున్నది. ఉగాది నాడు ప్రారంభమైన సన్నబియ్యం పథకం విజయవంతమవడంతో పాటు, ఈ నెలలో ముందస్తుగానే మూడు నెలలకు సరిపడ సన్నబియ్యాన్ని ఇవ్వడం జూలైలో స్థానిక ఎన్నికలు జరుగుతాయనేందుకు బలమైన సంకేతాలు. అలాగే జూన్ 16న ఒకేసారి అందరికీ వానాకాలం రైతు బంధును కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వ ఉద్యోగులలో అసంతృప్తిని తగ్గించేందుకు రెండు డిఏలను ప్రకటించి జూలైలో వారి ఖాతాలో పడేలా చర్యలు తీసుకుంది. ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులను ఎంపిక చేసి, ఎంపిక పత్రాలను అందజేసే ప్రక్రియనూ పూర్తి చేసింది.

### రాజకీయంగా అనువైన పరిస్థితులు

గ్రామ స్థాయిలో ఇప్పటికే బలమైన పోటీ ఇచ్చే పార్టీగా ఉన్న బిఆర్ఎస్‌లో ఎంఎల్‌సి కవిత రూపంలో అంతర్గత విభేధాలు రచ్చకెక్కాయి. ఆ పార్టీ క్యాడర్‌లో రజతోత్సవ ఉత్సాహాన్ని నీరుగార్చి, అయోమయానికి నెట్టేసింది. మరోవైపు ఒకేసారి కాళేశ్వరం కమిషన్, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేసు అంశాలలో విచారణలు గులాబీ పార్టీ అగ్రనేతలు కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ సందర్భంగా గత ప్రభుత్వ తప్పులను వారే ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అంగీకరిస్తున్న వైనం ప్రజల్లోకి బలంగానే వెళ్ళింది. మూడు విచారణలకు సంబంధించి, నెలాఖరులోగా నివేదిక వచ్చి, ఆ పార్టీ నేతలపై చర్యలు ఉండవచ్చనే వార్తలూ వెలువడుతున్నాయి. ఈ పరిణామాలు ఒక విధంగా బిఆర్ఎస్‌ను స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఆత్మరక్షణస్థితిలోకి నెట్టేస్తున్నాయి. మరో పార్టీ బిజెపి విషయానికి వస్తే, ఆ పార్టీ అధ్యక్షుని ఎన్నికలో జరుగుతున్న అంతులేని జాప్యం, నాయకుల మధ్య ముసురుకున్న విబేధాలతో క్యాడర్ గందరగోళంలోనే ఉంది. సహజంగా పట్టణ ప్రాంత పార్టీగా పేరున్న బిజెపికి గ్రామాల్లో అంతగా పట్టులేకపోవడం స్థానిక సంస్థల్లో కలిసిరాకపోవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. పైగా, కేంద్రం నుంచి రాష్ట్రానికి ప్రత్యేక నిధులు, పథకాలు, ప్రాజెక్టులను తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపిలు తీసుకురాలేకపోయారనే బలమైన అభిప్రాయం ప్రజల్లో నెలకొని ఉంది. ఎన్నికల హామీల విషయంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో పూర్తి స్థాయిలో సంతృప్తి లేనప్పటికీ, కఠిన ఆర్థిక పరిస్థితుల్లో కూడా కొన్ని ముఖ్య హామీలు నెరవేరుస్తున్నారనే అభిప్రాయం ఉంది. అందులో ఉద్యోగాల భర్తీ, రైతు భరోసా పెంపు, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటివి ఉన్నాయి. ప్రత్యర్థి పార్టీలు గతంలో కంటే బలహీన పరిస్థితుల్లో ఉండగా, కాంగ్రెస్ తమ పథకాలను, సామాజిక న్యాయం అంశాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్ళడం ద్వారా లబ్ధి పొందేందుకు స్థానిక సంస్థల ఎన్నికలకు ఇదే సరైన అదును అని అడుగులు ముందుకేస్తుంది.



# జనరల్
STATE & REGIONAL NEWS

## ముగ్గురు మంత్రులకు చాంబర్ల కేటాయింపు

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్ర మంత్రులుగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు మంత్రులకు హైదరాబాద్‌లోని సచివాలయంలో వారికి ప్రభుత్వం చాంబర్లను కేటాయించారు.ఈ మేరకు సాధారణ పరిపాన శాఖ (జిఎడి) ఉత్తర్వులు జారీ చేసింది. కార్మిక, ఉపాధి కల్పిన శిక్షణ, ఫ్యాక్టరీ, మైనింగ్, జియాలజీ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సచివాలయం లోని రెండవ అంతస్తులో 20, 21, 22 నంబర్ రూములను, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సంక్షేమ,దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల,ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మొదటి అంతస్తులోని 13, 14, 15, 16 నంబర్ రూములను, పశుసంవర్ధక , క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి సచివాలయంలో రెండవ అంతస్తులోని 26, 27, 28 నంబర్ రూములను కేటాయించారు. దీంతో ఆ మగ్గురు మంత్రులు శాఖల బాధ్యతలను స్వీకరించనున్నారు.

## ఇండ్ల స్థలాల కోసం పేదల నిరీక్షణ ఇంకెన్నాళ్లు?

గుడిసె వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు






ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి : పేదలు ఇండ్ల స్థలాల కోసం ఇంకెన్నాళ్లు నిరీక్షించాలని, పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారంలో సిపిఐ ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం గుడిసె వాసుల సమావేశ సభ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

**గుడిసెవాసుల కాలనీకి సురవరం పేరు**

ఈ సందర్భంగా ఎంతో పోరాట చరిత్ర కలిగిన గుండ్ల సింగారం గుడిసెవాసుల కాలనీకి సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి పేరును సభలో ప్రకటించారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, ఎన్ ఎ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మంచాల రమాదేవి, మునిగాల బిక్షపతి, బి. సంతోష్, కొట్టేపాక రవి, మాలోత్ శంకర్, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని జన్మదినాన్ని పురస్కరించుకుని సభలో కేక్ కట్ చేయించి పూలబొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

### మున్సిపల్ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తుతా

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, సఫాయి కార్మికుల వేతనాల పెంపు, ఇతర సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో లేవనెత్తుతానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనే సాంబశివ రావు హామీ ఇచ్చారు. శనివారం హరిత కాకతీయ హోటల్లో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న సఫాయి కార్మికుల వేతనాలు ఉంచాలని, ప్రైవేట్ కార్మికుల రిప్లేస్‌మెంట్ చేసుకోవాలని, రోడ్డు ప్రమాదంలో మరణించిన కుంబాలకు 25లక్షల రూపాయలు చెల్లిస్తూ ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు మున్సిపల్ కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచే విధంగా, ఇతర సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలతో పాటు ఈ సమస్యలను అసెంబ్లీలో కూడా లేవనెత్తి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, టిఎమ్ ఆర్ పిఎస్, రాష్ట్ర అధ్యక్షులు బొట్ల బిక్షపతి మాదిగ, బొక్క ఏలియా, మున్నంగి రఘు, యం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




### కూనంనేనికి సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/హైదరాబాద్ : సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావుకి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శనివారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు కూనంనేనికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈమేరకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు సందేశాన్ని తెలంగాణ సిఎంఒ అధికార ట్విట్టర్ (ఎక్స్)లో పోస్ట్ చేశారు. అలాగే పుష్ప గుచ్ఛాన్ని కూడా పంపించారు. ఈ సందర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజాసేవలో మరింత నిమగ్నమయ్యేందుకు ఈ సందేశం మరింత స్ఫూర్తి కలిగిస్తుందన్నారు. వరంగల్ జిల్లా పర్యటనలో ఉన్న సాంబశివరావుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. వారందరికీ కూనంనేని సాంబశివ రావు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్మికులకు రూ.26వేల వేతనం ఇవ్వాలి



మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్

ఎం.డి. యూసుఫ్, ఎం.నరసింహా

ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్య, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షుడు ఎండి. యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహా డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్య, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల టెండర్ల కాలపరిమితి ముగిసినా రాష్ట్ర ప్రభుత్వం నూతన టెండర్లను ఆహ్వానించకుండా కార్మికుల వేతనాలు పెంచకుండా కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూసుఫ్, నరసింహా మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం టిఎస్‌ఎంఎస్‌ఐ డిసి టెండర్లను ఆహ్వానించే సమయంలో కార్మికుల జీతాలను సక్రమంగా లెక్కించకుండా గందరగోళానికి గురి చేయటం జరిగిందని తెలిపారు. తద్వారా మూడు సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికులకు రూ.13600 రావాల్సిన ఉండగా, కేవలం రూ.11000 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. గత టెండర్ షెడ్యూల్‌లో జిఒ నెంబర్ 60 అని ప్రతిపాదించి, ఆ జిఒను కూడా అమలు చేయకుండా తక్కువ జీతాలకు పనిచేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వాధికారులపైన, సంబంధిత కాంట్రాక్టర్ల పైన లేబర్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని యూసుఫ్, నరసింహా డిమాండ్ చేశారు. 2022 సంవత్సరంలో పిలిచిన టెండర్లు ఈ సంవత్సరం ఏప్రిల్‌తో కాలపరిమితి ముగిసిందన్నారు. వెంటనే నూతన టెండర్లను ఆహ్వానించి, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మిక చట్టం ప్రకారం కార్మికులకు పండగ సెలవులు, జాతీయ, ఆర్జిత సెలవులు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఏ ఒక్క ఆస్పత్రిలో కూడా ఈ చట్టాలను అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ వైద్య విధానపరిషత్ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు నెలలుగా జీతాలు లేక అల్లాడిపోతున్న అధికారులు, కాంట్రాక్టర్లు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కనీస వేతనం రూ.26 వేలు, కార్మిక హక్కుల అమలు కోసం పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామన్నారు. యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.లక్ష్మి బాయి, ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బేగం, యూనియన్ కార్యదర్శులు పి.సురేష్, జయలక్ష్మి ,ఎస్.కిష్టమ్మ, వినోద్, షహీన్, కవిత, రేణుక, తులసి పాల్గొన్నారు.



## చేగువేరా పోరాటం స్ఫూర్తిదాయకం

సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

ప్రజాపక్షం/హైదరాబాద్ : సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జీవితాంతం పోరాటం నిర్వహించిన విప్లవకారుడు చేగువేరా అని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. చేగువేరా 87వ జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో చేగువేరా చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రపంచ విప్లవకారులకు చేగువేరా మార్గదర్శకులన్నారు. ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రపంచంలోనే అనేక దేశాలలో ముఖ్యంగా అమెరికాలోని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా క్యూబా దేశంలో ఫెడరల్ క్యాస్ట్రో నాయకత్వంలో ప్రముఖ పాత్ర పోషించి, ఆ దేశంలో విప్లవం సాధించారని తెలిపారు. లాటిన్ అమెరికా దేశాలలో జరుగుతున్న సామ్రాజ్యవాదంపై పోరాటం నిర్వహించారన్నారు. ప్రపంచ యువతరానికి, విప్లవకారులకు, కమ్యూనిస్టులకు ఆయన స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యాలయ కార్యదర్శి ఎ.గోవిందరావు, కార్యాలయ ఇన్‌చార్జి బోయ శ్రీరాములు, ఒయు విద్యార్థి నాయకులు రహమాన్, విద్యార్థి నాయకులు ఆంజనేయులు, దశరథ, విజయ్‌కుమార్, సందీప్, శివకుమార్, అశోక్ పాల్గొన్నారు.



## అలుపెరుగని పోరాటాలు...

ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి

ప్రజాపక్షం/హైదరాబాద్ : గెరిల్లా పోరాట యోధుడు, ధైర్యశాలి, మూర్తీభవించిన మానవత్వ విలువలు కలిగిన మహనీయుడు ఎర్నస్టో చేగువేరా అని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర అన్నారు. 'చేగువేరా 97వ జయంతి' సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లోని ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో చేగువేరా చిత్రపటానికి శనివారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ క్యూబాలో జన్మించిన చేగువేరా కేవలం తన దేశానికే కాక అనేక దేశాలలో పర్యటించి పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప యోధుడు అని వారు ఉద్ఘాటించారు. విప్లవం అనేది పక్వానికొచ్చినప్పుడు కిందపడే ఆపిల్ పండుకాదని,మనమే దానిని పోరాడి సాధించుకోవాలని అన్నారని, ముఖ్యంగా స్థానిక ప్రజలను చైతన్యవంతులను చేసి, వారిని విప్లవోద్యమం వైపు మళ్ళించకుండా విప్లవాన్ని విజయవంతం చేయడం అసాధ్యమని చేగువేరా చెప్పిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఎన్ని రాజకీయ అభిప్రాయాలు ఉన్నప్పటికీ, సైద్ధాంతిక విభేదాలు ఉన్నప్పటికీ అంతిమంగా ప్రజల విముక్తే విప్లవకారుని ధ్యేయం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ వెంకటేశ్వర్లు, నానబాల రామకృష్ణ, బిజ్జ శ్రీనివాసులు, టి.సత్యప్రసాద్, పేరబోయిన మహేందర్, శ్రీమాన్, కొండల్, రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లంకి మహేష్, ఉపేంద్ర, సల్మాన్ బేగ్, శివ కుమార్, రాజేష్, మహమూద్, మాజీద్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అంగన్‌వాడీలకు డిఎ వర్తింపజేయాలి

ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి విమర్శించారు. రూ.18వేల వేతనం పెంచుతామని, సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా డీఏ పెంచుతామని ఇచ్చిన హామీలపై ఎదురుచూపులే మిగిలాయన్నారు. శనివారం ఏఐటియుసి జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ కరీంనగర్‌లో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా సమావేశం ఎ.రజిత అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చాడ వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వంలో 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మంది అంగన్‌వాడీ టీచర్లు సమ్మె చేయడం జరిగిందని, సమ్మెకాలంలో గతంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో పాటు అంగన్‌వాడీ టీచర్లకు రూ.18 వేల వేతనం పెంచుతామని, 3 శాతం ప్రతి సంవత్సరం డీఏ ఇస్తామని, ఇతర సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పారన్నారు. ఆ సమ్మెకాలంలో కాంగ్రెస్ పార్టీ అంగన్‌వాడీలకు అనేక హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక సాక్షాత్తు అసెంబ్లీలోనూ మంత్రి స్పష్టం చేశారన్నారు. ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందని, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రీ ప్రైమరీ స్కూళ్ల పేరుతో అంగన్‌వాడీలను అనేక వేదింపులకు గురిచేస్తూ జిల్లా అధికారులు ఆర్థిక ఇబ్బందుల పాలు చేస్తున్నారని, వీటిని వెంటనే అరిట్టాలన్నారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులతో చర్చించి భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకోకుండా అధికారులు ఇష్టారీతిన చేయడం సరికాదన్నారు. ఆచరణాత్మకంగా మార్పులు తీసుకురావాలని ప్రభుత్వానికి సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు వారికి వేతనాలు, ఐఆర్‌ఏ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అధ్యక్షుడు సమ్మయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.రజిత, డి.రజిత, జిల్లా నాయకులు అనురాధ, రాజాదేవి, భారతి, విజయ, ధన, ఇందిర, రాజమణి, శారద, భూలక్ష్మి తదితరులున్నారు.

## ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి.. కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నేతలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : అహ్మదాబాద్‌లో విషాదకరమైన విమాన ప్రమాదంలో విలువైన ప్రాణాలను కోల్పోవడం ఎయిర్ ఇండియా తప్పిదమే అని, కొన్ని సాంకేతిక సమస్యల దృష్ట్యా, చైనా ఇప్పటికే బోయింగ్‌కు వీడ్కోలు చెప్పిందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నేతలు విజయ్ మల్లంగి, బుర్ర రాము గౌడ్, డాక్టర్ అన్సారీ, ఆఫస సలాం, డాక్టర్ సోలొమన్ రాజ్ అన్నారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఎయిర్ ఇండియా విమాన ప్రమాద మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణులు కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రమాదంలో మరణించిన, వినాశకరంగా ప్రభావితమైన అన్ని కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆప్ నేతలు మాట్లాడుతూ విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదుష్టకరమన్నారు. ఈ ప్రమాదానికి ఎవరు జవాబుదారి అని ప్రశ్నించారు. డిజిసిఏనా?, ఎయిర్ ఇండియానా?, భారత ప్రభుత్వమా? అని ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలతో చేయించిన పనులు, అటల్ సేతు ప్రారంభించిన తర్వాత పగుళ్లు, కొత్త రైల్వే స్టేషన్లు పైకప్పులు కూలిపోతున్నాయి, విమానాశ్రయాలు నీటి ఫౌంటెన్ లూమ్ మారుతున్నాయన్నారు. మనదేశంలో జీవనం విలువ రోజురోజుకూ దిగజారిపోతోందన్నారు. ప్రస్తుత ప్రధాని మోదీ ప్రభుత్వం ఏ ప్రమాదం జరిగినా తమ తప్పును వేరే వారిమీద రుద్దడం పరిపాటి అయిందని విమర్శించారు. విమాన ప్రమాదానికి బాధ్యత వహించి కేంద్ర విమానాయన శాఖమంత్రి ఎర్రం రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలని, విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు లక్ష్య నాయుడు, టి. రాకేష్ సింగ్, రాకేష్ రెడ్డి, రహమాన్ షరీఫ్ పాల్గొన్నారు.

## పాలస్తీనాకు సంఘీభావంగా.. 19న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

వామపక్ష పార్టీల నాయకుల సమావేశం నిర్ణయం

ప్రజాపక్షం/హైదరాబాద్ : పాలస్తీనాకు సంఘీభావంగా ఈనెల19న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని వామపక్ష పార్టీల రాష్ట్ర సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాతంత్రవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పాలస్తీనాకు మద్దతు తెలియజేయాలని వామపక్ష పార్టీల నాయకులు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అధ్యక్షత వహించగా వామపక్ష పార్టీల నాయకులు పశ్యపద్మ(సిపిఐ), జూలకంటిరంగారెడ్డి, (సిపిఐ(ఎం)), వేములపల్లి వెంకట్రామయ్య, కె.గోవర్ధన్(సిపిఐ(ఎంఎల్) న్యూడెమెక్రసీ), రమేష్‌రాజా(సిపిఐ(ఎంఎల్) లిబరేషన్), మురహరి (ఎస్‌యుసిఐ(సి)) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దురహంకార మారణహోమ యుద్ధాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, భారత ప్రభుత్వం పాలస్తీనా ప్రజలకు అండగా నిలువాలని, ఇజ్రాయిల్‌తో అన్ని సైనిక, భద్రతా సహకారాన్ని వెంటనే నిలిపివేయాలని సమావేశం డిమాండ్ చేసింది. అఖిల భారత వామపక్ష పార్టీలు, ప్రపంచ శాంతిని కోరుకునే ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల పిలుపు మేరకు ఈ నెల 19న దేశ వ్యాపితంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలన్న పిలుపులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. గత 20 నెలలుగా గాజాలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ నిరంతర బాంబు, వైమానిక దాడులకు పాల్పడుతూ, మారణహోమాన్ని సృష్టిస్తూ, యుద్ధానికి పూనుకున్నదని వామపక్ష నాయకులు దుయ్యబట్టారు. యుద్ధంలో ఇప్పటికే దాదాపు 50వేల మంది మరణించారని, మౌలిక సదుపాయాలు,ఆసుపత్రులు, పాఠశాలలు, మహిళలు, పిల్లలు, శరణార్థుల ఆశ్రయాలను లక్ష్యంగా చేసుకుని వేలాది మందిని పొట్టన పెట్టుకుంటున్నదని వామపక్షపార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఆహారాన్ని అందించేందుకు కూడా ఆటంకాలు కల్పిస్తున్నదన్నారు. అంతర్జాతీయ చట్టం, మానవహక్కులను కాలరాస్తున్నదని వామపక్ష నాయకులు మండిపడ్డారు.

## హక్కుల సాధనకు బిసిలు ఉద్యమించాలి

కేంద్రం బిసి బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్



ప్రజాపక్షం/హైదరాబాద్ / ఖైరతాబాద్ : బిసిలంతా కులాలు పక్కన పెట్టి, హక్కుల సాధనకు సంఘటితమై ఉద్యమించాలని టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కులగణన శాస్త్రీయబద్ధంగా జరిగిందన్నారు. బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయరంగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టసభల్లో బిల్లులను ఆమోదించామని గుర్తుచేశారు. ఈ బిల్లులను కేంద్రప్రభుత్వం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరారు. శనివారం హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐఎఎస్ పరికిపండ్ల నరహరి, హైకోర్టు న్యాయవాది పృథ్వీరాజ్ సింగ్ రచించిన 'ఒబిసిల పోరుబాట' పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యతిథులుగా మహేశ్‌కుమార్‌గౌడ్‌తోపాటు ఎంపి ఈటెల రాజేందర్, ఎంఎల్‌సిలు అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్ తదితరులు హాజరై, 'ఒబిసిల పోరుబాట' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీ బిసి నినాదాన్ని భుజానికెత్తుకొని జోడోయాత్ర చేపట్టారని, దీంతో దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బిసిలకిచ్చిన హామీని నిలబెట్టుకొన్నామన్నారు. యువత పుస్తకాలు చదివి గత చరిత్ర తెలుసుకోవాలని, అప్పుడే భవిష్యత్తుకు ముందడుగు వేస్కోవచ్చని సూచించారు. ఎంపి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ సమాజహితం కోరుతూ ఐఎఎస్ అధికారి నరహరి 'ఒబిసిల పోరుబాట' పుస్తకం రాయడం అభినందనీయమన్నారు. తెలంగాణ సమాజానికి ఈ పుస్తకం స్ఫూర్తిదాయకమన్నారు. పుస్తక రచయిత ఐఎఎస్ నరహరి మాట్లాడుతూ ఒబిసిలంతా సంఘటితమై అధికారాన్ని చేజిక్కించుకోవాలని, అప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. దేశంలో 80 కోట్ల ఒబిసిల ఆశయాలు, ఆశలు, సమస్యలు, వాటి పరిష్కారాలపై 'ఒబిసిల పోరుబాట' పుస్తకాన్ని రాశానని తెలిపారు. కేంద్రం జనగణలో కులగణన పై నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, బడ్జెట్లో నిధులు, సంక్షేమ పథకాలు ఎవరికి ఏ వర్గానికి ఎంత అందుతున్నాయో తెలియాలంటే అది కులగణనతోనే సాధ్యమన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో టిఎస్‌ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, తెలంగాణ వాటర్ రిసోర్సెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వి. ప్రకాష్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు, రిటైర్డ్ ఐపీఎస్ పూర్ణచంద్రరావు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొన్నారు.

**శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం, భద్రాచలం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణా రాష్ట్రం. ఫోన్ నం.08743-232428

ఆర్.సి.నం.ఎ4/316/2025 | ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన | తేది: 06.06.2025

ది.01.07.2025 నుండి ది.30.06.2026 వరకు ఒక సం॥ర కాలమునకు ఈ దేవస్థానమునకు అవసరమైన (1) స్టేషనరీ, (2) మనీవాలీడ్, (3) బ్లేడులు & డెటాల్, (4) సి.సి. కెమెరా మెటీరియల్, (5) ఎలక్ట్రికల్ మెటీరియల్ మరియు (6) వాటర్ వర్క్స్ మెటీరియల్ మరియు (7) ది.16.07.2025 నుండి ది. 15.07.2026 వరకు 1 సం॥ర కాలమునకు నిత్యకళ్యాణ వస్త్రములు సరఫరా చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. **ఇ-టెండరు డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ తేది:** 16.06.2025 ఉదయం గం. 11.00ల నుండి, **టెండరు దాఖలు చేయు చివరి తేది:** 30.06.2025 ఉదయం గం. 11.00 వరకు, **టెక్నికల్ బిడ్ తెరచు తేది:** 30.06.2025 ఉదయం గం.11.30లకు, **ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది:** 30.06.2025 మధ్యాహ్నం గం. 12.00లకు.
ఇతర వివరములకు https://tender.telangana.gov.in మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును. లేదా ఈ కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.

సం/- ఎల్. రమాదేవి
కార్యనిర్వహణాధికారి

DIPR R.O. No. : 3520-PP/CL/ADVT/1/2025-26, Date: 13-06-2025

**తెలంగాణ ప్రభుత్వం, ఉద్యోగులు మరియు శిక్షణ విభాగం**


JOB NOTIFICATION

| Sl.No. | Name of the Post | Number required | Qualification required for the post |
|---|---|---|---|
| 1 | PGT Commerce | 01 | Mcom,Bed |
| 2 | PGT Economics | 01 | MA, Bed |
| 3 | TGT Hindi | 02 | MA.Bed |
| 4 | TGT Maths | 01 | Msc, Bed |
| 5 | TGT Science | 02 | Msc, Bed |
| 6 | TGT Art | 01 | Msc, Bed |
| 7 | TGT English | 01 | MA, Bed |
| 8 | Counsellor | 01 | MA or Msc Psycology |
| 9 | Lab Assistant | 01 | MLT |
| 10 | ANM | 01 | BSc Nursing |
| 11 | Cook | 01 | Cooking Experience & SSC |
| 12 | Mess Helper | 01 | Cooking Experience & SSC |

పైన పేర్కొన్న ఉద్యోగాలు అవుట్సోర్సింగ్ ద్వారా ఏకలవ్య మోడెల్ స్కూల్ రాజన్న సిరిసిల్ల నందు ఉన్నవి. కావున అర్హులైన అభ్యర్థులు 14.06.2025 నుండి 18.06.2025 వరకు జిల్లా ఉపాధి కార్యాలయం నందు ధరకాస్తు చేసుకోగలరు.

సంతకం /- జిల్లా కలెక్టర్ గారి తరపున
జిల్లా ఉపాధి అధికారి, రాజన్న సిరిసిల్ల.

DIPR R.O. No. : 3603-PP/CL/ADVT/1/2025-26, Date: 14-06-2025



# ప్రపంచం
WORLD NEWS

## 24 గంటల్లో 220 మంది ఉక్రేన్ సైనికులు మృతి



**మాస్కో :** గడచిన ఇరవైనాలుగు గంటల్లో జరిగిన యుద్ధంలో 220 మంది ఉక్రేన్ సైనికులు మరణించారని రష్యా రక్షణమంత్రిత్వశాఖ ప్రకటించింది. కాగా 1200 మంది ఉక్రేన్ సైనికుల మృత దేహాలను ఆ దేశానికి అప్పగించింది శనివారంనాడు టాస్ వార్తాసంస్థ ఈ విషయం వెల్లడించింది. రష్యా తూర్పు విభాగం యూనిట్‌కు చెందిన ప్రతినిధి గోర్డెయేవ్ మాట్లాడుతూ, తాము నిర్ణయాత్మకంగా వ్యవహరించామని, తూర్పు ప్రాంతంలో కొమార్ గ్రామీన్ని విముక్తి చేశామని చెప్పారు. మలినోవ్‌కా, పాడుబ్నోవ్, గుల్యైపోలీ, షెవ్చెంకోలలో ప్రాదేశిక రక్షణ బలగాలు మూడు విభాగాలకు చెందిన బలగాలను, వాటి యాంత్రిక సామాగ్రిని ధ్వంసం చేశాయనీ, మానవ వనరులకు తీవ్రనష్టం కలిగించాయని చెప్పారు.

## అమెరికాతో చర్చలపై నిర్ణయం తీసుకోలేదు

### ఇరాన్ విదేశాంగశాఖ





టెహ్రాన్: అమెరికాతో ఆరో విడత అణు ఒప్పందంపై చర్చలకు వెళ్ళాలా? వద్దా? అనే విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ విదేశీమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి ఎస్మాయిల్ బకాయ్ చెప్పారు. అమెరికా అండదండలు లేకుండా ఇజ్రాయెల్‌అంతపెద్ద నిర్ణయం తీసుకుని తమ దేశంపై దాడులు చేసిందంటే తమకు నమ్మశక్యం కావడంలేదని ఆయన అన్నారు. మస్కట్‌లో చర్చలకు ఇరాన్ హాజరవుతుందా? లేదా? అనే విషయంపై అస్పష్టత ఉందన్నారు. నిర్ణీత ప్రకారం ఆదివారంనాడు (జూన్ 15) ఈ చర్చలకు ముహూర్తం నిర్ణయించారు. ఐనాగానీ, ఇజ్రాయెల్ తమపై దాడులు చేసిన తర్వాత ఇక అమెరికాతో చర్చలు ఏముంటాయని ప్రశ్నించారు. ఇజ్రాయెల్ దాడులు చేయడం ద్వారా ఇక ఇరాన్‌తో అణు ఒప్పంద చర్చలకు అర్థం లేకుండా పోయిందని, ఇందుకు అమెరికా పాలకులే కారణమని విమర్శించారు. ఈ చర్చలు అర్థరహితంగా మారాయన్నారు. ఎదుటిపక్షం ఇంత దారుణంగా ప్రవర్తించినప్పుడు ఇక ఈ చర్చలకు అర్థంలేదన్నారు.
ఓమన్ రాజధాని మస్కట్‌లో అమెరికా–ఇరాన్ మధ్య ఆరో విడత అణు ఒప్పంద పరోక్ష సంభాషణలు జరుగుతాయని ఓమన్ విదేశాంగమంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇందుకు రెండు దేశాలు అంగీకరించినట్లు పేర్కొంది. తర్వాత కొద్ది గంటల్లోనే ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులతో విరుచుకుపడింది. ఇప్పటివరకూ జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతీ లేకపోగా, ఇరాన్ సార్వభౌమాధికారానికి భంగం వాటిల్లే ఒప్పందాలకు తలొగ్గేది లేదని ఆ దేశ విదేశాంగమంత్రి అబ్బాస్ అఘూర్చి చెప్పారు. ఐతే శుక్రవారంనాడు ఇరాన్‌పై దాడులు చేసిన తర్వాత కూడా ట్రంప్ మాట్లాడుతూ, ఆరో విడత చర్చలు జరుగుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్చలకు లొంగిరాకపోతే ఇజ్రాయెల్ మరింత క్రూరమైన దాడులు చేస్తుందని కూడా ఆయన ఇరాన్‌కు హెచ్చరించారు.

## నీ మిత్రదేశ స్థావరాలపై దాడిచేస్తాం

### టెహ్రాన్‌ను బూడిదచేస్తాం
### ఇరాన్–ఇజ్రాయెల్ పరస్పర హెచ్చరికలు



**టెల్‌అవీవ్ :** ఇజ్రాయెల్‌ను రక్షించేందుకు సహకరిస్తే మధ్యప్రాచ్యంలో దాని మిత్రదేశాలకు ఉన్న సైనిక స్థావరాలపై దాడులు చేస్తామని ఇరాన్ శనివారంనాడు తీవ్ర హెచ్చరిక చేసింది. బ్రిటన్, అమెరికా,ఫ్రాన్స్ దేశాలకు తమ ప్రాంతంలో స్థావరాలపై దాడిచేస్తామని ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ బఘూరీ హెచ్చరించారు. అదేసమయంలో ఇజ్రాయెల్ కూడా ఇరాన్‌కు హెచ్చరిక చేసింది. ఇరాన్ గనుక ప్రతీకార దాడులు ఆపకపోతే ఆ దేశ రాజధాని టెహ్రాన్‌ను బూడిద చేస్తామని ఇజ్రాయెల్ రక్షణమంత్రి ఇజ్రాయెల్ కట్జ్ శనివారంనాడు హెచ్చరించారు. యుద్ధాన్ని కొనసాగిస్తామని రెండు దేశాలు తాజా ప్రకటన చేశాయి. శుక్రవారంనాడు ఇరాన్ 200 క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించిందనీ, వీటిల్లో చాలా వాటిని కూల్చివేశామని మంత్రి కట్జ్ చెప్పారు.
కాగా, శనివారం ఇరాన్ చేసిన క్షిపణి దాడుల్లో నలుగురు ఇజ్రాయెలీ పౌరులు మరణించారు. మరో 70 మంది గాయపడ్డారు. ఇరాన్ క్షిపణి దాడులతో టెల్‌అవీవ్ సహా ఇజ్రాయెల్ నగరాల్లో సైరన్లు మోగాయి. పలుచోట్ల భారీ ప్రేలుడు శబ్దాలు వినిపించాయి. ఉత్తర ప్రాంతంలో 11 చోట్ల పేలుడు శబ్దాలు వినిపించాయి. ఇరాన్‌తో సుదీర్ఘమైన యుద్ధానికి ఇజ్రాయెల్ ప్రజలు, సైన్యం సిద్ధంగా ఉండాలని కూడా ఆయన అన్నారు. కట్జ్ హెచ్చరికకు ఇరాన్ కూడా ప్రతిహెచ్చరిక చేసింది. మరణించిన ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఉన్నతాధికారుల స్థానంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సైనిక అధికారులు ఇరాన్ లక్ష్యాలను ముందుకు తీసుకువెళతారని, ఇజ్రాయెల్ చేస్తున్న దాడులకు వారే ఒక ముగింపు పలుకుతారని సాయుధ దళాల ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ అబోల్ఫాజల్ షెకార్చీ చెప్పారు. నివాసిత ప్రాంతాలపై దాడులు చేశారన్న ఇజ్రాయెల్ ఆరోపణలను ఆయన తిరస్కరించారు. ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్ధంలో మొదటిరోజు ఇరాన్‌లో 78 మంది పౌరులు మరణించారు. మరో 320 మంది గాయపడ్డారు. దాడుల్లో బెన్‌గురియన్ విమానాశ్రయం ధ్వంసమైంది. ఇంతపెద్ద నేరం చేసిన ఇజ్రాయెల్ ఇక తప్పించుకోలేదని ఇరాన్ సర్వాధినేత ఆయెతుల్లా అలీ ఖొమైనీ హెచ్చరించారు.
ఇరాన్‌పై శుక్రవారం తెల్లారకముందుగానే చేసిన దాడుల్లో తొమ్మిదిమంది ఇరాన్ అణుశాస్త్రవేత్తలను హతమార్చామని ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడిఎఫ్) శనివారంనాడు ప్రకటించింది. ఈ తొమ్మిది మంది భౌతిక,రసాయనిక,అణుఇంజనీరింగ్ శాస్త్రవేత్తలకు దశాబ్దాల అనుభవం ఉందని, వారు పరిశోధనల్లో రాటు దేలారని పేర్కొంది. ఈ దాడుల్లో మరణించిన శాఏవేత్తలలో ఎక్కువమంది 2020లో ఇజ్రాయెల్ హత్యచేసిన ఇరాన్ అణు పితామహుడు మొహ్సేన్ ఫక్రిజాదే వారసులేనని ఐడిఎఫ్ ప్రకటించింది.
ఈ దాడుల్లో ముగ్గురు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఉన్నతస్థాయీ కమాండర్లు, ఆరుగురు అణుశాస్త్రవేత్తలు మరణించిన విషయాన్ని ఇరాన్ శుక్రవారంనాడే ధృవీకరించింది. కానీ ఐడిఎఫ్ మాత్రం కొత్త ప్రకటన చేస్తూ దాడుల్లో మరణించిన తొమ్మిదిమంది శాస్త్రవేత్తల పేర్లు కూడా విడుదల చేసింది. ఫరేదూన్ అబ్బాసీ (అణు ఇంజనీరు), మహ్మద్ మెహ్ది తెహ్రాంచీ (భౌతికశాస్త్ర నిపుణుడు), సయీద్ బార్జీ (మెటీరియల్ ఇంజనీరింగ్), అమిర్ హస్సన్ ఫకాహీ (భౌతికశాస్త్ర ఇంజనీరు), అక్బర్ మొటలెబీ జదేహ్ (రసాయనిక ఇంజనీరింగ్ నిపుణుడు), అమిర్ హస్సన్ ఫకాహీ (భౌతిక శాస్త్ర నిపుణుడు), అబ్ద్ అల్ హమీద్ మినౌషెహర్ (రియాక్టర్ ఫిజిక్స్ ఇంజనీరు), మన్సూర్ అస్గారీ( భౌతికశాస్త్ర నిపుణుడు), అహ్మద్ రెఘా జోల్ఫాఘూరీ దర్యానీ (అణు ఇంజనీరింగ్ నిపుణుడు), అలీ బఖౌయ్ ఖతిరిమి (మెకానిక్స్ నిపుణుడు) మరణించినవారిలో ఉన్నారు.

## ఈ దురాగతాన్ని ఉదాసీనంగా వదిలేయొద్దు : రష్యా

**మాస్కో :** ఇరాన్‌కు వ్యతిరేకంగా చేస్తున్న ఉద్దేశపూర్వక బలవంతపు ప్రచారాన్ని, ఇజ్రాయెల్ దాడులను రష్యా తీవ్రంగా ఖండించింది. ఈ దాడులవల్ల మధ్యప్రాచ్యంలో పరిస్థితులు మరింత దారుణస్థాయికి దిగజారిపోతాయనీ, ఇరాన్‌పై దాడి చేయడం ద్వారా ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందనీ, ఐక్యరాజ్యసమితి హక్కుల తీర్మానాన్ని ఉల్లంఘించిందని రష్యా విదేశీమంత్రిత్వశాఖ ప్రకటించింది. రాత్రివేళ ప్రశాంతంగా నిద్రపోతున్న ప్రజలపై ఎలాంటి రెచ్చగొట్టే చర్యలు లేకపోయినాగానీ, ఇజ్రాయెల్ చీకటి దాడులు చేసి అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందని, ఇదెంతమాత్రం సమ్మతించే విషయం కాదని విమర్శించింది. ప్రపంచాన్ని నాశనంచేసే ఇలాంటి దురాగతాలను అంతర్జాతీయ సమాజం ఊరికే చూస్తూ కూర్చోకూడదని ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి చర్యలు అంతర్జాతీయ భద్రతను ప్రమాదంలో పడేస్తాయని పేర్కొంది. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ గవర్నర్స్‌బోర్డులో ఇరాన్ వ్యతిరేక ఉన్మాదాన్ని సృష్టించి తీర్మానం చేయించిన పాశ్చాత్యదేశాలు ఈ దాడుల ద్వారా ఆ హానికరమైన విధానాల ఫలితాలను చవిచూస్తాయని హెచ్చరించింది. పశ్చిమ జెరూసలెంలో ఆధిపత్యం సాధించడానికి ఉద్దేశపూర్వకంగా ఈ మార్గం ఎంచుకున్నట్లుందని విమర్శించింది. ఐఎఇఎ అనుసరిస్తున్న కీలకపాత్ర, ఈ దాడుల ద్వారా వస్తున్న రేడియేషన్ ప్రభావం వంటి పరిణామాలను రష్యా నిశితంగా గమనిస్తోందని ఆ దేశ విదేశాంగమంత్రిత్వశాఖ పేర్కొంది. ఇరాన్‌లో రష్యా పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.ఇరాన్‌పై ఇజ్రాయెల్ భారీస్థాయిలో దాడులు చేయడంపట్ల చైనా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విధంగా ఇజ్రాయెల్‌దాడులు చేయడం వల్ల తీవ్ర పరిణామాలు సంభవిస్తాయని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ అన్నారు. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, ఇరాన్ భద్రతను, ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘిస్తే తీవ్ర పర్యవసానాలు సంభవిస్తాయని, ఇలాంటి ఉల్లంఘన చర్యలను చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఇలాంటి ఉల్లంఘన చర్యలను చైనా ఎప్పటికీ సమర్థించబోదన్నారు.

## ఏం కావాలో అడగండి

(మూడవ పేజీ తరువాయి)

అవార్డ్‌ల ప్రదానోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవ్వగా, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎఫ్‌డిసి ఎం.డి హరీశ్‌తో పాటు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఇతర అతిథులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తొలుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్ డిసి ఛైర్మన్ దిల్ రాజ్ , జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డుల పేరుతో అవార్డులను ఇవ్వగా, 2014 నుంచి ఆ ప్రక్రియ ఆగిపోయింది. మళ్లీ పదేళ్ల తర్వాత ప్రస్తుతం గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. కాగా 2014 సంవత్సరం నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటులు, దర్శకులు, టెక్నీషియన్లకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులను అందజేసింది. ఈ అవార్డ్ అనేక మంది ఆర్టిస్టులు ఆటపాటలతో అలరించారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం,ఎం కీరవాణి తన బృందంతో 'జయజయహే తెలంగాణ' గీతాన్ని ఆలపించారు. సినీనటులతో హైటెక్స్ ప్రాంగణం అంతా కోలాహలంగా మారింది. అవార్డుల అందజేసిన అనంతరం సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సినీ పరిశ్రమలను గౌరవిస్తూ, అందుకు అవసమైన వసతులను ఏర్పాటు చేస్తుందన్నారు. సినీ పరిశ్రమను ప్రొత్సహించాలనే ఉద్దేశంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 1964లోనే సినీ నటులకు, దర్శకులను, ఇతర కళాకారులకు నంది అవార్డుల పేరుతో ప్రొత్సహించిందని గుర్తు చేశారు. వివిధ కారణాల కారణంగా 14 ఏళ్ల క్రితం నుంచి అవార్డులను ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతోనే నంది అవార్డులను తెలంగాణ గద్దర్ పేరుతో ప్రారంభించామన్నారు. తెలుగు సినీ పరిశ్రమకు హైదరాబాద్ వేదిక అని మరోసారి సినీ ప్రముకులు నిరూపించారన్నారు.

**తెలంగాణ రేజింగ్‌లో సినీ పరిశ్రమలకు ఒక చాప్టర్ కేటాయిస్తాం**

'తెలంగాణ రేజింగ్ 2047'లో సినీ పరిశ్రమకు చాప్టర్‌ను కేటాయిస్తామని, అందులో సినీ పరిశ్రమ అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలను రూపొందించాలని సిఎం రేవంత్ రెడ్డి సినీ ప్రముఖులను కోరారు, 2047 సంవత్సరం నాటికి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతాయని, అప్పటి వరకు భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసించే స్థాయికి చేరుకోవాలని సిఎం ఆకాంక్షించారు. ఇందులో తెలంగాణ రాష్ట్రం త్రిట్రిలియన్ స్థాయికి చేరుకోవాలని, 2031 వరకు వన్ ట్రిలియన్‌కు చేరుకోవాలని అన్నారు. ఇందులో సినీ పరిశ్రమ గొప్ప పరిశ్రమగా రాణించాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని సిఎం అన్నారు. తాను మరో 22 సంవత్సరాలకు క్రీయశీలక రాజకీయాల్లో ఉంటానని,అప్పటి వరకు సినీ పరిశ్రమ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని, సినీ పరిశ్రమల అంతర్జాతీయంగా అభివృద్ధి చెందే విధంగా వసతులను కల్పిస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వంద శాతం ట్రిలియన్‌కు చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలలోని 85 కంపెనీలు కేవం ఒక హైదరాబాద్‌లోనే ఉన్నాయని తెలిపారు.

**గద్దర్ అంటే ఒక విప్లవం..:** గద్దరన్న అంటే ఒక విప్లవం,ఒక వేగుచుక్క, చైతన్యం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందెశ్రీ , గద్దర్ అందరికీ స్ఫూర్తి అని,ఆ స్ఫూర్తితో ప్రజలకు సంక్షేమ ఫలితాలను అందజేస్తామన్నారు. హైదరాబాద్ నగరంలోనే ఉన్నాయన్నారు. న్యూయార్క్, టోకియో, సౌత్ కోరియా, చైనా లాంటి దేశాలతో హైదరాబాద్ నగరం పోటీపడుతామని, అదే తమ విజన్ అని అన్నారు.

**ప్రముఖుల పేర్లతో అవార్డులు** : నందమూరి బాలకృష్ణకు ఎన్‌టిఆర్ నేషనల్ ఫిలీం అవార్డును,నటుడు విజయ దేవరకొండకు కాంతారావు ఫిలీం అవార్డును, మణిరత్నంకు పైడి జయరాజ్ అవార్డు, సుకుమార్‌కు బి.ఎన్.రెడ్డి అవార్డు, అట్లూరి పూర్ణచంద్రరావుకు నాగిరెడ్డి ,చక్రపాణి అవార్డు, యండమూరి వీరేంద్రనాథ్‌కు రఘుపతి వెంకయ్య,అవార్డు ప్రజాకవి కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును అందజేశారు.గద్దర్ కుమారుడు సూర్యకిరణ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్లను మంజూరు చేస్తూ లేఖను సిఎం రేవంత్ రెడ్డి అందేజేశారు.

## ఐడిఎఫ్ కాల్పులు (మూడవ పేజీ తరువాయి)

400 ఆహార, సహాయ పంపిణీ కేంద్రాలు సుదూరంగా పనిచేస్తున్నాయి. వేలాది మంది ప్రజలు రేషన్ కోసం అనేక కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి వెళుతున్నారు. ఈ ప్రయాణమార్గంలో జరిగే కాల్పుల్లో వారు మరణిస్తున్నారు. మానవతా సహాయాన్ని కూడా ఇజ్రాయెల్–అమెరికాలు పాలస్తీనియన్లను నిరాశ్రయులను చేసి గెంటేసేందుకు ఒక ఆయుధంగా మార్చుకున్నాయి. ఈ ఏడాది మార్చి రెండో తేదీ నుండి గాజాలోకి మానవతా సహాయాన్ని వెళ్ళనీయకుండా ఇజ్రాయెల్ అడ్డుకుంది. ప్రపంచదేశాలు గగ్గోలు పెట్టడంతో అరకొర సరఫరాలు ఇటీవల నుండీ చేయడం ప్రారంభించింది. 21 నెలలుగా ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో 55 వేలమంది పాలస్తినా ప్రజలు మరణించారు. మరో 15 వేల మంది శిథిలాల్లో ఉండిపోయారు. గడచిన మార్చి 18 నుండి ఇప్పటివరకూ దాదాపు ఐదు వేలమంది పాలస్తీనియన్లు మరణించారు. దాదాపు 20 లక్షల మంది పాలస్తినా ప్రజలు బయటనుండి వచ్చే అంతర్జాతీయ ఆహార సరఫరా మీదే ఆధారపడి జీవిస్తున్నారు.

## ఫోన్ ట్యాప్ చేశా

(మూడవ పేజీ తరువాయి)

విచారించింది. సంచలనం రేపిన ఈ కేసులో కొత్తగా రాజకీయ నేతల పేర్లు అధికారుల పేర్లు వెలుగులోకి వచ్చాయి. విచారణలో ప్రభాకర్ రావు కీలకమైన కొన్ని విషయాలను వెల్లడించినట్లు సమాచారం. ఫోన్ టాపింగ్ ఒపరేషన్ కోసం ఒక ఎస్ఒటిని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ టీమ్ రాజకీయ ప్రాధాన్యత వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, ఫోన్ ట్యాపింగ్ చేశారని చెప్పారు. రాజకీయ నేతలు, వారి సన్నిహితులు, ఇతరులపై ట్యాపింగ్ జరుపుకున్నట్టు ఆయన ఒప్పుకున్నారు. తాము చేసిన ఫోన్ ట్యాపింగ్‌ను రివ్యూ కమిటీ ఆమోదించింది అని స్పష్టం చేశారు. ఆయనే కాదు రివ్యూ కమిటీ దగ్గర నుంచి వచ్చిన ఆదేశాల మేరకే పాల్పడినట్లు స్పష్టం చేశారు. ఈ కమిటీలో చీఫ్ సెక్రటరీ, ఇద్దరు సెక్రటరీ స్థాయి అధికారులు ఉన్నట్టు ఆయన చెప్పారు. ప్రభుత్వం మారిన తర్వాత హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేశామని అంగీకరించారు. డిసెంబర్ 2024లో ఎస్ఐబి కార్యాలయంలోని ఫోన్ ట్యాపింగ్ డేటాను నిల్వ చేసిన హార్డ్‌డిస్క్‌లను నాశనం చేశామని అంగీకరించినట్లు సమాచారం.

## జలదోపిడీ (మూడవ పేజీ తరువాయి)

జరగకముందే గోదావరి బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకావాలని డిమాండ్ చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఎటువంటి పోరాటానికైనా బిఆర్‌ఎస్ కలిసి వస్తుందన్నారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఎపి చేస్తున్న జల దోపిడి కుట్రలు' అనే అంశంపైన మాజీ మంత్రి హరీష్ రావు హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో శనివారం 'పవర్‌పాయింట్ ప్రజెంటేషన్' ఇచ్చారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ఎపి ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా జల దోపిడీకి పాల్పడుతున్నప్పటికీ సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మౌనంగా ఉంటున్నారని ఆరోపించారు కెటిఆర్, బిఆర్‌ఎస్ నాయకులపైన అక్రమ కేసులు పెట్టడంలోనే సిఎం, మంత్రి బిజిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రధానితో మాట్లాడి అక్రమ ప్రాజెక్ట్‌ను అడ్డుకోవాలని హరీశ్‌రావు సూచించారు. ఎపి జల దోపిడీపైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని, ఈ అక్రమ ప్రాజెక్ట్ నిర్మాణంపైన సుప్రీం కోర్ట్‌లో న్యాయపోరాటం చేయాలని డిమాండ్ చేశారు. కేవలం రెండు టిఎంసిల బాబ్లీ ప్రాజెక్టు కోసం మహారాష్ట్రపైన చంద్రబాబు పెద్ద పోరాటాన్ని చేశారని, ప్రస్తుతం రెండు వందల టిఎంసిల బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలని? ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కంటే పది రెట్ల నిధులను ఆంధ్రప్రదేశ్‌కే ఎక్కువగా ఇచ్చామని స్వయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆంధ్రాలో చెప్పారన్నారు. కేంద్రంలో తనకు ఉన్న పరపతితో చంద్రబాబు పోలవరం నుండి నీళ్ళు మళ్లించి, కేంద్రం నుండి నదుల అనుసంధానం పేరుతో నిధులు తెచ్చుకుంటున్నారని, అయినప్పటికీ సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు కదలిక లేదని మండిపడ్డారు. బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు అసెంబ్లీలో తీర్మానం చేద్దామంటే అందుకు తాము సహకరిస్తామని, ఒక వేళ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే బిఆర్‌ఎస్ తరపున ప్రజా, న్యాయ పోరాటానికి సన్నద్ధమవుతామని హరీశ్‌రావు హెచ్చరించారు. గోదావరి బనకచర్లకు టెండర్లు ఆహ్వానిస్తుంటే ఎందుకు నోరు మెదపడం లేదని, కృష్ణా నీళ్ళు తాత్కాలిక ఒప్పందానికి మించి ఎపి తీసుకుపోతుంటే ఎందుకు మాట్లాడబోరని మండిపడ్డారు.

## బనకచర్లను అడ్డుకోండి

(మూడవ పేజీ తరువాయి)

ఎక్కడిదని నిలదీశారు. వాస్తవానికి గోదావరి నది జలాల వివాద పరిష్కార ట్రిబ్యునల్ ప్రకారం వరద నీరు అనే ప్రస్తావన లేనేలేదని, నది సరిహద్దుల్లో ఉండే రాష్ట్రాలకు సరి సమాన హక్కు ఉంటాయని ఉత్తమ్ స్పష్టం చేశారు. కేంద్రం తీసుకునే నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రాన్ని గందరగోళంలో నెట్టి వేస్తున్నాయని, నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ అంశంపై జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ అమలవుతుంటే, తెలంగాణ రాష్ట్రంలో నీటి కొరతతో బాధపడుతున్న ప్రాంతాలకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉన్నదని, ఈ ప్రాజెక్టును అనుమతించడమంటే అంతర్రాష్ట్ర నదీజలాల న్యాయమైన పంపకానికి విఘాతం కలిగించడమేనని ఉత్తమ్ ఆ లేఖలో పేర్కొన్నారు. 1980లో గోదావరి జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించినట్టుగా అవుతుందని, గోదావరి జల వివాద ట్రిబ్యునల్‌ను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి దక్కాల్సిన గోదావరి నది వాటా హక్కును ప్రత్యక్షంగా ధిక్కరించడమేనని ఉత్తమ్ తన లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సిఎం ఈ ప్రాజెక్టు కోసం 2024, నవంబర్ 15న, డిసెంబర్ 29న కేంద్రప్రభుత్వాన్ని ఆశ్రయించారని వివరించారు. మొత్తం ఈ ప్రాజెక్టుకు అయ్యే వ్యయం రూ 80,113 కోట్లు కాగా గోదావరి నుండి కృష్ణా వరకు రూ 13,511 కోట్లు అవుతుందని,క్రిష్ణా నుండి బొల్లపల్లి రిజర్వారాయర్ కు రూ 28,560 కోట్లు ఖర్చు అవుతుందని ఉత్తమ్ తన లేఖలో వివరించారు. అలాగే బోళ్లపల్లి నుండి బనకచర్ల హెడ్ రెగ్యులెటరీకి రూ 38,041 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. కేంద్ర జలవనరుల కమిషన్‌తో పాటు గోదావరికృష్ణా నది బోర్డులు 9 ఆపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండానే ఈ ప్రాజెక్టు ప్రక్రియ ముందుకు సాగిందని ఆయన మండిపడ్డారు. జి. డబ్ల్యూ.డి.టి అవార్డు ప్రకారం చూసినా 1,486 టి.ఎం.సిలలో 968 టి.ఎం.సిలు తెలంగాణ రాష్ట్రానికి కేటాయించారని, ఈ నీటి వాటలలో తెలంగాణ కేటాయింపులకు కేంద్ర జల వనరుల సంఘం, గోదావరి నది మేనేజ్‌మెంట్ బోర్డు ఆమోదం కోసం వేచి చూస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులను ఎలా ప్రతి పాదిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ వెనుక బాటు తనాన్ని అడ్డు పెట్టుకుని ప్రాజెక్ట్ కోసం కేంద్రాన్ని నిధుల కోసం వత్తిడి చేసిన అంశాన్ని జనవరి 22,2025న కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్‌తో పాటు ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కు లేఖ రాసిన సందర్భన్ని ఉత్తమ్ ఆ లేఖలో ప్రస్తావించారు.

## ఉన్నతస్థాయి ప్యానెల్ (మూడవపేజీ తరువాయి)

సమన్వయం చేస్తోందని, ప్రమాదం జరిగినప్పటి నుండి అధికార యంత్రాంగం అక్కడే ఉండి అవసరమైన అన్ని ప్రయత్నాలు, చర్యలను చేపడుతున్నారని, అందువల్ల డిఎన్ఎ పరీక్ష పూర్తయిన తర్వాత మృతదేహాలను సంబంధిత కుటుంబాలకు అందజేస్తారని మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ ప్రక్రియ కూడా వీలైనంత త్వరగా పూర్తవుతుందని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు. బోయింగ్ 787 సిరీస్‌పై విస్తృత నిఘా చేయాల్సిన అవసరం ఉందని తాము భావించామని నాయుడు అన్నారు. ఈ నేపథ్యంలో డిజిసిఎ ద్వారా 787 విమానాల్లో విస్తృత నిఘా చేపట్టాలని ఆదేశించామన్నారు.

**నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ**

విమాన ప్రమాదానికి గల కారణాలన విశ్లేషించేందుకు ప్రత్యేక అధికారులతో పాటు, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ వేశామని నాయుడు తెలిపారు. ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తారని మంత్రి అన్నారు. వారు సమావేశమై వివిధ వాటాదారులతో మాట్లాడటానికి, దర్యాప్తులో భాగంగా అవసరమైన ఇతర ముఖ్యమైన నిపుణులతో పాల్గొనడానికి, చర్చించడానికి మూడు నెలల కాలపరిమితిని విధించామని ఆయన పేర్కొన్నారు. బ్లాక్ బాక్స్ డీకోడింగ్ ద్వారా విమానం ప్రమాదానికి గురయ్యేటప్పుడు, అంతకు కొన్ని క్షణాల ముందు వాస్తవానికి ఏమి జరిగి ఉంటుందో లోతుగా తెలుస్తుందని ఎఎఐబి బృందం విశ్వసిస్తుందని ఆయన అన్నారు. తాము కూడా దాని కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని నాయుడు అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన అన్ని కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. బాధిత కుటుంబ సభ్యులు అనుభవిస్తున్న బాధ, వేదనను నేను అర్థం చేసుకోగలనని చెప్పారు. 'ఇది చాలా విషాదకరమైన సంఘటన, అందరికీ చాలా భయంకరమైన ఘటన అని నేను పునరుద్ఘాటించాలనుకుంటున్నాను' అని ఆయన అన్నారు.

## లక్షల మంది (మూడవ పేజీ తరువాయి)

కూడా 23.33 లక్షలకు పైగా ఉంది. ఈ సంవత్సరం అర్హత సాధించిన అభ్యర్థులలో 7.2 లక్షలకు పైగా మహిళలు కాగా, 5.14 లక్షలకు పైగా పురుషులు ఉన్నారు. 529 మంది అర్హత సాధించిన అభ్యర్థులు విదేశీ పౌరులు కాగా, 405 మంది ఎన్ఆర్ఐలు, 606 మంది ఒసిఐ కార్డుదారులు ఉన్నారు. మొత్తం 720 మార్కులకు 73 మంది అభ్యర్థులు 651 నుండి 686 మార్కులు సాధించగా, 1,259 మంది అభ్యర్థులు 601 నుండి 650 మధ్య మార్కులు సాధించారు. ఉత్తర ప్రదేశ్‌లో 1.70 లక్షలకు పైగా, మహారాష్ట్రలో 1.25 లక్షలకు పైగా, రాజస్థాన్‌లో 1.19 లక్షలకు పైగా మంది విద్యార్థులు గరిష్టంగా అర్హత సాధించారు. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్అండర్ గ్రాడ్యుయేట్ (నీట్ యుజి) దేశంలోనే అతిపెద్ద ప్రవేశ పరీక్ష. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సంఖ్యా పరంగా ఎక్కువగా ఉంటారు. వైద్య కళాశాలల్లో ప్రవేశం కోసం ఎన్‌టిఎ ప్రతి సంవత్సరం నీట్ పరీక్ష నిర్వహిస్తుంది. ఎంబిబిఎస్ కోర్సుకు మొత్తం 1,08,000 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో సుమా రు 56,000, ప్రైవేట్ కళాశాలలలో సుమారు 52,000 సీట్లు ఉన్నాయి. దంతవైద్యం, ఆయుర్వేదం, యునాని, సిద్ధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశా లు కూడా నీట్ ఫలితాలను ప్రవేశానికి ఉపయోగించుకుంటాయి. కాగా, స్కోర్ కార్డు కోసం అభ్యర్థులు తమ ఇ మెయిల్లను చెక్ చేసుకోవాలని ఎన్‌టిఎ వెల్లడించింది. లేదంటే.. అభ్యర్థులు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా అప్లికేషన్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలను తెలుసుకోవచ్చు.

## నీరందేది

(మూడవ పేజీ తరువాయి)

చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ బాధ్యత ఇంజనీర్‌లదే అని నేడు తప్పించుకుంటున్నారని, ఇది అన్యాయమని అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును మహారాష్ట్ర అనుమతి ఇవ్వలేదని, అందుకే కాళేశ్వరంకు మార్చామని, హరీష్ రావు అంటున్నారని, అలా అని జనాలను ముంచే ప్రాజెక్టు కడతారా అని ప్రశ్నించారు. 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాలని మేము డిమాండ్ చేశామని, అక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే అన్ని జిల్లాలకు సాగునీరు అందేదని చెప్పారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఇవ్వలేదని, నేడు పంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని చెప్పారు. భారతదేశం ఆర్థికంగా జపాన్‌ను దాటి నాల్గవ స్థానం ఆక్రమిం చిందని కేంద్ర సర్కార్ అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతుందని, కృత్రిమంగా పేదలు లేని దేశంగా చూపాలని ప్రయత్నిస్తున్నదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. అర్థికంగా దేశం అభివృద్ధి చెందితే అసమానతలు ఎందుకు పోలేదని, ప్రజలు పేదరికంలో ఎందుకు మగ్గుతున్నారని ప్రశ్నించారు.

**కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్ ఆపరేషన్**

కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని, ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిస్టులను లేకుండా చేయాలని కలలు కంటున్నదని విమర్శించారు. కమ్యూనిస్టుల మృతదేహాలను చూసి కేంద్రం భయపడుతోందని, పోలీసుల కాల్పుల్లో చనిపోయిన నంబాల కేశవరావు మృతదేహాన్ని ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. మావోయిస్టులు తప్పు చేస్తే చట్టప్రకారం కేసులు పెట్టాలని, 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని చెప్పడం ఒక ఫ్యూడల్, గూండా, ఫాసిస్ట్ పాలనకు నిదర్శనం అని అన్నారు. మావోయిస్టులు లొంగిపోతామన్నా, చర్చలకు సిద్ధం అని ప్రకటించినా హతమార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, కానీ ఒక్క నంబాల కేశవరావును చంపితే దేశంలో కోట్లాది మంది స్పందించారని, అదీ కమ్యూనిస్టులకు ఉన్న మానవతావాదానికి నిదర్శనం అని అన్నారు. ఈ మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి , జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ విచారణ

(మూడవ పేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ కరీంనగర్ నగర సమితి ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని మానేరు రివర్ ఫ్రంట్, తీగల వంతెనను సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణం కోసం రూ.500 కోట్ల నిధులు మంజూరు చేయగా అందులో రూ.100 కోట్లు టూరిజం శాఖ, మరో రూ.100 కోట్లు నీటిపారుదల శాఖ నిధులు మంజూరు చేసిందని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధి కోసం చేపట్టిన పనులు మధ్యలోనే ఆగిపోయాయని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కరీంనగర్‌కు చెందిన ఎమ్మెల్యే, ఆనాటి బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ నేతృత్వంలో జరిగిన ఈ పనులు పూర్తిగా అవినీతిమయమై లోపబూయిష్టంగా జరిగాయన్నారు. తన అనుచరులైన వారిని, వారి కుటుంబానికి చెందిన వారిని కాంట్రాక్టర్లుగా, బినామీలుగా ఉపయోగించుకుని పనుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా పనులను అసంపూర్తిగా చేశారన్నారు. అప్పటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆగమేఘాలపై కరీంనగర్‌కు వచ్చి మానేరు రివర్ ఫ్రంట్ పనులను ప్రారంభించారని, కానీ నేటికీ పనులకు అతీగతీ లేదన్నారు. రివర్ ఫ్రంట్ ప్రాంతంలో నిర్మించిన చెక్ డ్యాములు పూర్తిగా నాణ్యత లోపంతో నిర్మించడం వల్ల వర్షాలకు ఎక్కడికక్కడ చెక్ డ్యాములు కొట్టుకుపోయాయని, నిర్మాణ లోపాలు ఉన్నటువంటి మానేరు రివర్‌ఫ్రంట్‌కు రెండు వందల కోట్లు రూపాయల నిధులను ఏ ప్రాతిపదికన విడుదల చేశారో నేటి ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విజిలెన్స్ విచారణ చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. తీగల వంతెనను ఆనాటి రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హడావుడిగా ప్రారంభించారని, 208 కోట్ల నిధులు వెచ్చించి కనీసం విద్యుత్ దీపాలు, రోడ్లు సరిగా వేయకపోవడం, వేసిన వీధి దీపాలు వెలగకపోవడం దారుణమన్నారు. నాడు ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లా ఇంచార్జి మంత్రిగా నియామకమైనందున తక్షణమే జిల్లా అధికారులతో కేబుల్ బ్రిడ్జి మానేరు ఫ్రంట్‌పై సమీక్ష సమావేశం జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడి నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతి ఎక్కడ జరిగితే అక్కడ సిపిఐ ప్రత్యక్షమవుతుందని, అవినీతి అంతమే సిపిఐ పంతమని, ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ చేపట్టకుంటే సిపిఐ చూస్తూ ఊరుకోదని, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులో రూ.200 కోట్ల ప్రజాధనాన్ని మొక్కుబడిగా ఖర్చు చేసి నీటిపాలు చేసిందన్నారు. ప్రజాధనాన్ని సంక్షేమం కోసం కాకుండా కాంట్రాక్టర్ లబ్ది కోసం అప్పగించిన నాటి ప్రభుత్వంలో మంత్రి గంగుల కమలాకర్ కోట్లాది రూపాయల నిధులను దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఏ మేరకు అభివృద్ధి పనులు జరిగాయని, ఎంత అవినీతి జరిగిందని, ఎందుకు పనులు నిలిచిపోయాయనే విషయాలపై నిష్పక్షపాతంగా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన విచారణ చేపట్టి బాధ్యులైన కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రజాధనాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. అవినీతిపై సిపిఐ పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కిన్నెర మల్లవ్వ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కసిరెడ్డి మణికంఠరెడ్డి, బండ రాజిరెడ్డి, కంది రవీందర్ రెడ్డి, మచ్చ రమేష్, బామండ్లపల్లి యుగేందర్, నాయకులు గామినేని సత్తయ్య, నగునూరి రమేష్, కూన రవి, చెంచల మురళి, మామిడిపల్లి హేమంత్ కుమార్, సందీప్ రెడ్డి తదితరులున్నారు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగించిన ఉడాయ్

**న్యూఢిల్లీ :** దేశంలోని కోట్లాది మంది ఆధార్ కార్డ్ యూజర్లకు ఉడాయ్ మరోసారి భారీ ఉపశమనం కలిగించింది. ఆధార్ కార్డులోని వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు గడువును మరోసారి పొడిగించింది. గతంలో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆధార్ అప్‌డేట్‌కు చివరి తేదీ జూన్ 14 వరకు ఉండేది. కానీ, దాన్ని జూన్ 14, 2026 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఉడాయ్ ఈ విషయాన్ని వెల్లడించింది. దాంతో యూజర్లు మరో సంవత్సరం పాటు ఆధార్ తమ వివరాలను అప్‌డేట్ చేసుకునే సదుపాయం లభించనున్నది. ఈ నిర్ణయంతో లక్షలాది మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఉడాయ్ పేర్కొంది. ఆ ధార్‌ను ఎవరైనా యూజర్లు తమ తాజా సమాచారంతో అప్‌డే ట్ చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్లను 'మై ఆధార్' పోర్టల్ ద్వారా ఉచితంగా అ ప్‌లోడ్ చేసుకునేందు కు వీలుంది. ప్రస్తుతం ఉన్న డేటాలో ఏవైనా మా ర్పులుంటే చేసుకునేందుకు ఉడాయ్ అవకాశం కల్పిస్తున్నది. ఇం దులో భాగంగా యూజర్లు అడ్రస్‌ను ఉచితంగా మార్చుకోవచ్చు. వాస్తవానికి వివాహం జరిగినవారు.. వలస వెళ్లేవారు.. చిరునామా మారుతూ వస్తుంటుంది. ఈ క్రమం లో వీరికి ఉడాయ్ నిర్ణయం వీరందరికీ ఎంతో ఉపయోకరంగా ఉండనున్నది.

# బోయింగ్ 787 భద్రతా తనిఖీలు

### ప్రయాణాలు ఆలస్యం: ఎయిర్ ఇండియా



**న్యూఢిల్లీ :** బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాలను ఒకసారి పూర్తిగా భద్రతా తనిఖీలు పూర్తి చేసే ప్రక్రియలో ఉన్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) ఆదేశాలు మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు శనివారం పేర్కొంది. 'డిజిసిఎ నిర్దేశించిన వన్ టైమ్ భద్రతా తనిఖీలను పూర్తి చేసే ప్రక్రియలో ఎయిర్ ఇండియా నిమగ్నమైంది. ఎయిర్ ఇండియా బోయింగ్ 787 విమానాల్లో తొమ్మిదిపై అలాంటి తనిఖీలు పూర్తయ్యాయి. రెగ్యులేటర్ పేర్కొన్న గడువులోగా మిగిలిన 24 విమానాల భద్రతా తనిఖీల ప్రక్రియను పూర్తి చేసే పనిలో ఉన్నాం' అని ఎక్స్‌లో పేర్కొంది. కాగా, బోయింగ్ 787 విమానాల అదనపు భద్రతా తనిఖీల వల్ల, ముఖ్యంగా సుదూర అంతర్జాతీయ మార్గాల్లోని విమాన ప్రయాణాలు ఆలస్యం కావచ్చని ఎయిర్ ఇండియా తెలిపింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు ప్రయాణీకులు తమ విమాన షెడ్యూల్‌ను చెక్ చేసుకోవాలని సూచించింది. ఈ భద్రతా తనిఖీల వల్ల కలిగే ఆలస్యం లేదా రద్దు వల్ల ప్రభావితమైన కస్టమర్లకు డబ్బు వాపసు లేదా ఉచిత రీషెడ్యూలింగ్‌ను ఎయిర్‌లైన్ అందిస్తుందని వెల్లడించింది. మరోవైపు గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై డిజిసిఎ స్పందించింది. జెనెక్స్ ఇంజిన్‌లతో కూడిన ఎయిర్ ఇండియాలోని బోయింగ్ 7878, 7879 విమానాల భద్రతను పూర్తిగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఇంధన వ్యవస్థలు, క్యాబిన్ ఎయిర్ కంప్రెషర్‌లు, హైడ్రాలిక్ సిస్టమ్‌లు, ఫ్లైట్ కంట్రోల్ సిస్టమ్‌ల తనిఖీలు, ఇంజిన్ సంబంధిత పరీక్షలు వంటి ప్రమాద నివారణ నిర్వాహణ చర్యలు చేపట్టాలని పేర్కొంది. జూన్ 15 నుంచి ఈ తనిఖీలు చేపట్టి ఆ నివేదికలను డిజిసిఎకు సమర్పించాలని ఆదేశించింది. అహ్మదాబాద్‌లో కూలిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి దారి తీసిన కారణాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు వెల్లడించింది.

#### 274కు చేరిన విమాన మృతులు

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం ఘోర ప్రమాదానికి గురైన ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 274కు చేరినట్లు తాజాగా అధికారులు వెల్లడించారు. వీరిలో 241 మంది విమాన ప్రయాణికులు, సిబ్బంది కాగా.. నివాస సముదాయంలోని ప్రజలు కొంతమంది మరణించినట్లు తెలిపారు. గురువారం మధ్యాహ్నం 1.38 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787–8 డ్రీమ్ లైనర్ విమానం ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే.అయిన క్షణాల్లోనే విమానాశ్రయానికి సమీపంలోని వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస ప్రాంతం వద్ద కూలిపోయింది. దుర్ఘటన జరిగినప్పుడు విమానంలో 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు సహా 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఒక్క ప్రయాణికుడు గాయాలతో బయటపడగా మిగిలిన 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక, విమానం కూలిన ప్రాంతంలోని బిజె వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయం బాగా ధ్వంసమైంది. ఇందులో తొలుత 24 మంది మృతిచెందినట్లు సమాచారం రాగా.. ఇప్పుడా సంఖ్య 33కు పెరిగింది. దీంతో దుర్ఘటనలో మొత్తం మృతుల సంఖ్య 274కు చేరినట్లు అధికారులు వెల్లడించారు.

## విమాన ప్రమాద కారణాలు కనుగొన్నాక...
# భవిష్యత్తులో రక్షణకు చర్యలు

### వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ విజ్ఞప్తి



వయనాడ్ / మలప్పురం (కేరళ) : అహ్మదాబాద్ విమాన ప్రమాదం సంభవించడానికిగల కారణాలు కనుగొన్న తర్వాత భవిష్యత్తులో ప్రయాణికుల ప్రాణాలను రక్షించేందుకు దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. ఆమె శనివారం తన లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడానికి రెండు రోజుల పర్యటన కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ విలేకరులతో మాట్లాడారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కోసం యావత్ భారతజాతి రోదిస్తోందన్నారు. మన దు:ఖంలో మనం అందరం ఐక్యంగా ఉండాలి. ప్రయాణికులు, వైద్య విద్యార్థులు సహా ఈ సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఇతరుల కుటుంబాలకు మనం అందరం సాధ్యమైనంత మేరకు మద్దతుగా నిలవాలి. అందరం కలిసికట్టుగా వారికి అండగా నిలవాలి అని ఆమె చెప్పారు. తప్పు ఎక్క డ జరుగుతోందనే విషయాన్ని కనుగొనడం కూడా చాలా ముఖ్యమైనదని కాంగ్రెస్ ఎంపి అన్నారు. ఆ తర్వాత వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్ట వద్ద ఎంసిఎఫ్ పబ్లిక్ స్కూల్ వద్ద నూతనంగా నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ బిల్డింగ్‌ను ప్రారంభించిన వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీవాద్రా మాట్లాడుతూ ఈ సంఘటన మన ప్రాణాలకు సంబంధించి ప్రతీ క్షణం కూడా అత్యంత విలువైనదనే విషయాన్ని మనకు బోధిస్తున్నదన్నారు. ఆ విమాన ప్రమాదంలో నూతన భవిష్యత్తును ఆకాంక్షిస్తున్న పిల్లలు, తల్లిదండ్రులు, వారి తాతలు, మొత్తం కుటుంబసభ్యులు ఉన్నారన్నారు. వారి జీవితంలోని ప్రతీ అడుగులోనూ ఎవరో ఒకరు ఉన్నారని, అందులో తన జీవితాన్ని పూర్తిగా రాజకీయాలకే అంకితం చేసిన మాజీ ముఖ్యమంత్రి కూడా ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. టీవీలలో విమాన ప్రమాద దృశ్యాలను చూస్తున్న ప్రజల గుండెలు తల్లడిల్లాయని ప్రియాంకగాంధీ వాద్రా చెప్పారు.

# ఒడిశాలో పేలిన ఐఇడి..

### సిఆర్‌పిఎఫ్ అధికారి మృతి



**భువనేశ్వర్ :** ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లాలో శనివారం ఉదయం ఘోరం జరిగింది. మావోయిస్టుల కోసం కూంబింగ్ నిర్వహిస్తుండగా ఐఇడి పేలింది. ఈ పేలుడు ధాటికి సిఆర్‌పిఎఫ్ అధికారి ప్రాణాలు కోల్పోయాడు. అప్రమత్తమైన ఒడిశా పోలీసులు.. ఐఇడి పేలిన పరిసర ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. మృతి చెందిన సిఆర్‌పిఎఫ్ ఆఫీసర్‌ను ఎఎస్‌ఐ సత్యబాన్ కుమార్ సింగ్(34)గా గుర్తించారు. తీవ్ర గాయాలపాలైన కుమార్ సింగ్‌ను రూర్కేలాలోని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. కుమార్ సింగ్ స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని ఖుషినగర్ జిల్లా. రూర్కేలాలోని కే బాలంగ్ గ్రామ సమీపంలోని అడవుల్లో సిఆర్‌పిఎఫ్ జవాన్లు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ పోలీసులు కలిసి కూంబింగ్ నిర్వహిస్తుండగా ఐఇడి పేలింది. ఈ ఘటన శనివారం ఉదయం 6 గంటలకు జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు.

## 7,400కు పెరిగిన
# కరోనా యాక్టివ్ కేసులు

### 87కు చేరిన మరణాలు

**న్యూఢిల్లీ :** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. నిత్యం వందలాది కేసులు వెలుగు చూస్తున్నాయి. గత 24 గంటల్లో 200కి పైగా కొత్త కేసులు నమోదయ్యాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి శనివారం ఉదయం 8 గంటల వరకూ దేశంలో 269 కొత్త కేసులు బయటపడ్డాయి. అత్యధికంగా కర్ణాటకలో 132 కేసులు వెలుగు చూశాయి. దీంతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 7,400కి పెరిగింది. అత్యధికంగా కేరళ రాష్ట్రంలో 2,109 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 1,437, పశ్చిమ బెంగాల్‌లో 747, ఢిల్లీలో 672, మహారాష్ట్రలో 613, కర్ణాటకలో 527 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఇక నిన్న ఒక్కరోజే తొమ్మిది మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో నలుగురు, కేరళలో ముగ్గురు, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మొత్తం తొమ్మిది మంది మరణించారు. దీంతో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ కరోనాతో మరణించిన వారి సంఖ్య 87కు పెరిగింది. ఇక కరోనా వైరస్ నుంచి కోలుకున్న వారి సంఖ్య 11 వేలు దాటింది. ఇప్పటి వరకూ 11,967 మంది వైరస్ నుంచి కోలుకున్నారు.

## 13సార్లు ట్రంప్ బాకా ఊదినా...
# ప్రధాని ఇంకెప్పుడు పెదవి విప్పేది?



### కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జైరామ్‌రమేష్

**న్యూఢిల్లీ :** భారత్‌పాకిస్థాన్‌ల మధ్య తానే కాల్పుల విరమణను తీసుకువచ్చానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 13 సందర్భాలలో బహిరంగంగా బాకా ఊదారని, అయినప్పటికీ ప్రధాని నరేంద్రమోదీ ఆ వాదనలపై ట్రంప్‌ను నిలదీసేందుకు ఇంకెప్పుడు పెదవి విప్పుతారని శనివారం కాంగ్రెస్ ప్రశ్నించింది. ఈ రోజు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన 79 ఏళ్ల వయసును పూర్తి చేసుకున్నాడు. 2025 మే 10, 20 25 జూన్ 13మధ్య ఆయన బహిరంగంగా 13వేర్వేరు సందర్భాలలో ఈ ప్రస్తావన తీసుకొచ్చారు. 3 వేర్వేరు దేశాలలో భారత్ పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణను నేనే తీసుకువచ్చానని బాకా ఊదారు. అందుకు అమెరికాతో వాణిజ్యాన్ని క్యారట్, కర్రలా ఉపయోగించి భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణను తీసుకురావడం జరిగింది అని కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి, ఇన్‌చార్జి కమ్యునికేషన్స్ జైరామ్ రమేష్ 'ఎక్స్'లో చెప్పారు. ఆయన (ట్రంప్) అయితే కావచ్చు. భారత్‌పాకిస్థాన్ రెండు దేశాలను సమానంగా చూస్తూ ప్రేమను కురిపించడం శోచనీయం అన్నారు. '@నరేంద్రమోదీ ఇంకెప్పుడు దీనిపై మాట్లాడతారో' అని కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ తన 'పోస్ట్'లో తెలిపారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోట్స్‌తో ఆ వాదనలను వినిపిస్తూ ఆయా సందర్భాల జాబితా, వివరాలను మీడియా రిపోర్ట్స్‌కు సంబంధాలకు అనుగుణంగా వ్యవహరించారు' అని జైరామ్ రమేష్ మీడియాకు 'ఎక్స్'లో పోస్ట్ చేశా రు. కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జైరామ్ రమేష్ శుక్రవారం మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన వాదనలను లెక్కలేనన్ని సార్లు వినిపించినా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎందు కు నిశ్శబ్దంగా ఉన్నారని ప్రశ్నించిన విషయం తెలిసిందే. భారతదేశం అహ్మదాబాద్‌లో కుప్పకూలిన విమాన ప్రమాద విషాద ఘటన బాధలో ఉన్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాల్పుల విరమణ వాదనలను మళ్లీ వినిపిస్తూనే ఉన్నారని రమేష్ చెప్పారు.

## ఈనెల 19న శుక్లా
# ఐఎస్ఎస్ యాత్ర ఖరారు



**న్యూఢిల్లీ :** రాకెట్‌లో సాంకేతిక లోపాలకారణంగా నాలుగుసార్లు వాయిదా పడిన భారత వ్యోమగామి శుభాంషు శుక్లా మొదటిసారి ఐఎస్ఎస్‌కు వెళ్ళే రోదసీయాత్రకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. సాంకేతిక లోపాలన్నింటినీ సరిదిద్దుకున్న ఫాల్కన్–9 వాహకనౌక ఈనెల 19వ తేదీన యాక్సియమ్–4 వ్యోమగాముల బృందాన్ని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి తీసుకువెళ్ళేందుకు సిద్ధమైంది. భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ (ఇస్రో) శనివారం నాడు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీశాఖసహాయ మంత్రి డా.జితేంద్రసింగ్ కూడా ఒక ప్రకటనలో, ఈనెల 19న శుక్లా ఐఎస్ఎస్ ప్రయాణం ఖరారైందని చెప్పారు. అమెరికా నాసా కేంద్రం కూడా ఈ వార్తలను ధృవీకరించింది. రష్యా అంతరిక్ష సంస్థ రాస్‌కాస్మోస్‌లోని ఇంజనీర్లతో కలిసి ఫాల్కన్–9లో లోపాన్ని సరిదిద్దారు. వ్యోమగాములు లోపలికి వెళ్ళి లీకేజీలను పరీక్షించారు. ఇంకా అదనపు రక్షణలు ఏమైనా అవసరమవుతాయా? అనే విషయాన్ని రాస్ కాస్మోస్ సంస్థ ఇంజనీర్లు కూడా పరిశీలించి దిద్దుబాట్లు చేశారు. ఇస్రో, యాక్సియమ్ స్పేస్, స్పేస్‌ఎక్స్‌లు సంయుక్తంగా ఒక సమావేశం నిర్వహించి ఫాల్కన్–9 రాకెట్‌లో లిక్విడ్ ఆక్సిజన్ లీకేజీ సమస్య విజయవంతంగా పరిష్కారమైందని తీర్మానించాయి. ఇక ఆ తర్వాత వచ్చే గురువారాన్ని తుది ముహూర్తం నిర్ణయించారు. నిర్ణీత ప్రకారం మే 29వ తేదీన భారత్,అమెరికా, హంగేరీ, పోలెండ్ దేశాలకు చెందిన నలుగురు వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు బయలుదేరాల్సి ఉండగా ప్రయాణం సాంకేతిక లోపంవల్ల వాయిదా పడింది. తర్వాత జూన్ 8,10,11 తేదీలలో కూడా చివరి నిమిషాల్లో ప్రయాణాలు వాయిదా పడ్డాయి. స్పేస్‌ఎక్స్‌కు చెందిన వాహకనౌక ఫాల్కన్–9 రాకెట్‌లో లిక్విడ్ ఆక్సిజన్ లీకేజీ బయట పడటంతో 11వ తేదీన ప్రయాణం ఆగిపోయింది. రాకెట్‌ను నింగిలోకి పంపడానికి క్లీన్ చిట్ ఇచ్చేముందుగా యాక్సియమ్, స్పేస్‌ఎక్స్ నిపుణులు ఇస్రో బృందంతో చర్చలు జరిపి ఈ నిర్ణయం తీసుకున్నారు. నాసా మాజీ వ్యోమగామి, ఆక్సియమ్ హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ డైరెక్టర్ పెగ్గీ విట్సన్ సారథ్యంలో కమర్షియల్ మిషన్ కార్యకలాపాలలో భారత వ్యోమగామి శుక్లా కూడా పైలట్‌గా ఉన్నారు. రెండుసార్లు అంతరిక్షంలోకి వెళ్ళిన యూరోపియన్ స్పేస్ ఏజన్సీ ప్రాజెక్టు వ్యోమగామి, పోలెండ్ దేశీయుడైన స్లావోజ్ ఉజ్నాన్స్కీ విస్నియెవ్స్కీ , హంగరే దేశానికి చెందిన వ్యోమగామి టిబోర్ కపు 20వ తేదీన అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధనా కేంద్రానికి చేరుకుంటారు. అక్కడే 14 రోజులు ఉండి వివిధ రకాల పరిశోధనలు చేస్తారు.

# జి-7 సదస్సుకు..ప్రధాని మోదీ



### ఆదివారం మూడు రోజుల పర్యటన షురూ
### కననాస్కిస్‌లో 16, 17న జరుగనున్న జి-7 సదస్సుకు మోదీకి ఆహ్వానం
### జి-7 మీటింగ్‌కు ముందే సైప్రస్, క్రొయేషియా సందర్శన

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం తన మూడు దేశాల పర్యటనను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మోదీ కెనడాలో జరుగనున్న జి7దేశాల సదస్సులో పాల్గొంటారు. సైప్రస్, క్రొయేషియా దేశాలను సందర్శించనున్న భారత ప్రధాని నరేంద్రమోదీ ఆ రెండు దేశాలతో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసే దిశగా కృషిచేయనున్నారు. 'భారత ప్రధానమంత్రి మోదీ క్రొయేషియాను సందర్శించడం ఇదే మొదటిసారి. ఈ సందర్శన ద్వైపాక్షిక సంబంధంలో ఒకగొప్ప మైలురాయి' అని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఇఎ) శనివారం ప్రకటించింది. మోదీని సైప్రస్ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు జూన్ 1516వ తేదీలలో మొదట సైప్రస్‌ను సందర్శించనున్నారు. రెండు దశాబ్దాలపైగా కాలంలో సైప్రస్‌ను భారత ప్రధానమంత్రి సందర్శించడం ఇది మొదటిసారి అని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.సైప్రస్ రాజధాని నికోషియాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ దేశ ప్రెసిడెంట్ క్రిస్టోడౌలిడెస్‌తో చర్చలు జరుపుతారని, ఆ తర్వాత లిమస్సోల్‌లో బిజినెస్ లీడర్లను ఉద్దేశించి భారత ప్రధాని మాట్లాడతారని ఆ ప్రకటన తెలిపింది. తన పర్యటన రెండవ దశలో జూన్ 16 17తేదీలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కెనడాలోని కననాస్కిస్‌లో జరుగనున్న జి7 సదస్సుకు కెనడా దేశ ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు హాజరుకానున్నారు. జి7సదస్సులో ప్రధానమంత్రులు పాల్గొనడం వరుసగా ఇది 6వసారి. ఈ జి7 సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జి7దేశాల నాయకులు, అక్కడకు చేరుకున్న ఇతర దేశాల నాయకులు, అంతర్జాతీయ సంస్థల అధిపతులతో కీలకమైన ప్రపంచ సమస్యల గురించి, ఇంధన భద్రత సహా సాంకేతికపరిజ్ఞానం, నవకల్పనలు, ప్రత్యేకించి ఏఐఎనర్జీ నెక్సస్, క్వాంటమ్ సంబంధిత సమస్యలపై చర్చించనున్నట్లు ఎంఇఎ తెలిపింది.ఈ శిఖరాగ్ర సదస్సులో భాగంగా ప్రధానమంత్రి అనేక ద్వైపాక్షిక చర్చలలో పాల్గొంటారని ఎంఇఎ ప్రకటన తెలియజేసింది. ఈ జి7దేశాలలో ప్రపంచంలో అభివృద్ధిచెందిన ఆర్థికవ్యవస్థలైన కెనడా, ఫ్రాన్స్, జర్మనీ,ఇటలీ,జపాన్, అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, యూరోపియన్ యూనియన్ ప్రాతినిధ్యం వహిస్తాయి.జస్టిన్ ట్రూడో అత్యున్నత పదవినుంచి నిష్క్రమించిన తర్వాత ఆర్థికవేత్త, రాజకీయాలలో నూతనంగా ప్రవేశించిన కార్నీ మార్చిలో కెనడా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ నెల ప్రారంభంలో కార్నీ ప్రధాని నరేంద్రమోదీకి ఫోన్‌కాల్ చేసి జి7దేశాల సమావేశానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భారత్‌కెనడా సంబంధాల గురించి వారు జరుపనున్న చర్చలు ఇరుదేశాల స్నేహాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లనుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ జూన్ 12న విలేకరులకు తెలిపారు. జూన్ 18న యురోపియన్ దేశ ప్రధానమంత్రి ఆండ్రెజ్ ప్లెన్‌కోవిక్ ఆహ్వానం మేరకు క్రోయేషియా సందర్శించనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రధాని మినీస్ ప్లెన్కోవిక్ తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. ఆ తర్వాత మోదీ క్రొయేషియా అధ్యక్షుడు జొరాన్ మిలనోవిక్‌తో కూడా భేటీకానున్నారు.

# మధ్యప్రదేశ్‌లో ఎదురుకాల్పులు

### ముగ్గురు మహిళా నక్సలైట్లు సహా నలుగురు మృతి



**బాలాఘాట్ (మధ్యప్రదేశ్) :** మధ్యప్రదేశ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళలతోసహా మొత్తం నలుగురు మావోయిస్టులు మరణించారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఎక్స్ వేదికగా ఈ విషయం చెప్పారు. బాలాఘాట్‌జిల్లాలోని అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు శనివారం జరిపిన కాల్పుల్లో నక్సలైట్లు మరణించారు. వారి నుండి ఒక గ్రెనేడ్ లాంఛర్, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, రెండు 315 బోర్ రైఫిల్స్, ఇతర ఆయుధాలు, ఆయుధ సామాగ్రిని కూడా ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుండి స్వాధీనం చేసుకున్నారు. 2026 మార్చినెల నాటికి మధ్యప్రదేశ్‌లో నక్సలైట్లను పూర్తిగా నిర్మూలించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీజీ, హోంమంత్రి అమిత్ షాజీ నిర్దేశించిన లక్ష్యం సాధించడంలో ఒక ప్రధాన విజయం సాధించామని మోహన్ యాదవ్ తన పోస్టింగ్‌లో పేర్కొన్నారు. హాక్ దళాలు, జిల్లా దళాలు, సిఆర్‌పిఎఫ్ దళబూలు పచ్‌మదార్, కతేఝిరియా అడవులలో ఉమ్మడిగా గాలింపు చర్యలు చేస్తున్న సమయంలో నక్సలైట్లు ఎదురుపడినట్లు పేర్కొన్నారు. పెద్దసంఖ్యలో పోలీసు ఉన్నతాధికారులు, జవానులు ఈ గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని పేర్కొంటూ మావోయిస్టులను నిర్మూలిస్తున్నందుకుగాను పోలీసు బలగాలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ''హృదయపూర్వక అభినందనలు. ఈ విజయం సాధించిన అజేయమైన, సాహసవంతులైన సైనికులకు, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సీనియర్ పోలీసు అధికారులకు అభినందనలు'' అని ముఖ్యమంత్రి ఆ పోస్టింగ్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలాఘాట్ జోన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సంజయ్ కుమార్ పిటిఐ వార్తాసంస్థతో ఫోన్ ద్వారా మాట్లాడుతూ, కాల్పుల్లో మరణించిన నక్సలైట్లకు చెందిన పూర్తి వివరాలు తెలుసుకునే పనిలో నిమగ్నమైనట్లు చెప్పారు. ఇంకా గాలింపు కొనసాగుతోందన్నారు. జిల్లా కేంద్రం నుండి 40 కి.మీ దూరంలో రూప్‌ఝర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ప్రదేశం నుండి ఆయన ఫోన్‌ద్వారా మాట్లాడారు. బాలాఘాట్ జిల్లాలో మావోయిస్టులకు బలమైన కేంద్రంగా ఉంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లకు సరిహద్దు రాష్ట్రం.

## నీట్-2025 ఫలితాల్లో...
# శ్రీచైతన్య విద్యాసంస్థల 'విజయదుందుభి'

### ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సహా టాప్-10లోపు 5 ర్యాంక్‌లు కైవసం
### శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ అకడమిక్ డైరెక్టర్ 'సుష్మ' హర్షం



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** భారతదేశంలో అండర్ గ్రాడుయేట్ కోర్సులైన ఎంబిబిఎస్, బిడిఎస్ తదితర కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) నీట్20225 (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (అండర్‌గ్రాడ్యుయేట్)పేరుతో నిర్వహిస్తున్న ప్రవేశపరీక్షల ఫలితాలలో శ్రీచైతన్య విద్యాసంస్థలు ఆల్ ఇండియా టాప్ ర్యాంక్‌లు సాధించి విజయదుందుభి మోగించింది. శనివారం నాడు వెలువడిన నీట్ 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను తమ విద్యార్థి కవిష్ (జెఇఎన్ ఇడబ్ల్యుఎస్) దక్కించుకున్నారన్న వార్త తెలిసి శ్రీచైతన్య విద్యా సంస్థల్లో విద్యార్థులు, యాజమాన్యం అంబరాన్ని అంటే సంబరాలు జరుపుకున్నారు.అంతేకాకుండా ఆల్ ఇండియా 5వ ర్యాంక్‌ను దివ్య (ఎస్‌సి), 6వ ర్యాంక్‌ను మహమ్మద్ సమీర్ (ఒబిసి) , 8వ ర్యాంక్‌ను బి.ధీరజ్ కుమార్ (ఎస్‌టి), 10వ ర్యాంక్‌ను మాంగారి వరుణ్ (ఒబిసిఎన్‌సిఎల్) దక్కించుకున్నారని తెలిసి విద్యార్థులు, తల్లిదండ్రులు, యాజమాన్యం ఆనందడోలికల్లో మునిగితేలింది. ఆల్ ఇండియా టాప్ 10లోపు 5 ర్యాంక్‌లు కైవసం చేసుకుని శ్రీ చైతన్య విద్యాసంస్థలు విజయదుందుభిని మోగించడం ఎంతో ఆనందంగా ఉందని శ్రీ చైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ ఫలితాలు వెలువడిన అనంతరం మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. దేశంలోనే టాప్ స్థాయిలో గణతికెక్కిన అత్యున్నత ప్రతిభావంతులు, అనుభవజ్ఞులైన టీచింగ్ ఫ్యాకల్టీ అవిశ్రాంత కృషి, బోధనా సమర్థత, అనితర సాధ్యమైన ప్రోగ్రామ్స్, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్ అమలు చేయడంలో రాజీపడని శ్రీచైతన్య విద్యాసంస్థలకు ఆల్ ఇండియా టాప్ 10లోపు 5 ర్యాంక్‌లు దక్కి శిఖరాగ్రాన నిలిచేందుకు దోహదపడ్డ అంశాలని సుష్మ వివరించారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 100లోపు అత్యధిక ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే సాధించడం గర్వకారణమన్నారు. నీట్2026కు సరికొత్త ఏఐ టెక్నాలజీతో నీట్ మెడికల్ లాంగ్ టర్మ్ శిక్షణ ఇవ్వబోతున్నామని, అందువల్లే నీట్ ప్రవేశాల శిక్షణ కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు శ్రీచైతన్య విద్యాసంస్థల కోచింగ్‌నే ఎంచుకుంటున్నారని శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధనలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని సుష్మ అభినందించారు. అనంతరం ఆల్ ఇండియా టాప్ ర్యాంకర్లను ఆమె పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు.

## శ్రీనుబాబును కలిసిన బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి

ప్రజాపక్షం/కాళేశ్వరం: రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు టిపిసిసి నూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేంగాని అశోక్ హైదరాబాద్ లో దుద్దిల్ల శ్రీనుబాబును మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మంథని నియోజకవర్గంలో దుద్దిల్ల శ్రీను బాబు కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శ్రీనుబాబును తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన మంత్రి సురేఖ

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ దేశాయిపేటకు చెందిన కొత్త రాకేశ్ కుమార్తె హన్విత పటేల్ ప్రిమేచ్యూర్ సంబంధిత సమస్యలతో పుట్టిన నేపథ్యంలో ఆసుపత్రి ఖర్చులు పెద్ద ఎత్తున కాగా సిఎంఆర్ఎఫ్ కింద రూ.1 లక్షా 20 వేల చెక్కును పాప తల్లిదండ్రులకు అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబీకులు శనివారం మంత్రి కొండా సురేఖను కలిసి కృతజ్ఞతలు తెలుపగా... ఆ చిన్నారిని మంత్రి కొండా సురేఖ దీవించడం జరిగింది. భవిష్యత్‌లో ఎటువం టి ఆరోగ్య సమస్య ఉన్నా తనను సంప్రదించాలని భరోసానివ్వడం జరిగింది.



## ఆస్తి కోసం సవతి తల్లి హత్య

### వివరాలు వెల్లడించిన హన్మకొండ ఎసిపి నర్సింహారావు



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : ఆస్తి కోసం పక్కా ప్రణాళికతో ఓ వ్యక్తి సవతి తల్లిని దారుణంగా హత్య చేసిన సంఘటనలో నిందితున్ని కాకతీయ యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేసినట్లు హన్మకొండ ఎసిపి పి. నర్సింహారావు శనివారం కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో సిఐ సుంకరి రవికుమార్ ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఎసిపి కేసు వివరాలు తెలుపుతూ.. గ్రేటర్ వరంగల్ పరిధి 2వ డివిజన్‌లోని పెగడపల్లి గ్రామస్థుడు చల్ల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి ఎల్లారెడ్డి తన రెండో భార్య మృతురాలు చల్ల సరోజన పెగడపల్లి గ్రామంలో తన మొదటి భార్య కుమారుడు చల్లా భూపాల్‌రెడ్డి అనే వ్యక్తి గొడ్డలితో నరికి చంపాడని దరఖాస్తు ఇచ్చారు. దీంతో కెయుసి పోలీస్‌స్టేషన్ సిఐ సుంకరి రవికుమార్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేసి నేరస్థున్ని 24 గంటల్లో పట్టుకున్నారు. నేరస్థుడు చల్ల భూపాల్ రెడ్డి విచారణలో తన తల్లి వనమ్మ చనిపోయిన తరువాత తన తండ్రి చల్ల శ్రీనివాస్‌రెడ్డి సరోజనను రెండో వివాహం చేసుకున్నాడని, వీరికి ఇద్దరు ఆడ పిల్లలు పుట్టిన తరువాత నేరస్థుడికి తన చిన్నతనం నుంచే సరిగా చూడలేదని తన ఇద్దరు ఆడపిల్లలు, అల్లుళ్లకు తనకు తెలియకుండా 3.5 ఎకరాల భూమిని పట్టా చేయడంతో నాటి నుంచి గొడవలు జరుగుతున్నాయి. గత 10 రోజుల క్రితం శ్రీనివాస్‌రెడ్డి కాలు విరిగి వ్యవసాయం చేయలేని పరిస్థితిలో ఉండటంతో తన తండ్రికి చెందిన 2.5 ఎకరాల భూమిని కౌలుకు చేస్తానంటే మృతురాలు సరోజన వద్దు అని తన అల్లుళ్ల చేస్తారని గొడవ చేయడంతో మృతురాలికి నిందితుడికి మధ్య గొడవ జరిగింది. అదే రోజు రాత్రి పక్కా ప్లాన్‌తో ఈనెల 11న రాత్రి మృతురాలు బయటకు వెళ్లి ఇంటికి వస్తుండగా ఇంటి గేటు లోపలికి రావడంతో కాపు కాసిన నేరస్థుడు గొడ్డలితో మృతురాలి తలపై, ఇతర చోట్ల నరికి చంపినట్లు విచారణలో తెలిపాడు. నేరస్థుడిని 13న సాయంత్రం పట్టుకొని అతని నుంచి గొడ్డలిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కేసును 24 గంటల్లోనే ఛేధించి నేరస్థున్ని పట్టుకున్న కెయుసి సిఐ సుంకరి రవికుమార్, ఎస్ఐలు రవీందర్, శ్రీకాంత్, పోలీసు సిబ్బందిని ఎసిపి ప్రత్యేకంగా అభినందించి శిక్ష పడే విధంగా అన్ని రకాల సాక్షాదారాలు సమీకరించి ఛార్జ్ షీట్ చేయాల్సిందిగా ఆదేశించారు.

## నీట్ ఫలితాలలో 'శివాని' ప్రతిభ




ప్రజాపక్షం/హసన్‌పర్తి : ప్రతిభావంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం అందరికి సా ధ్యమే. కానీ సాధారణ విద్యార్థుల ను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం శివానికే సాధ్యం. శనివారం ప్రకటించిన నీట్2025 ఫలితాలలో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మో గించారు. ఉత్తమ మార్కులు సా ధించినవారిలో మాదురి ముకేష్ 495/720, ఆడెపు మనోజ్ 451/720, ఇటికాల కార్తీక్ 443/720, అరికిల్ల నిస్సీ 438/720 ఉన్నట్లు కళాశాల కరస్పాండెంట్ టి. స్వామి తెలిపా రు. గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తూ శనివారం ప్రకటించిన నీట్2025 ఫలితాలలో టాప్ మా ర్కులు సాధించిన శివాని విద్యార్థిని విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ టి. స్వామి, ప్రిన్సిపల్స్ జి. సురేందర్ రెడ్డి,వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టి. రాజు, ఎన్. రమేష్, ఎ. మురళీధర్, వి. సురేష్, ఎస్. సంతోష్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థుల తల్లితండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మోషన్ కాలేజీ ప్రభంజనం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : శనివారం విడుదల చేసిన నీట్ 2025 ఫలితాలలో హన్మకొండలోని రాజస్థాన్ కోటాకు సంబంధించిన మోషన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. మోషన్ కాలేజీ విద్యార్థులు గంద్ర షణ్ముఖశ్రీ 450 మార్కులు (250410008273), గుప్తా మెహవీన్ 429 మార్కులు (250411780311), బండి రేణుక 408 మార్కులు (250410147871) సాధించినట్లు తెలిపారు. వీరే కాకుండా ఇంకా చాలా మంది విద్యార్థులు మెడిసిన్ సీట్లు సాధించనున్నట్లు తెలిపారు. వరంగల్ నగరంలో స్థాపించిన మొదటి బ్యాచ్‌లోనే అనేక మంది విద్యార్థులను డాక్టర్‌గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. రాజస్థాన్ కోటా హెడ్ ఆఫీస్ నుండి వచ్చిన సీనియర్ అధ్యాపకులు, అక్కడి నుండి వచ్చిన ప్రణాళిక ఆధారంగానే నీట్ లో అత్యుత్తమ మార్కులు సాధించినట్లు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపకులకు, మాకు సహకరించిన తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ కుమార్, బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనూప్ కుమార్, ప్రదీప్ కుమార్ పాఠక్, సురేందర్ సాహి, కాలేజీ సిబ్బంది సరోత్తం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, లడేగే రమేష్, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, శనిగరపు సుమన్, మండల రాజు, శశిధర్, అరుణ, శిల్ప, మౌనిక, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## షైన్ విద్యార్థుల విజయకేతనం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : నీట్ 2025 ఎంట్రన్స్ ఫలితాలలో షైన్ జూనియర్ కళాశాల విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు సాధించినట్లు షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం విడుదలైన నీట్ ఎంట్రెన్స్ ఫలితాలను పురస్కరించుకొని హనుమకొండలోని షైన్ కళాశాలలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్లు మూ గుల రమ, ముగుల రమేశ్ యాదవ్‌లతో కలిసి అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మూగుల కుమార్ యాదవ్ మాట్లాడుతూ, షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి నీట్, జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్‌లో అత్యుత్తమ శిక్షణను అందిస్తున్నామన్నారు. జాతీయస్థాయిలో జి. కీర్తన 498, కె. సహస్ర 497 మార్కులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే డి. ఇందు 437, టి. వెంకటశివాని427,మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు 15మంది విద్యార్థులు 300 మార్కులకుపైగా సాధించి విజయభేరి మోగించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కుమార్‌యాదవ్ యాజమాన్యం అభినందించారు. షైన్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్షర చిట్ ఫండ్స్ మోసంపై బాధితుల ఆందోళన



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : హనుమకొండ బాలసముద్రం ప్రాంతంలోని ప్రముఖ ప్రైవేట్ చిట్స్ సంస్థ అక్షర చిట్స్‌పై మోసపూరిత ఆరోపణలతో శనివారం ఉదయం బాధితులు ధర్నా చేయడం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. చిట్టీల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసుకుని ఆ తర్వాత డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తున్న యాజమాన్యం తీరుపై బాధితులు తీవ్ర ఆగ్రహంతో ఆందోళనకు దిగారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. సంస్థ మొదట్లో బాగా నడుపుతూ ప్రజల్లో నమ్మకాన్ని పెంచిందని, నెలల తరబడి చిట్టీలు వేయించుకున్నప్పటికీ చివరికి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్కరికి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల దాకా డబ్బులు రావాల్సి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మాకు న్యాయం కావాలి, మా డబ్బులు ఇవ్వాలని, అక్షర చిట్స్ యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాలి అంటూ నినాదాలు చేస్తూ బాధితులు సంస్థ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఇప్పటికే పోలీసులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. బాధితుల్లో పెద్దలు, మహిళలు, ఉద్యోగులు, చిన్న వ్యాపారస్తులు ఎక్కువగా ఉన్నారు. ఆందోళన తీవ్రంగా మారుతుండటంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేసేందుకు యత్నించారు. అయితే బాధితులు వారిని నిలదీయడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. మేము నష్ట పోయిన డబ్బులకు న్యాయం అడుగుతున్నాం, మీరు మాత్రం మమ్మల్నే ప్రశ్నిస్తున్నారు అంటూ బాధితులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితుల అనుమానాలు నిజం అవుతున్నట్లుగానే కార్యాలయం మూతపడిన పరిస్థితిలో పలుమార్లు యాజమాన్యాన్ని సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందన లేదని వారు చెబుతున్నారు.

**పౌర సంఘాలు, నాయకుల సంఘీభావం:** ఈ ఘటనపై స్పందించిన కొంతమంది పౌర సంఘాలు,సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు బాధితులకు మద్దతుగా నిలిచారు. తక్షణం విచారణ ప్రారంభించి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రమాణాలు లేని ప్రైవేట్ చిట్స్ సంస్థల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సరైన ఆధారాలు లేకుండా డబ్బులు పెట్టే ముందు చట్టబద్ధంగా నమోదు అయిన సంస్థలనే ఆశ్రయించాలని పలువురు నాయకులు ప్రజలను హెచ్చరించారు.

## ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి 200రోజులు పనులు కల్పించాలి

### బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు




ప్రజాపక్షం/హనుమకొండ : కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల 50 వేల కోట్ల రూపాయలు కేటాయించి 30 కోట్లకు పైగా ఉన్న ఉపాధి కార్మికులకు సంవత్సరంలో 200 రోజులు పనులు కల్పించి రోజుకు 700 రూపాయలు కూలి ఇవ్వాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని కార్యాలయంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశానికి అధ్యక్షులు మునిగాల భిక్షపతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు నిధులలో కోత పెడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల పొట్ట కొడుతున్నదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి,సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేశ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మ ణ్, ఏదునూరి వెంకట్రాజం,బొట్టు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం.. ప్రాణదానంతో సమానం

### టియుడబ్ల్యుజె (ఐజెయు) అధ్యక్ష కార్యదర్శులు సతీష్, శ్యామ్



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :ప్రమాదాలు జరిగి రక్తం సకాలంలో అందక అనేకమంది మరణిస్తున్నారని, మనం చేసే ఈ రక్తదానం ఇంకొకరికి ప్రాణదానం చేసిన దానితో సమానం అని టియుడబ్ల్యుజె ఐజెయు అధ్యక్ష కార్యదర్శులు ఖ్యాతం సతీష్, శామంతుల శ్యామ్, ఐటి మాస్టర్ శంకర్‌లు అన్నారు. శనివారం ప్ర పంచ రక్త దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐటి మాస్టర్ యజమాన్యం, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజెయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐటి మాస్ట ర్ క్యాంపస్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న ఐటి మాస్టర్ శంకర్, జర్నలిస్ట్ క్యాతం సతీష్ కుమార్, శ్యామ్‌లు మాట్లాడుతూ, మన ప్రాంతాలలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి సకాలంలో బ్లడ్ అందక ఎంతోమంది చనిపోయారని మనం నిర్వహించే రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. 2008 నుండి ఐటీ మాస్టర్ కంప్యూటర్ యజమాన్యం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఎంజిఎంఎంలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ప్రజలకు చికిత్స నిమిత్తం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుందని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ఐటీ మాస్టర్ నిర్వాహకులు శంకర్, టియుడబ్ల్యుజజె ఐజెయు జిల్లా కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జర్నలిస్టులతో పాటు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు ప్రతిబింబించేలా సిపిఐ పట్టణ మహాసభలు

### హాజరుకానున్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ పేద ప్రజల పక్షాన ఎన్నో ఉద్యమాలు చేస్తూ 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర అనుభవంతో సిపిఐ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతుంది. దేశంలో ఎన్నో పార్టీలు ఏర్పడిన కొన్ని మాత్రమే ప్రజా సమస్యలపై పోరాడుతాయి నిలబడతాయి. నిత్యం ప్రజా సమస్యల మీద ప్రజల పక్షాన పోరాడే ఎర్రజెండా పార్టీ సిపిఐ కమ్యూనిస్టు పార్టీ అని చెప్పక తప్పదు. అందులో భాగంగా భూపాలపల్లి పట్టణంలో సిపిఐ 18వ మహాసభలను అత్యంత వైభవంగా నిర్వహణకు సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీ సింగరేణి ఫంక్షన్ హాల్లో ఈ 18వ మహాసభలకు వేదిక కానుంది. సుమారు 250 మంది డెలిగేట్స్‌తో భూపాలపల్లి పట్టణంలో ఉన్న అనేక సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించడం జరుగుతుంది. ప్రజా సమస్యలను ప్రతిబింబించే వేదికగా ఈ పట్టణ మహాసభలు జరగనున్నాయి. ఈ మహాసభలను పురస్కరించుకొని 30 వార్డులలో శాఖ సమావేశాలు ఏర్పాటు చేసి 30 వార్డుల శాఖలను ఏర్పాటు చేశారు.

**మహాసభలకు హాజరుకానున్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు**

నేడు భూపాలపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహించే సిపిఐ 18వ పట్టణ మహాసభలకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు హాజరుకానున్నారు. 250 మంది డెలిగేట్స్ రెడ్ కోడ్ డ్రెస్ తో పాల్గొననున్నారు. ఈ 18వ పట్టణ మహాసభల సందర్భంగా అరుణ పతాకాలు జెండాలు వాల్పోస్టర్లతో ప్రధాన కూడల్లో పట్టణం భూపాలపల్లి ఎరుపు మయంగా మారింది.

**మహాసభల పోస్టర్ ఆవిష్కరణ**

సిపిఐ 18వ పట్టణ మహాసభలను పురస్కరించుకొని 30 వార్డులలో సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శాఖ సమావేశాలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎల్బీనగర్ శాఖ కమిటీ సమావేశం ఏర్పా టు చేసుకొని 18వ పట్టణ మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆవిష్కరించడం ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్, సిపిఐ నాయకులు గురిజేపెల్లి సుధాకర్ రెడ్డి మాతంగి రామచందర్, రాయమల్లు, కత్తెర శాల, పత్తి వేణుగోపాల్ సంపత్ పాల్గొన్నారు.

## విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమం



ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి: చేగువేరా స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు ఉద్యమించాలని ఎఐఎస్ఎఫ్ కార్యదర్శి శరత్ పిలుపునిచ్చారు. శనివారం తమ్మెర భవన్ ఎఐఎస్ఎఫ్ కార్యాలయంలో చేగువేరా జయంతి పురస్కరించుకోని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారీయా పట్టణం, అర్జెంటీనా దేశంలో మధ్యతరగతి కుటుంబంలో 1928 జూన్ 14న జన్మించాడని, చేగువేరా తల్లిదండ్రులు చేగువేరాను లౌకిక భావాలు, స్వతంత్ర ఆలోచనలు కలిగినా వ్యక్తిగా చూడాలని వారు భావించేవారని, ఆ దిశగా జీవితం సాగడానికి వారు అన్ని ఏర్పాట్లు చేస్తూ ఉండేవారని, పాఠశాల విద్యాభ్యాసం నుంచి ఆయన సమస్యల మీద దృష్టి పెట్టి పరిష్కార దిశగా ప్రయాణం చేసేవాడన్నారు. లాటిన్ అమెరికా దేశాల్లో ప్రజల విలువలను, ఆకాంక్షలను, సామాజిక, చారిత్రక పరిస్థితులను కూడా పరిశీలించాడు. ఒకరి కాలికింద బానిసలా బతికే బదులు, లేచి నిలబడి ప్రాణం వదిలి పెట్టడం మేలు అని చెప్పి బానిసల విముక్తి పోరాట యోధుడు చేగువేరా అన్నారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. శివ కుమార్, కుమార్, అభిరామ్, రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పొన్నాలతో సాహితీవేత్తల సమావేశం





ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : మాజీ మంత్రి పొన్నాల లక్ష్మ య్యతో పలువురు సాహితీవేత్తలు సమావేశమయ్యారు. పొన్నాల స్వగృహంలో వరంగల్‌లో ఉన్న పలువురు సాహితీవేత్తలను పొన్నాల ఆహ్వానించి సాహిత్య, కళాతీరు తెన్నుల వైభవాలపై చర్చించారు. ఈ సందర్భంగా సాహితి, కళారంగానికి తోడ్పాటు అందిస్తానని, సాహిత్యంపై ఉన్న తన అభిరుచిని పలువురు సాహిత్య వేత్తలకు పొన్నాల తెలిపారు. సాహిత్యానికి ప్రోత్సాహంగా ఏదైనా చేయాలని తన మనసులోని భావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సాహితీవేత్తలు తమ తమ అభిప్రాయాలు పొన్నాల లక్ష్మ య్యతో పంచుకున్నారు. విధి విధానాల గురించి చర్చించి సాహిత్య కార్యక్రమాలు చేపడతామన్నారు. సాహిత్య వేత్తలు డాక్టర్ బన్న ఐలయ్య, పొట్లపల్లి శ్రీనివాసరావు, గన్నమరాజు గిరిజ మనోహర్ బాబు,పి చంద్, సీనియర్ కవి వీఆర్‌విద్యార్థి, మంతెనశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎటిఎం కార్డులు మార్చి డబ్బులు దొంగిలించే వ్యక్తి అరెస్ట్



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: ఎటిఎం కార్డులు మార్చి అమాయకుల నుండి డబ్బులు దండుకుంటున్న ఇడుముల కోటేశ్వర్‌రావు అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జనగామ ఎసిపి పండరి చేతన్ నితిన్, సిఐ దామోదర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా ఇడుముల గ్రామానికి చెందిన కోటేశ్వర్‌రావు అనే వ్యక్తి ఎటిఎం సెంటర్ల వద్ద అదమరిచి ఇతరుల కార్డులను దొంగిలించి డబ్బులు డ్రా చేసేవాడన్నారు. ఎవరైనా ఎటిఎంలో డబ్బులు డ్రా చేయడం తెలియక తచ్చాడుతున్న క్రమంలో ఈయన ఏం కావాలని అడిగి సహాయం చేస్తానని చెప్పి వారికి తన వద్ద ఉన్న ఎటిఎం కార్డు ఇచ్చి వారి ఎటిఎం కార్డు నుండి డబ్బులు డ్రా చేసేవాడన్నారు. జనగామ, కరీంనగర్, భద్రాచలం, కొత్తగూడం తదితర జిల్లాల్లో ఇలాంటి దొంగతనాలే చేసి పలు మార్లు జైలుకు వెళ్లాడన్నారు. జనగామలో ఒకరి నుండి ఫిర్యాదు రావడంతో ఎస్ఐ భరత్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టాలమన్నారు. నిందితుడిని వలపన్ని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఎవరైనా ఇలాంటి మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎటిఎం వద్దకు తమకు తెలిసిన వారిని తీసుకెళ్లాలని, తమకు సంబంధం లేని వ్యక్తులకు కార్డులు ఇచ్చి మోసపోవద్దు అన్నారు. కాగా సిఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐ భరత్‌కుమార్‌తో పాటు పలువురు కానిస్టేబుల్స్‌ను ఎసిపి అభినందించారు.

## రక్తదాతలందరూ ప్రాణదాతలే :కలెక్టర్ సత్య శారద



ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి : రక్తదాతలందరూ ప్రాణదాతలని, ఇది సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా శనివారం వరంగల్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేది అన్ని దానాల కంటే గొప్ప దానం అని అన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినప్పుడే ఆపద సమయంలో ఉపయోగపడుతుందని, రక్తం ఏ సమయంలో ఎప్పుడు అవసరం అవుతుందో ఎవరికి తెలియదన్నారు. ప్రమాదాల బారిన పడిన సమయంలో, రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఇలా రకరకాల సమయాల్లో రక్తం అవసరమవుతుందని, ఐఎంఎ, స్వచ్ఛంద సంస్థలు రక్తదానాల శిబిరాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. ఆపదలో ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయని, జిల్లాలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు రక్తదానం శిబిరాలు నిర్వహించటం అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం ఉంటే స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తారని అన్నారు. రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్త దానం చేసిన 52 మంది డాక్టర్లు, మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు కలెక్టర్ సర్టిఫికెట్లు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ నాగార్జున రెడ్డి, జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజిత్ మహమ్మద్, ట్రెజరర్ డాక్టర్ శిరీష్, ఎంజిఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్, యువ నేతాజీ ఫౌండేషన్ ప్రతినిధులు అరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ప్రజాపక్షం/కాజీపేట : అందరికీ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం 47వ డివిజన్ పరిధిలోని బాపూజీనగర్, బోడగుట్ట ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, అధికారికంగా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, పక్కా ఇంటితో ఓ బీదవాడి జీవితం మారుతుందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. చిరకాలంగా ఆశతో ఎదురుచూస్తున్న వసతి కల నెరవేరే రోజు ఇది అని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదల కలల రాజధాని 'ఇందిరమ్మ రాజ్యం' పునరుజ్జీవించిందని" ఆయన భావోద్వేగంగా తెలిపారు. అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని, దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరినీ పరిశీలించి, నిజమైన అర్హులైన వారికి ఇళ్లు అందేలా అధికార యంత్రాంగాన్ని ప్రత్యేకంగా నియమిస్తున్నాం అని తెలిపారు. నిర్మాణాలలో నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పర్యవేక్షణ కొనసాగుతుందనీ,అర్హులకే మొదట ప్రాధాన్యం ఇస్తామన్న విషయాన్ని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు జక్కుల రవీందర్ యాదవ్,సయ్యద్ విజయ శ్రీ రాజాలీ,మాజీ కార్పొరేటర్ రాంబాబు,డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్ నాయకులు మైస సిరిల్ లారెన్స్,ఇప్ప శ్రీకాంత్,దొంగల కుమార్ యాదవ్,తమ్మిడి మానస మధు,చిలువేరు విజయ భాస్కర్,గరిగే శివ,దువ్వ రాజులు,కొమురవెల్లి రమేష్,తిరుపతి శ్రీనివాస్,పోగుల శ్రీనివాస్,మాతంగి స్వామి,దార్ల రాజకుమార్,కొంకటి శరత్, కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



ప్రజాపక్షం/ తొర్రూరు : పాలకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అం డగా ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దడిగల రమేశ్ ఇటీవల మృతి చెందడంతో అదే గ్రామానికి చెందిన శీలం మల్ల య్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి తొర్రూరు పట్టణంలోని సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వెంటా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోశ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, పెద్ది ప్రవీణ్‌గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగుళ్ల లింగన్నగౌడ్, గ్రామ నాయకులు గుండాల వినయ్, మురళి, సురేష్, ప్రవీణ్, యాకేందర్ తదితరులు ఉన్నారు.



# స్థానికం

REGIONAL NEWS

కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/కొండపాక:** స్పోర్ట్స్ స్కూల్లో నాల్గొవ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య పేర్కొన్నారు.202526 విద్యాసంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్‌లలో నాలుగవ తరగతిలో అడ్మిషన్ పొందుటకు 20242025 విద్యాసంవత్సరంలో మూడొవ తరగతి పూర్తి చేసిన బాలబాలికల నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ప్రతి స్కూల్‌లో నాల్గొవ తరగతిలో బాలికలకు 20 సీట్లు, బాలురకు 20 సీట్ల చొప్పున ఉన్నట్లు తెలిపారు.దరఖాస్తుదారులు 202526 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో నాల్గొవ తరగతి చదువుతుండాలన్నారు. పుట్టిన తేది 1–09–2016 నుండి 31–08–2017 వరకు ఉండాలి. దరఖాస్తులను 15లోపు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని, 16 నుంచి ఎంపిక ఉంటుంది.

## ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు లోక్ అదాలత్

జిల్లా జడ్జి జయప్రసాద్




**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ప్రజలకు సత్వరమైన న్యాయం అందించేందుకు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి జయప్రసాద్ అన్నారు. క్షణికావేశంలో చేసిన తప్పులను,పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవటానికి లోక్ అదాలత్ సరైన వేదిక అన్నారు. ఒక సారిలోక్ అదాలత్‌లో కేసు రాజి పడితే మళ్లీ అప్పిలుకు అవకాశం లేదన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో లోక్ అదాలత్‌ను జిల్లా డిస్ట్రిక్ ఇంచార్జి జడ్జి జయప్రసాద్ ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా జడ్జి జయప్రసాద్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి కోర్టు చుట్టు తిరిగే బదులు ఒక సారి లోక్ అదాలత్‌లో కేసును రాజీ చేసుకోవాలన్నారు. న్యాయవాదులు,పోలీసులు ఇరు వర్గాలకు నచ్చచెప్పి కేసులు రాజీ కుదిర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 4274 క్రిమినల్ కేసులు, 32 సివిల్ కేసులు, మూడు మోటర్ ప్రమాద కేసుల్లో 1.29.62.000 రూపాయలు పరిహారం అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సినియర్ సివిల్ జడ్జి మిలింద్‌కాంబ్లే, జడ్జిలు సంతోష్‌కుమార్, బి, సాధన, తరుణి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీలేని నిస్వార్థ దానమే.. రక్తదానం...




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** భూమి మీద కల్తీలేని నిస్వార్థ దానమే రక్తదానమని,మనిషి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు కులం,మతం,ప్రాంతం అని చూడకుండా స్పందించే వ్యక్తే రక్తదాత అని సురభి మల్టీస్పెషాలిటీ పిఆర్‌ఓ పర్శరాములు అన్నారు. శనివారం ప్రపంచ స్వచ్ఛంద దినోత్సం సందర్భంగా సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి పరిధిలోని సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,సురభి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో బ్లడ్ సెంటర్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో 63మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన రక్తదానం చేసిన రక్తదాతలకు దన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొపెసర్‌లు డా.కర్ణాకర్,డా.శ్రీధర్,డా.ఉమా మౌనిక,డా.వెంకట రమణారెడ్డి,డా. రాజేందర్, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## బతికుండగానే స్మశానవాటికకు...



**ప్రజాపక్షం/ధర్మపురి:** తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన వ్యక్తికి చికిత్స అందించిన వైద్యులు లాభంలేదని చెప్పడంతో ఇంటికి తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు కిరాయి ఇంటి యజమాని అభ్యతరం చెప్పగా కొనఊపిరి తోనున్న ఆ వ్యక్తిని శ్మశాన వాటికకు తరలించిన విషాదఘటన జగిత్యాల జిల్లా ధర్మపురిలో చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన రంగు గోపి (45) బతుకుదెరువు కోసం కొన్నేళ్ళు బొంబాయి వెళ్లి 7 ఏళ్లక్రితం ధర్మపురి కి తిరిగివచ్చాడు. ఇద్దరు చెల్లెల్లతో కలిసి స్థానికంగా ఓ బండిపై టిఫిన్ సెంటర్ నడుపుతూ జీవనోపాధి పొందుతున్నాడు. కాగా గత కొంత కాలం క్రితం అనారోగ్యానికి గురైన గోపి చికిత్సకై పలు ఆసుపత్రులను తిరిగి చివరికి నిమ్స్ ఆసుపత్రిలో చేరాడు. మెదడులో నీరుచేరడం, మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ తో బతికే అవకాశం లేదని వైద్యులు తెలపడంతో శుక్రవారం ధర్మపురి కి తీసుకువచ్చారు. ఇంటి యజమాని అభ్యతరం చెప్పగా గోదావరి నది ఒడ్డున ఉన్న స్మశానవాటికలో రోజంతా ఉంచారు. చివరిశ్వాసపై ఉన్న గోపి పరిస్థితి తెలుసుకున్న మున్నూరు కాపు నేతలు సంఘ భవనంలో ఆశ్రయం కల్పించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్థానిక నాయకుల ద్వారా రూ.10 వేలు అందించి ఆ కుటుంబానికి అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా సూచించారు. బీజేపీ నాయకులు దామెర రాం సుధాకర్ తనవంతుగా రూ.పదిన్నర వేలు అందజేశారు. విధి లేని పరిస్థితిలో చావు కోసం ఎదురుచూస్తూ స్మశానవాటికకు తరలించిన ఆ కుటుంబ సభ్యుల ధీనస్థితి ని చూసి స్థానికులు కంటతడిపెడుతున్నారు.

## విద్యుత్ షాక్‌తో జూనియర్ లైన్‌మన్ మృతి‘‘



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రోజు వారి లాగే విధులకు హాజరైన విద్యుత్ శాఖలో పనిచేస్తున్న జూనియర్ లైన్మెన్ రాజేశ్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన సంఘటన వాల్గొండా గ్రామంలో శనివారం జరిగింది. ప్రజలతో మమేకంగా ఉండే జూనియర్ లైన్మెన్ తన వృత్తిలో భాగంగా గ్రామ శివారులోని ఓ వ్యవసాయ తోటలో స్తంభమెక్కి విద్యుత్ వైర్లు సరి చేస్తున్న క్రమంలో, గుర్తు తెలియని దుండగులు విద్యుత్ సరఫరా చేసే కంట్రోల్ స్విచ్ ఆన్ చేయడంతో, ఒక్కసారిగా షాక్ తగిలి స్థంభం పై నుండి పడడంతో కింద ఉన్న బండరాయి నుదుటన తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానిక రైతులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని అసలు ప్రమాదం ఎలా జరిగింది విద్యుత్ సరఫరా నిలిపివేసి విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ లైన్మెన్ రాజేష్ మృతిపై కేసు నమోదు చేసుకొని పోలీసులు ఆరా తీస్తున్నారు. అందరితో కలిసిమెలిసి ఉండే రాజేష్ మరణం గ్రామస్తులతో పాటు కుటుంబీకులను కలిసివేసింది. మరణ వార్త విన్న భార్య సంఘటన స్థలంలో రోదించిన తీరు అక్కడున్న వారిని కన్నీటి పర్యంతం చేసింది. ఉదయం ఏడు గంటల ప్రాంతంలో విద్యుత్ సరాఫరాలో అంతరాయం కలుగుతుందని గ్రామస్తులు సహకరించాలని గ్రామం కు చెందిన వాట్సప్ గ్రూపులో మృతుడు రాజేశం ముందుగానే సమాచారం ఇవ్వడం విశేషం.

# పేదల సొంత ఇంటి కల సాకారం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/ధర్మపురి :** రాష్ట్రంలోని నిరుపేదల చిరకాల వాంఛ అయిన సొంత ఇంటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో శనివారం మున్సిపల్ తోపాటు మండలానికి చెందిన 699 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతీ నిరుపేద కుటుంబానికి సొంత గూడు ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రతీ మండలంలో ఒక్కో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఇళ్ల నిర్మాణం ప్రారంభించినట్లు పేర్కొన్నారు. నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం చేపట్టాలన్నారు. అధికారులు పర్యవేక్షించి ఎప్పటికప్పుడు నగదును లబ్దిదారుడి ఖాతాలో జమచేస్తారని తెలిపారు. అనంతరం లబ్దిదారులైన ధర్మపురి పట్టణంలోని శ్యాంరావు కుమార్,ధమ్మన్నపేట గ్రామానికి చెందిన జక్కు రమేష్‌ల ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, ఇంచార్జి తహసీల్దార్ సుమన్, ఎంపిడిఓ రవీందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ నాయకులు ఎస్.దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**నృసింహ ఆలయంలో మంత్రి పూజలు**

ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేదపండితులు మంత్రికి ఘనంగా ఆశీర్వచనం అందించి శ్రీ స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదం ఇచ్చి సన్మానించారు. అనంతరం అనుబంధ ఆలయం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సంకష్టహర చతుర్థి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజాకార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు.

## సిఎంతో శ్రీనుబాబు భేటీ

పిసిసిలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ దుద్దిళ్ల శ్రీనుబాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో భేటీ అయ్యారు. పిసిసి జనరల్ సెక్రటరీగా నియమించినందుకు సీఎంకు పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి పిసీసీ లో చోటు కల్పించారని, పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు.



## రిటైర్మెంట్ వృత్తికే కానీ వ్యక్తిత్వానికి కాదు...

అడిషనల్ ఎస్‌పి భీమ్‌రావు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** ఉద్యోగులకు పదవీవిరమణ తప్పదని, రిటైర్మెంట్ పదవికే కానీ వ్యక్తిత్వానికి కాదని అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు అన్నారు. పోలీస్ శాఖలో హోంగార్డ్‌గా 33 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామస్వామిని శనివారం జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భీమ్‌రావు మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందాలని అప్పుడే గుర్తింపు లభిస్తుందన్నారు. సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవవీరమణ చేసినప్పటికి మీ సేవలను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తానను సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌ఫెక్టార్ సైదులు, ఆర్ఎస్సై సుమన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చేగువేరా స్ఫూర్తితో సమస్యలపై ఉధ్యమం

ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** సామ్రాజ్యవాదుల గుండెలో దడ పుట్టించిన విప్లవ దృవతార చేరువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులపై ఉద్యమించాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బామండ్లపల్లి యుగంధర్ లు పిలుపునిచ్చారు. శనివారం ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో చేగువేరా 97వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. చేగువేరా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మణికంఠరెడ్డి, యుగేంధర్‌లు మాట్లాడుతూ 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా వైద్య, ఇంజనీరింగ్ విద్యలను అభ్యసించి ఆనాటి కాలంలో లాటిన అమెరికా సామ్రాజ్యవాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుడన్నారు. క్యూబా స్వాతంత్ర ఉద్యమంలో కాస్ట్రోతో పాల్గొని ఆ దేశానికి స్వాతంత్రం రావడంలో ముఖ్యపాత్ర పోషించి ఆ దేశానికి మంత్రి అయ్యారన్నారు. బొలివియా దేశ స్వాతంత్రం కోసం క్యూబాలో మంత్రి పదవిని త్యాగం చేసి బొలివియా దేశం కోసం అమెరికా సామ్రాజ్యంపై అసమాన పోరాటం చేశారని కొనియాడారు. చేగువేరా పోరాట పటిమకు భయపడిన అమెరికా సామ్రాజ్యవాదులు దొంగ దెబ్బతో 1967 అక్టోబర్ 9న చంపడం జరిగిందన్నారు. అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన విప్లవ వీరుడు చేగువేరా స్ఫూర్తితో విద్య వ్యతిరేక విధానాలపై , దేశంలో ఉన్న అసమానతలపై, ఆకలిలేని, పేదరికం లేని, అత్యాచారాలు లేని సమాజం కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, నాయకులు మామిడిపల్లి హేమంత్, చంచల మురళి, శ్రీనివాస్, సందీప్ రెడ్డి, కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రహ్మాత్ హుస్సేన్‌కు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/కరీంనగర్:** పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రహ్మత్ హుస్సేన్‌కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఉన్న రహ్మత్ హుస్సేన్‌కు పిసిసిలో చోటు దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానని, భవిష్యత్తులో ఇంకా పార్టీ కోసం పనిచేసిన వారందరికీ పదవులు రావాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎండి తాజ్, శ్రావణ్ నాయక్, మిరాజ్, సుదర్శన్, కీర్తి కుమార్, అమీర్, ఇమ్రాన్, సంతోష్ కుమార్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యతను ప్రజలకు అందించటమే లక్ష్యం

నూతన కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను జిల్లాలోని ప్రజలకు సమర్థవంతంగా అందించటమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని సిద్దిపేట జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.హైమావతి తెలిపారు. శనివారం ఐడిఓసిలోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో హైమావతి జిల్లా కలెక్టర్‌గా వేద పండితుల ఆశీర్వాదం తీసుకొని బాధ్యతలు స్వీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, అబ్దుల్ హమీద్‌లు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హైమవతి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలే తన ప్రాధాన్యత కార్యక్రమాలన్నారు. ఆనంతరం మినికాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల జిల్లా అధికారులను పరిచయం చేసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలే జిల్లా ప్రజలకు అందించటమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈసందర్భంగా సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీఓలు సదానందం, చంద్రకళ, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది నూతన కలెక్టర్ హైమవతిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

**బదిలిపై వెళ్లిన కలెక్టర్ మనుచౌదరిని కలిసిన నూతన కలెక్టర్**

సిద్దిపేట నూతన కలెక్టర్ హైమవతి బదిలియైన కలెక్టర్ మనుచౌదరిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మెడ్జెల్ మల్కాజిగిరికి బదిలియైన కలెక్టర్ మనుచౌదరి సిద్దిపేట కలెక్టర్‌కు హైమవతి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కష్టపడిన వారికే నామినేటేడ్ పదవులు



**ప్రజాపక్షం/ సిద్దిపేటప్రతినిధి :** కష్టపడిన వారికే నరామినేటేడ్ పదవులు వరిస్తాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నేత, పిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం శనివారం సిఎం రేవంత్‌రెడ్డిని కలసి సిద్దిపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ పరిస్థితిని వివరించారు. ఆనంతరం సిఎం రేవంత్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం మాట్లాడుతూ త్వరలోనే సిద్దిపేట నియోజక వర్గంలో నామినేటేడ్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తున్న ఆరుగ్యారంటీ పథకాలు, 21 వేల కోట్ల రుణ మాఫీ, రైతుబంధును గడప,గడపకు వివరించాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్దిపేట నియోజక వర్గంలో కాం గ్రెస్ జెండా ఎగుర వేసే విధంగా కలిసి కట్టుగా పని చేయాలని సూచించినట్లు తెలిపారు. నియోజక వర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు.

## బిఆర్ఎస్ చేయలేని అభివృద్ధి ‘‘కాంగ్రెస్ చేసి చూపిస్తుంది’’:జువ్వాడి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి కూడా సామాన్య ప్రజలకు ఒరగ పెట్టింది ఏమీ లేదని, గత ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఇచ్చిన హామీలన్నిటిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగా రావు, తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని కెఎంఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి చైర్మన్ మానాల మోహన్ రెడ్డితో కలిసి నర్సింగారావు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ కార్డును సైతం జారీ చేయకుండా సామాన్యులను ఇబ్బందుల గురి చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను జారీ చేసి నిరుపేదలు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పంతో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాన్ని పంపిణీ చేస్తుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి వివరించి గెలిచి సత్తా చాటాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను త్వరగా చేపట్టాలని, ముందుగా పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ఆడబిడ్డ కానుకగా 10,016 రూపాయలను అందజేస్తానని సందర్భంగా నర్సింగా రావు మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య, మాజీ ఎంపీపీ రాజన్న, మాజీ సర్పంచ్ నల్ల బాపు రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నూతిపెల్లి రాజం, పిఏసిఎస్ డైరెక్టర్లు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్‌కు సిద్దిపేటలో ఘన స్వాగతం

- రంగధాంపల్లి అమరవీరుల స్థూపానికి నివాళ్లు అర్పించిన మంత్రి వివేక్‌వెంకటస్వామి
- మంత్రిని గజమాలతో సన్మానం చేసిన సిద్దిపేట కాంగ్రెస్ నేతలు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** ఉమ్మడి మెదక్ జిల్లా మెదక్ ఇంచార్జి మంత్రిగా నియమితులై మొట్టమొదటిసారిగా సిద్దిపేటకు విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామికి రంగధాంపల్లి అమరవీరుల స్థూపం సిద్దిపేట కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ నాయకత్వంలో కాంగ్రెస్ నేతల నుండి ఘన స్వాగతం లభించింది. మంత్రి వివేక్ వెంకటస్వామి తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. జై తెలంగాణ .. జై తెలంగాణ ని నాదాలు చేశారు. ఈసందర్భంగా నియోజక వర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసి కార్యకర్తల్లో అనునిత్యం తోడు ఉండే నాయకుడు,దళిత జాతికి వన్నె తెచ్చిన వివేక్ వెంకటస్వామిని జిల్లా ఇంచార్జి మంత్రిగా నియమించటంపై సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు వివేక్ వెంకటస్వామిని ఘనంగా గజమాలతో సన్మానించారు. అలాగే డిబిఎఫ్ నేతలు సైతం మంత్రి వెంకటస్వామిని ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు అత్తుఇమామ్, బొమ్మల యాదగిరి, సాకి ఆనంద్, బుచ్చిరెడ్డి, రియాజ్, కలీమోద్దీన్,సాంబ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో కలెక్టర్ మను చౌదరి పాత్ర మరువలేనిది

కలెక్టర్ మను చౌదరికి ఘనంగా వీడ్కోలు...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా పనిచేసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు బదిలీపై వెళ్తున్న కలెక్టర్ మనుచౌదరికి శనివారం సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య భూమికను పోషించి, జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ మను చౌదరి పాత్ర మరువలేనిదని కొనియాడారు. ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయి వరకు ప్రజలందరికీ చేరువయ్యేలా అదికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తత చేస్తూ విధులు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకుడు బొమ్మల యాదగిరి, మైనారిటీ సెల్ నాయకుడు కలీమోద్దీన్, డిసిసి మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి , నాయకులు షాబుద్దీన్, మెరుగు రాజు, వాహబ్, కవిత, సన, రజని, ఎన్ఎస్‌యుఐ నాయకులు రషీద్, అతీఫ్ తదితరులు పాల్గోన్నారు.





# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## మిగిలిన భాషా పండిత పోస్టులు అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలి




ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : మిగిలిపోయిన భాషా పండిత పోస్టులు అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని జిల్లా అధ్యక్షులు జమిలుల్ల అన్నారు. శనివారం హైదరాబాద్ నాంపల్లి హిందీ ప్రచార సభ హాల్‌లో జరిగిన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర శాఖ సర్వసభ్య సమావేశంలో జిల్లా అధ్యక్షులు జమిలుల్ల మాట్లాడుతూ జిల్లాలో మిగిలిపోయిన 670 భాష పండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలన్నారు. 1/2005 యాక్ట్ రద్దు 3:30 జిఓ పునరుద్ధరణ సంఘం ముందుకు సాగించాలని సిపిఎస్ రద్దు అనే అంశాలను వీటిని పూర్తిగా చేయాలని జిల్లా శాఖ తరపున రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లాను కోరారు. ప్రధాన కార్యదర్శి రమణాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట్యాల ప్రసాద్, కార్యదర్శి శాలి అరుణోదయ పాల్గొన్నారు.

## హెచ్‌ఆర్‌ఎ చెల్లించాలి



ప్రజాపక్షం / మందమర్రి : మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కెకె ఓసిపి ఉద్యోగులకు 9 శాతం హౌస్ రెంట్ అలవెన్స్ (హెచ్ ఆర్‌ఏ) చెల్లించకపోవడంపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇతర గనుల్లోని మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు మాదిరిగానే తమకు కూడా హెచ్‌ఆర్‌ఏ చెల్లించాలని శనివారం మందమర్రి ఏరియా కెకె ఓసిపి గని మేనేజర్ రామరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగులు మాట్లాడుతూ మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో ఉన్నా క్వార్టర్లు లేని ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ పొందలేకపోవడం నిరాశకు గురిచేస్తోందని, అదే పరిధిలోని ఇతర గనుల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 9 శాతం హెచ్‌ఆర్‌ఏ చెల్లిస్తున్నారని అన్నారు. కేవలం అధికంగా క్వార్టర్లు ఉన్నాయనే సాకుతో యాజమాన్యం కెకె ఓసిపిలో మాత్రం ఈ సౌకర్యం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇదే ప్రాంతంలో పనిచేసిన కెకె 2 గని ఉద్యోగులకు 10 శాతం హెచ్‌ఆర్‌ఏ చెల్లించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఈ చెల్లింపులు 2016 జూన్ వరకు కొనసాగినట్లు వారు తెలిపారు. కెకె ఓసిపి గని 2017లో ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఎనిమిదేళ్లుగా హెచ్‌ఆర్‌ఏ చెల్లించకపోవడం వల్ల తాము ఆర్థికంగా నష్టపోయినట్లు వాపోయారు. గత ఏడాది ఆగస్టు 2024లో మందమర్రి ఏరియా జిఎం కార్యాలయం ఎదుట 9 శాతం హెచ్‌ఆర్‌ఏ కోరుతూ ధర్నా చేసినా తమకు స్పందన రాలేదన్నారు. గని మేనేజర్ మాట్లాడుతూ మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఇతర గనులలో ఉద్యోగులకు చెల్లించిన విధంగా కెకె ఓసిపి ఉద్యోగులకు చెల్లించే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఉద్యోగులు శ్రీనివాస్, తిరుపతి, శ్రీధర్, రాజేశ్వర్ మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 876కేసులు పరిష్కారం



ప్రజాపక్షం / సిర్పూర్ (టి) : మండలంలోని కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో మొత్తం 876 కేసులను పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి అజయ్ ఉల్లాం తెలిపారు. ప్రజలకు సత్వర, సులభ న్యాయం అందించాలనే లక్ష్యంతో లోక్ అదాలత్‌లను నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించామన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి లోక్ అదాలత్‌లను నిర్వహించి ప్రజలకు న్యాయసేవలను మరింత చేరువ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ మరమ్మతు పనులు పరిశీలన



ప్రజాపక్షం /బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా డ్రైనేజీ పూడుకుపోయి ఉండడం వల్ల వర్షాకాలంలో వర్షపు నీరు రోడ్లపై ప్రవహించడంతో శాశ్వత పరిస్కారం కోసం డ్రైనేజీ కల్వర్టు మరమ్మత్తు పనులను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్తను శాశ్వత పరిష్కారం కోసం పనులు చేయించడం జరుగుతుందని, వర్షపు నీటి వల్ల డ్రైనేజీ సమస్య తలెత్తడంతో స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు పనులను చేయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మునిసిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్, మునిసిపల్ మేనేజర్ మల్లికార్జున్, నాయకులు ఎజాస్, అమీర్ చావుస్, మునిసిపల్ వార్షిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన పోలీసు కమిషనర్



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి.సాయి చైతన్య కలిసి పూలమొక్క అందజేశారు. జిల్లా కలెక్టర్ పోలీసు కమిషనర్‌ని స్వాగతిస్తు అభినందించారు.

## రెండు బైక్‌లు ఢీ..ముగ్గురికి గాయాలు



ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం బాపు నగర్ గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బోధన్ నిజామాబాద్ ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన హన్మండ్లు తన కూతురుతో కలిసి బైక్ పై బోధన్ నుంచి సారంగపూర్ వైపు వెళ్తున్నారు. అదే సమయంలో నర్సింగ్ పల్లికి చెందిన కిష్టయ్య అనే చిరు వ్యాపారి టీవీఎస్ ఛాంప్‌పై గ్రామంలోని వీధుల్లోకి వెళ్తున్నారు. బాపు నగర్ వద్ద ఈ రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ముగ్గురు కిందపడి తీవ్రంగా గా యపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు వివరాలు సేకరించారు.

## వ్యవసాయరంగం మరింత బలోపేతం

ప్రజాపక్షం/ఎడపల్లి: తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా మరో ముందడుగు పడిందని ఏవో సిద్దిరామేశ్వర్ అన్నారు. ఈ నెల 16న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని జిల్లాలోని మొత్తం 46 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలను లాంఛనంగా ప్రారంభించనున్నారని ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశబూల మేరకు నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి రైతు వేదికతో పాటు జాన్కంపేట్ రైతు వేదికలలో పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, రైతులు హాజరు కావాలని ఎడపల్లి ఏవో సిద్ది రామేశ్వర్ విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులు తమ పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డులను వెంట తీసుకొచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. అంతేగాకుండా కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులకు రైతు భరోసా అప్లికేషన్లు కూడా అందించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం రైతులందరికీ ఆధునిక సాంకేతిక సేవలను చేరువ చేయడంలో, అలాగే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో...
# కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తెద్దాం

### ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

ప్రజాపక్షం/గజ్వేల్: ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్వ వైభవం తేద్దామని ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిపేర్కొన్నారు.మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో పాటు ఇంచార్జి మంత్రిగా వివేక్ తొలిసారి గజ్వేల్ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా రిమ్మనగూడ శివారులో డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మంత్రి వివేక్ వెంకటస్వామి, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంక్షారెడ్డిలను పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న చారిత్రాత్మక పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. బిఆర్ఎస్,బిజెపిల చీకటి ఒప్పందాలను బహిర్గతం చేద్దామని, అలాగే ఉమ్మడి మెదక్ జిల్లాలో బలంగా ఉన్న ఆ పార్టీలను ఎదుర్కొనేందుకు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత గౌరవం దక్కుతుందని, వారికి స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పోస్టుల భర్తీలో అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, గజ్వేల్, కొండపాక, వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, మాజీ ఎంపీపీలు నిమ్మ రంగారెడ్డి, సయ్యద్ సలీం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవీందర్ గుప్త, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, లింగారావు, కనకయ్య గౌడ్, నేతలు లక్ష్మారెడ్డి, సమీర్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, గణేష్ యాదవ్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, కరుణాకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, సుఖేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నాన్న ఆశయ సాధనే లక్ష్యం..



చెన్నూరు : తన తండ్రి ఆశయ సాధనే లక్ష్యంగా నియోజకవర్గంలోని అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం చెన్నూరు నియోజకవర్గానికి మొదటి సారిగా విచ్చేసిన ఆయనకు ఇందారం క్రాస్ రోడ్డు సమీపంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీ జరిగింది. పట్టణ కేంద్రంలో సభలో మంత్రి వివేక్ మాట్లాడారు. నియోజకవర్గంలో ఇకపై ఎలాంటి అక్రమ వ్యాపారాలకు తావు ఉండదని, ప్రజలకు సేవకులుగా ఉంటూ వారి మన్ననలు పొందుదామన్నారు. తనకు పదవులు ముఖ్యం కాదని, నియోజకవర్గ ప్రజల అభిమానమే ముఖ్యమని అన్నారు. తన కుటుంబంపై ఈ నియోజకవర్గ ప్రజలు చూపుతున్న అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోనని, తనపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు చెన్నూరు పట్టణాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో నూతన బొగ్గు బావుల ఏర్పాటుకు కృషి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. గత పాలకుల నాయకత్వంలో అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుండేదని, తాను గెలిచిన తర్వాత అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయడంతోనే ముఖ్యమంత్రి తనకు మైనింగ్ శాఖ మంత్రిగా అవకాశం కల్పించినట్లు ఆయన వెల్లడించారు. ఈ ప్రాంతంలో పోడు భూముల సమస్య ఉందని, దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి బాధితులకు న్యాయం చేసే దిశగా కృషి చేస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి వివరించారు.

## నిజామాబాద్‌లో పనిచేయడం అనుభూతినిచ్చింది..

### వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు వెల్లడి
### ఇదే ఒరవడితో ముందుకెళుతామని నూతన కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి స్పష్టీకరణ



ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి: నిజామాబాద్‌లో దాదాపు రెండున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించడం గొప్ప అనుభూతి కలిగించిందని జిల్లా కలెక్టర్‌గా పని చేసి ఇటీవలే బదిలీ అయిన రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన టి. వినయ్ కృష్ణారెడ్డికి ఇదే వేదికపై స్వాగతకార్యక్రమంఏర్పాటుచేశారు. జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాలప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు బదిలీ అయిన కలెక్టర్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును సన్మానించారు. రాజీవ్‌గాంధీ హన్మంతు మాట్లాడుతూ కలెక్టర్‌గా తాను జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి కిందిస్థాయి ఉద్యోగి మొదలుకుని ప్రతి శాఖకు చెందిన అధికారులందరూ అన్ని విషయాల్లోనూ ఎంతగానో సహకరించారన్నారు. వారి తోడ్పాటు కారణంగానే జిల్లాను ధాన్యం సేకరణ వంటి అనేక అంశాలలో ముందంజలో నిలుపగలిగామని, వరుసగా వచ్చిన శాసనసభ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సమర్థవంతంగా నిర్వహించటంలో సఫలీకృతం కాగలిగామన్నారు. జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వినయ్‌కృష్ణారెడ్డితో తనకు మంచి సాన్నిహిత్యం ఉందని తెలిపారు. ఆయన నేతృత్వంలో జిల్లా మరింతగా ప్రగతి దిశగా పయనిస్తుందనే పూర్తి నమ్మకముందన్నారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ హన్మంతు జిల్లా కలెక్టర్‌గా తనదైన ప్రత్యేకతను చాటారన్నారు. సీపీ సాయిచైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్ , కిషన్, రమణ్‌రెడ్డి, సుమన్, మోహన్‌రెడ్డి, రవీందర్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యం

### కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం జిల్లాలో సమర్థవంతంగా అమలయ్యేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. శనివారం ఆర్డీఓ కార్యాలయాన్ని సౌత్, నార్త్ తహసీల్దార్ ఆఫీస్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులు వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకుని సంబంధిత రికార్డులను పరిశీలించి కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తులను వెంటాదివెంట పరిశీలిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కారమయ్యేలా చొరవ చూపాలన్నారు. భూభారతి చట్టంపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుంటే దరఖాస్తులను సకాలంలో సులభంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని హితవు పలికారు.

### రైతువేదికలను ముస్తాబు చేయాలి

కాగా ప్రభుత్వం ఈనెల 16న నిర్వహించనున్న రైతునేస్తం కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని రైతు వేదికలను అందంగా ముస్తాబు చేయాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి వ్యవసాయాధికారులను ఆదేశించారు. శనివారం డిచ్‌పల్లి మండలం నడ్పల్లి, మోపాల్ మండల కేంద్రంలోని రైతువేదికలను సందర్శించి అందుబాటులోని సదుపాయాలను పరిశీలించారు. సరిపడా ఫర్నిచర్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట వ్యవసాయాధికారి వీరాస్వామి తదితరులున్నారు.

# ఎప్పటికీ రాజీయే రాజమార్గం

### కలెక్టర్ అభిలాష అభినవ్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జాతీయ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకుని ప్రజలు తమ కోర్టు కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.శనివారం పట్టణంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఎస్.శ్రీవాణితో కలిసిఆమెపాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,కేసులు సంవత్సరాలుగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉండటం వల్ల ప్రజలు మానసికంగా,ఆర్థికంగా నష్టపోతున్నారని,లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలు రాజీకి వచ్చి త్వరితంగా న్యాయం పొందవచ్చని తెలిపారు.కోర్టు చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రశాంతంగా జీవించవచ్చన్నారు. ఇటీవల జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాలు,మాదకద్రవ్యాలు, నైతిక విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమాచార శాఖ కళాజాత బృందాల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ,పలు క్రిమినల్,సివిల్,కుటుంబ తగాదాలు,భూ వివాదాలు,ఆస్తి గొడవలు వంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు.న్యాయవాదులు ప్రజలను లోక్ అదాలత్‌కు ప్రోత్సహించాలన్నారు.అనంతరం,లోక్ అదాలత్ ద్వారా తమ విడాకుల కేసును పరిష్కరించుకున్న భార్యాభర్తలను కలెక్టర్,న్యాయమూర్తి అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్,డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక,అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి,బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నరేందర్,కోర్టు అధికారులు,న్యాయవాదులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన దక్షతకు నిదర్శనమే రాజీవ్‌గాంధీ హనుమంతు



ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : నిస్వార్థ సేవకు, పరిపాలన దక్షతకు నిదర్శనం రాజీవ్ గాంధీ హనుమంతు అని నిజామాబాద్ మునిసిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు అధికారులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముందుగా కలెక్టర్‌కి పూలమొక్కను అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రతి ఒక్క అధికారిని సమన్వయం చేసుకుంటు జిల్లా ప్రగతికి తోడ్పడ్డారన్నారు. జిల్లాకు తన మార్కు వేశారని, రాష్ట్రంలోనే ప్రతికూల పరిస్తితుల్లో సైతం ధాన్యం కొనుగోలులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత రాజీవ్‌గాంధీహనుమంతుది అని అన్నారు.అంతేకాకుండా ఇక ముందు కూడా గొప్ప విజయాలను సాధించాలని పేరు ప్రఖ్యాతలు మరింతగా గడించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి,ఎన్‌జివోస్ నాయకులు అలక కిషన్, జిల్లా పలు శాఖలఅధికారులు, సిబ్బంది,కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.

## సత్వర న్యాయ పరిష్కార వేదికలు.. లోక్‌అదాలత్‌లు

### నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరతలక్ష్మి

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : సత్వర న్యాయ పరిష్కారాలకు వేదికలే లోక్ అదాలత్‌లు అని, రణం కన్నా రాజీ మేలని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివిఎన్ భరతలక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కోర్టు సముదాయంలో సుప్రీంకోర్టు ఆదేశాల అనుగుణంగా జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆద్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమని, కోర్టు కేసుల వల్ల కుటుంబంలో అశాంతి నెలకొంటుందని, తమ వారసులకు ఆస్తులు, గౌరవాన్ని పంచాలి కాని గొడవలు కాదని, కోర్టు కేసుల వల్ల యావత్ కుటుంబం మనశ్శాంతిని కోల్పోతుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల అనుగుణంగా ప్రతి ఒక్కరికి సత్వర న్యాయాన్ని అందించాలన్న చిన్న చిన్న తగాదాలతో తమ విలువైన జీవితాలలో అశాంతిని తరాలకొద్ది ఉండకూడదన్న ఏకైక లక్ష్యంతో జాతీయ లోక్ అదాలత్‌లు నిర్వహిస్తు ఇరుపక్షాలకు ఒకమెట్టు దిగివచ్చి తమ గొడవలను పరిష్కరించుకోవటానికి చక్కని వేదికలుగా లోక్ అదాలత్‌లు పని చేస్తున్నాయన్నారు. వాహన ప్రమాద బీమా కేసులో రాజీమార్గం ద్వారా బాధితులకు 90 లక్షల రూపాయల చెక్కులు ఇప్పించారు. పలు కేసులు పరిష్కారాన్ని నోచుకోవడంతో బాధితులు, ప్రమాదకారకులు పలువురు ఆనందాన్ని వ్యక్తం చేశారు. డిఎల్ఎస్ఏ ఏవో శైలజ, డిఎల్ఎస్ఏ సిబ్బంది, పలు బ్యాంకు అధికారులు, పిఎల్‌విలు బాబా గౌడ్, సత్యనారాయణ, జీవన్‌రావు, ఉమామహేశ్వరరావు, వినీల, రఘు, కక్షిదారులు పాల్గొన్నారు.

## బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

ప్రజాఫక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య హెచ్చరించారు. జిల్లా మహిళా సంక్షేమ బాలల పరిరక్షణ విభాగం ఆద్వర్యంలో పోతిరెడ్డి పల్లి జడ్పీ పాఠశాలలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవాన్ని కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. పిల్లలు బడిలో ఉండాలన్నారు. ఎక్కడైన బాల కార్మికులు కనిపిస్తే 1088,100నంబర్లకు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. స్కోప్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉప కార్యనిర్వహణాధికారి రవీందర్‌రెడ్డి, డిసిపిఓ రత్నం, మండల విద్యాధికారి విద్యాసాగర్, సహాయ కార్యశాఖాధికారి యాదయ్య, చైల్డ్ లైన్ సమన్వయ కర్త యాదగిరి పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో ఫిజికల్ ఫిట్‌నెస్ కీలకం

### జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్



ప్రజాఫక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: జిల్లా ఎస్పీ పరితోష్ ఆదేశాను సారం శనివారం పోలీసు పరేడ్ గ్రౌండ్స్ నందు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సివిల్ ఆర్మూడ్ రిజర్వ్ పోలీసు సిబ్బందికి డిఎస్పీ నరేందర్ ఆధ్వర్యంలో వీక్లీ పరేడ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్‌మాట్లాడుతూ పోలీసు శాఖలో ఫిజికల్ ఫిట్‌నెస్ చాలా కీలకమని, శారీరకంగా,మానసికంగాఫిట్‌నెస్‌తో ఉన్నప్పుడే ఏలాంటి పరిస్థితులలోనైనా విధులను సమర్థవంతంగా నిర్వర్తించగలమన్నారు. ప్రతిరోజు వ్యాయామం, యోగా చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. విఐపి పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా విధులు నిర్వహించే అధికారులు విఐపి భద్రత విషయమై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయా పోలీసు స్టేషన్ పరిధిలో గల సస్పెక్ట్స్ హిస్టరీ ఫీటర్ల గురించి పూర్తి అవగాహన కలిగి నిఘా ఉంచాలన్నారు. మనచుట్టూజరుగుతున్నఆస్తి సంబంధిత నేరాలు, రోడ్డు ప్రమాదాలు,సైబర్ క్రైమ్స్,ఆన్‌లైన్ బెట్టింగ్స్ గురించి ప్రజలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహనకార్యక్రమాలునిర్వహించాలని సూచించారు. ఎఆర్ డిఎస్పీ, నరేందర్,ఆర్ఐలు రామారావ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో రాజకీయ జోక్యం తగదు



ప్రజాపక్షం/ కాసిపేట : సింగరేణి కాలరీస్‌లో రాజకీయ జోక్యం పెరిగిపోవడంపై గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం కాసిపేటలోని 1 ఇంక్లైన్ గని వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. ఎఐటియుసి నాయకులు మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించుకుని సింగరేణి అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ, తమ పనులు చేయించుకుంటున్నారని, ఇది సంస్థకు,కార్మికులకు ఇబ్బందులను సృష్టిస్తోందని మండిపడ్డారు.ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఫిట్ సెక్రెటరీ మినుగు లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ పార్వతి సురేష్, వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీహరి, షిఫ్ట్ ఇంచార్జ్ కె. సంతోష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రంజిత్, ఎలక్ట్రికల్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ అశోక్ తో పాటు ఎస్. నాగేశ్వరరావు, బల్లెం శ్రీనివాస్, ఆదేపు రవీందర్, కె. శ్రీనివాస్, ఆవునూరి తిరుపతి, జాడి శంకర్, రఘురాం, ఆంజనేయులు, మహేష్‌ఉన్నారు.

# క్రీడ

## గద దక్షిణాఫ్రికాదే



27 ఏళ్ల కల సాకారం

అంతర్జాతీయ క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. 27 ఏళ్లుగా కళ్లలో వొత్తులు వేసుకొని ఐసిసి ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న దక్షిణాఫ్రికా కల ఎట్టకేలకు సాకారం అయింది. ఆస్ట్రేలియా గోడను బద్దలు కొడుతూ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సఫారీ జట్టు విజేతగా అవతరించింది. లార్డ్స్ మైదానంలో వేలాది ప్రేక్షకుల సమక్షంలో టెస్టు గదను మురిపెంగా గుండెలకు హత్తుకుంది. ఆసీస్ నిర్దేశించిన 282 పరుగుల లక్ష్య ఛేదనలో ఎడెన్ మర్క్‌రమ్ (136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కాడు. కెప్టెన్ తెంబ బవుమా (66) అద్భుత బ్యాటింగ్‌తో అలరించగా.. డేవిడ్ బెడింగమ్ (21 నాటౌట్) జతగా మర్క్‌రమ్ జట్టును గెలుపు వాకిట నిలిపాడు. అయితే.. విజయానికి 6 పరుగులకు ముందు అతడు ఔటైనా.. కైలీ వెర్రిన్నే (7 నాటౌట్), బెడింగమ్ లాంఛనం పూర్తి చేయగా.. 5 వికెట్ల తేడాతో సఫారీ టీమ్ గెలుపొందింది. అంతే.. డబ్ల్యూటీసీలో కొత్త ఛాంపియన్ ఆవిర్భవించింది. తొలి రెండు సీజన్లలో న్యూజిలాండ్ ఆస్ట్రేలియా విజేతగా నిలవగా.. ఈసారి తమ వంతు అని సఫారీ జట్టు టెస్టు గదను తన్నుకుపోయింది.

### మర్క్‌రమ్ అద్భుత సెంచరీ

ఐసిసి ట్రోఫీని ముద్దాడాలనే దక్షిణాఫ్రికా కల నిజమైంది. లార్డ్స్‌లో తొలి రోజు నుంచి రసవత్తరంగా సాగుతూ.. ఆధిపత్యం చేతులు మారిన డబ్ల్యుటిసి ఫైనల్లో ఆ జట్టు జయకేతనం ఎగురవేసింది. ఏళ్లుగా తమను ఊరిస్తున్న ఐసీసీ టైటిల్‌ను ట్రోఫీని ఒడిసిపట్టింది. కగిసో రబడ (459), లుంగి ఎంగిడి (338)ల విజృంభణతో రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాను 207కే ఆలౌట్ చేసిన సఫారీ జట్టు.. 282 పరుగుల ఛేదనలో అదరగొట్టింది. ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్ (136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కగా.. చీలమండ గాయంతో బాధపడుతూనే సారథి తెంబ బవుమా(66) ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. మూడో రోజు టీ సెషన్ తర్వాత ఆసీస్ బౌలర్లను విసిగిస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారిద్దరూ. చకచకా సింగిల్స్, డబుల్స్ తీస్తూ లక్ష్యాన్ని కరిగించిందీ జోడీ. మరికాసేపట్లో మూడో రోజు ఆట ముగుస్తుందనగా హేజిల్‌వుడ్ ఓవర్లో బౌండరీతో మర్క్‌రమ్ శతకం సాధించాడు. దాంతో, 214 పరుగులతో రోజును ముగించింది సఫారీ జట్టు. నాలుగో రోజు విజయానికి 69 పరుగులు అవసరం కాగా.. తొలి సెషన్‌లో మ్యాచ్ ముగించాలనుకున్నారు మర్క్‌రమ్, బవుమా.

### 6 పరుగుల దూరంలో..

కానీ.. రెండో రోజు 6 వికెట్లతో నిప్పులు చెరిగిన కమిన్స్.. తన రెండో ఓవర్లోనే బవుమాను ఔట్ చేసి దక్షిణాఫ్రికాకు షాకిచ్చాడు. ఆ కాసేపటికే ట్రిస్టన్ స్టబ్స్(8)ను స్టార్క్ బౌల్డ్ చేసినా మర్క్‌రమ్, డేవిడ్ బెడింగమ్ (21 నాటౌట్) ద్వయం కంగారూ పడలేదు. హేజిల్‌వుడ్ ఓవర్లో మిడ్‌వికెట్ దిశగా మర్క్‌రమ్ రెండు ఫోర్లు బాదాడు. అయితే.. చరిత్రాత్మక విజయానికి 6 పరుగులు అవసరం కాగా హేజిల్‌వుడ్ ఓవర్లో పెద్ద షాట్ ఆడబోయిన మర్క్‌రమ్.. హెడ్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత కైలీ వెర్రిన్నే (7 నాటౌట్) స్టార్క్ బౌలింగ్‌లో బౌండరీ బాదగా .. బవుమా బృందం 5 వికెట్ల తేడాతో విజయం సాధించి ఛాంపియన్ ట్యాగ్ సొంతం చేసుకుంది.

## టీమిండియాకు ఊహించని ఓటమి!

యూరప్ గడ్డపై భారత జట్టుకు మరో ఓటమి. ఇప్పటికే హాకీ ప్రో లీగ్‌లో నాలుగు పరాజయాలు మూటగట్టుకున్న టీమిండియా శనివారం ఆస్ట్రేలియా చేతిలో కంగుతిన్నది. తొలిఅర్ధ భాగంలో 2 గోల్స్‌తో ఆధిక్యంలో ఉన్న భారత్.. ఆఖర్లో పట్టు సడలించింది. ప్రత్యర్థి ఆటగాళ్ల పెనాల్టీ కార్నర్లను సద్వినియోగం చేసుకున్నారు. దాంతో, ఫార్వర్డ్ ప్లేయర్ అభిషేక్ రెండు గోల్స్‌తో మెరిసినప్పటికీ కంగారూల చేతిలో 2–3తో మ్యాచ్ చేజారింది. హాకీ ప్రో లీగ్‌లో భారత జట్టును వరుస ఓటములు వెంటాడుతున్నాయి. నెదర్లాండ్స్ చేతిలో రెండుసార్లు, అర్జెంటీనాతో ఒక మ్యాచ్‌లో పరాజయం పాలైన టీమిండియా శనివారం కూడా విజయాన్ని అందుకోలేకపోయింది. తొలి అర్ధ భాగంలోనే ఫార్వర్డ్ అభిషేక్ 8వ నిమిషంలో, 35వ నిమిషంలో గోల్ చేయడంతో భారత్ 2–0తో



ఆధిక్యంలోకి వెళ్లింది. దాంతో, విజయం కాయం అనిపించింది. కానీ, ఆ తర్వాత పుంజుకున్న ఆసీస్ నాథన్ ఎఫ్రామ్స్ 42వ నిమిషంలో గోల్‌తో ఖాతా తెరిచింది. అనంతరం 56వ నిమిషంలో జోయెల్ రింటాలా, 60వ నిమిషంలో టామ్ క్రెయిగ్ పెనాల్టీ కార్నర్లను గోల్ పోస్ట్‌లోకి పంపారు. దాంతో, 2–3తో టీమిండియాకు ఊహించని ఓటమి ఎదురైంది. అర్జెంటీనాతో జరిగిన మ్యాచ్‌లో భారత డ్రాగ్ ఫ్లికర్ జుగ్‌రాజ్ ఆఖరి నిమిషంలో గోల్ చేసినా హర్మన్‌ప్రీత్ సింగ్ సేనకు విజయం దక్కలేదు. కానీ, ఈసారి ఆసీస్ ఆటగాళ్లు చివరి నిమిషంలో వరుస గోల్స్ చేసి జట్టును గెలిపించడంతో భారత బృందం, అభిమానులకు షాక్‌లో ఉండిపోయారు.

## తెండూల్కర్- అండర్సన్ ట్రోఫీ ప్రారంభోత్సవం వాయిదా

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం విమాన ప్రమాదం జరిగిన నేపథ్యంలో తెండూల్కర్–అండర్సన్ ట్రోఫీ ప్రారంభోత్సవం వాయిదా పడింది. ట్రోఫీ నామకరణ కార్యక్రమాన్ని మొదట జూన్ 14న (శనివారం) లార్డ్స్ వేదికగా నిర్వహించాలనుకున్నారు. అయితే ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డ్, బిసిసిఐ ఆధ్వర్యంలో సంయుక్తంగా జరగాల్సిన కార్యక్రమం వాయిదా పడింది. కొత్త తేదీని త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. తేదీ విషయమై ఇప్పటికైతే ఈసీబీ, బిసిసిఐ అధికారులు ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదు!



## ఫోకస్ — స్పోర్ట్స్

కనో నిర్మాణం సంప్రదాయమైనది. కయాకింగ్ ఎక్కువగా అడ్వెంచర్ స్పోర్ట్ రూపంలో ఉంటుంది.. స్లాలామ్, వేగదారుల్లో ప్రయాణం, సముద్రాల్లో ప్రయాణం వంటి వాటికే ఉపయోగిస్తారు..




## ప్లాట్లింగ్‌లో కనోయీ రేస్

జర్మనీలోని ప్లాట్లింగ్‌లో ఈనెల 16వ తేదీ సోమవారం నుంచి 21వ తేదీ శనివారం వరకూ జరగనున్న కనోయీ ఫ్రీస్టయిల్ రేసింగ్ అభిమానులకు కనువిందు చేయనుంది. అంతర్జాతీయ కనోయీ సమాఖ్య (ఐసిఎఫ్) ఆధ్వర్యంలో జరిగే ఈ చాంపియన్‌షిప్ పోటీదారుల శారీరక శక్తి మాత్రమేగాక, దిశా జ్ఞానం, సమతుల్యత, ఒత్తిడిని ఎదుర్కొనగల సామర్థ్యాన్ని కూడా నిరూపిస్తాయి. కనోయింగ్, కయాకింగ్ అనేవి జంటపదాలుగా కనిపిస్తాయి. ఈ రెండూ ఒకటే అని పొరపాడడం సహజం. ఎందుకంటే, వీటి మధ్య తేడా చాలా స్వల్పం. కనోయింగ్ రేసింగ్ అనేది నీటిలో జరిగే ఓ వాటర్ స్పోర్ట్. ఇందులో క్రీడాకారులు ప్రత్యేకమైన పడవలు అయిన కనోస్ (Canoes) లేదా కయాక్స్ (Kayaks)ను ఉపయోగించి నిర్దిష్ట దూరాన్ని వేగంగా ప్రయాణించి గమ్యస్థానానికి చేరుకోవాలి. ఒలింపిక్స్‌లోనూ ఈ క్రీడ ఉంది. కనోయింగ్ రేసింగ్ ప్రధానంగా రెండు విధాలుగా ఉంటుంది. మొదటికి స్ప్రింట్ కనోయింగ్‌కాగా, రెండోది స్లోలామ్ కనోయింగ్. మోదటి స్థిరంగా ఉండే నీటిపై జరుగతుంది. క్రీడాకారులుఉ నేరుగా ముందుకు వెళ్లే ట్రాక్‌లో పోటీపడతారు. సాధారణంగా, 200 మీటర్లు, 500 మీటర్లు, 1000 మీటర్ల విభాగాల్లో రేసులు ఉంటాయి. దీనిని వేగానికి పరీక్షగా పరిగణిస్తారు. స్థిర జలాలకు భిన్నంగా, నదీ ప్రవాహ నీటిలో జరిగే రేస స్లోలామ్ కనోయింగ్. క్రీడాకారులు ప్రవాహాన్ని ఎదుర్కొంటూ గేట్‌ల మధ్యగా పడవ నడపాలి. ఇది క్రీడాకారుల నైపుణ్యం, సమయ నియంత్రణను పరీక్షకు గురి చేస్తుంది. ప్రపంచ కనోయీ ఫ్రీస్టయిల్ చాంపియన్‌షిప్ నిర్దిష్టమైన జలాల్లో జరుగుతుంది. జర్మన్ కనోయీ అసోసియేషన్ ఇప్పటికే ఈ చాంపియన్‌షిప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

### కనోయింగ్ Vs కయాకింగ్

కేవలం పోటీల సమయంలోనేకాదు... క్రీడలను ప్రస్తావించినప్పుడు కూడా కనోయింగ్, కయాకింగ్ పేర్లు ఒకేచోట వినిపిస్తుంటాయి. ఒకటి లేకుండా మరోదాని ఉనికి లేదన్న అభిప్రాయాన్ని కలిగిస్తుంటాయి. రెంటి మధ్య తేడా చాలా స్వల్పం కాబట్టి, పొరబడడంలో తప్పులేదు. కయాకింగ్‌లో ఆటగాడు కుర్చీలో కూర్చున్నట్లు నేరుగా కూర్చుంటాడు. కానీ, కనోయింగ్‌లో ఆటగాడు మోకాళ్లపై కూర్చుంటాడు లేదా ఒక మోకాలిపై నిలబడినట్లు ఉంటుంది. కయాకింగ్ కాస్త విశ్రాంతమైన శరీర భంగిమను కలిగి ఉండగా, కనోయింగ్ కాస్త తట్టుకొనాల్సిన శరీర స్థితిని కలిగి ఉంటుంది. కయాకింగ్‌లో ఆటగాడు రెండు వైపులా బ్లేడ్‌లు ఉన్నతెడ్డు (పెడల్)ను ఉపయోగిస్తాడు. అది ఒకసారి ఒక వైపు, ఒకసారి మరో వైపు వేసుకుంటూ పడవ నడిపిస్తాడు. కనోయింగ్‌లో మాత్రం తెడ్డుకు ఒక్క వైపు మాత్రమే బ్లేడ్ ఉంటుంది. ఆటగాడు ఒకే వైపు తెడ్డు వేస్తూ పడవను ముందుకు తీసుకెళ్లాలి, దిశ మార్చడానికి ఎక్కువ శ్రమ అవసరం. కయాక్ పడవ మూతపెట్టినట్లుగా ఉంటుంది. అంటే ఆటగాడు పడవలో కింద వరకు కూర్చుంటాడు, పైన కవర్ కూడా ఉంటుంది. ఇది నీరు లోపలకు రాకుండా కాపాడుతుంది. కనో మాత్రం తెరిచి ఉంటుంది. అందులోకి నీరు లోపలికి రావచ్చు. కనో నిర్మాణం సంప్రదాయమైనది. కయాకింగ్ ఎక్కువగా అడ్వెంచర్ స్పోర్ట్ రూపంలో ఉంటుంది. స్లోలామ్, వేగదారుల్లో ప్రయాణం, సముద్రాల్లో ప్రయాణం వంటి వాటికే ఉపయోగిస్తారు. కనోయింగ్ ఎక్కువగా సరదాగా నీటిలో ప్రయాణించడానికి, సరళమైన రేసుల కోసం, లేదా సంప్రదాయ ప్రయాణాల కోసం ఉపయోగిస్తారు. కయాకింగ్ వేగంగా సాగిపోవడానికి అనుకూలం. క్రీడాకారుడు రెండు వైపులా పెడల్ వేయగలిగే కాబట్టి దిశ నియంత్రణ బాగా ఉంటుంది. కనోయింగ్‌లో పెడల్‌కు ఒకవైపు మాత్రమే బ్లేడ్ ఉండడం వల్ల దిశ మార్చేందుకు మరింత నైపుణ్యం అవసరం. కానీ ఇది చాలా శాంతంగా సాగిపోతుంది, ఒక భిన్నమైన అనుభూతిని ఇస్తుంది.

## 36 గంటల గోల్ఫ్!

ఒకటికాదు.. రెండు కాదు... ఏకంగా 36 గంటలు గోల్ఫ్ ఆడి, రికార్డు సృష్టించాడు కలెచి ఇజిహి. నైజీరియాకు చెందిన కలెచి అమెరికాలోని లాంగ్ ఐలాండ్‌లో ఉంటున్నాడు. తన దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచేందుకు 24 గంటల గోల్ఫ్ మారథాన్‌ను ఎంచుకున్నాడు. హంటింగ్టన్ క్రిస్టల్ క్లబ్‌లో తన ప్రయత్నాన్ని ప్రారంభించిన అతను, సుమారు 12 గంటల తర్వాత, గోల్ఫ్ మారథాన్‌ను మరింత ఎక్కువ సేపు కొనసాగించాలని నిర్ణయించుకున్నాడు. అనంతరం ఈ వ్యవధిని 32 గంటలుగా ఖరారు చేశాడు. కానీ, ఆ సమయం గడిచిన తర్వాత కూడా, అదే ఉత్సాహంతో 36 గంటలు పూర్తి చేశాడు. గోల్ఫ్ మారథాన్‌లో ఇది ఒక రికార్డు. గిన్నిస్ యాజమాన్యం ఈ రికార్డును అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.



# ప్రపంచంపై యుద్ధ మేఘాలు

**• పెరుగుతున్న పరస్పర దాడులు • ప్రమాదకరంగా మోడీ విధానాలు • హామీల అమలుపై ప్రజల్లో నిరాశ : బాగం హేమంతరావు**

**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రపంచంపై యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయని వివిధ దేశాల మధ్య జరుగుతున్న పరస్పర దాడులతో నిత్యావసర వస్తువుల ధరలు ముఖ్యంగా క్రూడాయిల్ ధరలు పెరిగి ప్రజలపై పెనుభారం పడే అవకాశం ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం మధిరలోని రిక్రియేషన్ క్లబ్‌లో శనివారం బెజవాడ రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ ట్రంప్ సామ్రాజ్యవాద విధానాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రతిబంధకంగా మారాయని దేశాల మధ్య దాడులు, ఉద్రిక్త పరిస్థితులు పేద, మధ్యతరగతి ప్రజలపై పెను ప్రభావం చూపుతాయని ఆయన తెలిపారు. భారత దేశంలో మోడీ విధానాలు అత్యంత ప్రమాదకరంగా మారాయని మోడీ ప్రధానిగా కాగా సంపన్న వర్గాల ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని హేమంతరావు ఆరోపించారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచి పెడుతున్నారని సామాన్యమైన కోటీశ్వరులుగా ఉన్న అదానీ మోడీ 11 ఏళ్ల పాలనలో ప్రపంచ కోటీశ్వరులలోనే 10వ స్థానాన్ని ఆక్రమించాడని ఆయన తెలిపారు. రైతాంగ రుణాలను మాఫీ చేయడానికి మోడీ మనస్కరించడం లేదని కానీ రూ.15 లక్షల కోట్ల పారిశ్రామిక వేత్తల సొమ్మును రద్దు చేసేందుకు మాత్రం వెనుకాడలేదన్నారు. మోడీ విధానాలు పేద, మధ్యతరగతి ప్రజలకు శాపంగా మారాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ఆ హామీలను విస్మరించి పాలన సాగిస్తుందని హేమంతరావు తెలిపారు. హామీల అమలుకు సంబంధించి ప్రజల్లో తీవ్ర నిరాశ నిస్పృహలు ఉన్నాయని ప్రజల ఆశలకు అనుగుణంగా పని చేయక పోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. హామీల అమలుకు ప్రణాళికాబద్దంగా ప్రభుత్వం పని చేయాలని హేమంతరావు సూచించారు. వ్యవసాయ రంగానికి ఊతమిస్తేనే రైతాంగం ముందుకు సాగుతుంది తప్ప లేకపోతే వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై చర్చించుకుని భవిష్యత్తు కార్యాచరణ రూ పొందించుకునేందుకు మహాసభలను నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దం డి సురేష్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు మాట్లాడారు. ప్రజా సంఘాల మహాసభల ను జిల్లా మహాసభల లోపు నిర్వహించాలని అన్ని మండల మహాసభలను సకాలంలో పూర్తి చేయాలని సమావేశం తీర్మానించింది.



# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

వామపక్ష పార్టీల డిమాండ్

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ సిపిఎం జిల్లా నాయకులు వలదాసు దుర్గయ్య, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి యాదగిరి, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్న అప్పారావు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు మోడెం మల్లేశం, పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ చందర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్షులు జనగాం కుమార స్వామి, భారత్ బచావో జిల్లా నాయకులు ప్రవీణ్, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు జన్ను కుమార స్వామిలు అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం వరంగల్ ఓంకార్ భవన్‌లో ఆ పార్టీల జిల్లా నాయకులు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ, అమిత్ షా ప్రభుత్వం మధ్య భారతంలో మావోయిస్టుల అణచివేత పేరున వందల మంది మావోయిస్టులు ఆదివాసీలను చంపి వేస్తున్నదని, రాజ్యాంగ ప్రకారం నడవాల్సిన బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక శక్తిగా పనిచేస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యం పట్ల మోదీకి గౌరవం లేదని, బడా కార్పొరేట్ శక్తులు అయిన అంబానీ, ఆదానిలకు అనుకూలంగా పరిపాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినా మోదీ ప్రభుత్వం హత్యాకాండ ఆగలేదని వారన్నారు. మోదీ ప్రభుత్వం చర్చలకు తావు లేకుండా నిరంకుశ విధానాలను అమలు చేస్తున్నదన్నారు. మావోయిస్టుల ఆదివాసుల హత్యఖండను ఆపివేసి వారితో చర్చలు జరపాలని వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలని, ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



### ర్యాలీని అడ్డుకున్న పోలీసులు...

ఆయా పార్టీ, ప్రజాసంఘాల నాయకులు ఓంకార్ భవన్ నుండి వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ వరకు ర్యాలీ తీయడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. కొంతసేపు పోలీసులకు నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. అయినప్పటికీ ర్యాలీ జరగనివ్వమని పోలీసులుతేల్చి చెప్పారు. రోడ్డు పైకి వచ్చిన నాయకులు అక్కడే మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, నగర కార్యదర్శి బాషుమియా, ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి సుంచు జగదీష్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎలకంటి రాజేందర్ , భారత్ బచావో నాయకులు వెంగల్ రెడ్డి, ఓం బ్రహ్మం, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యను వ్యాపారంగా మార్చిన శ్రీ చైతన్య పాఠశాలలు

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పేరుతో పుస్తకాలు అమ్ము తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలు విజ్ఞాన కేంద్రాలుగా కాకుండా వ్యాపార కేంద్రాలుగా మారాయని, నిబంధనలు పాటించకపోతే ఆ పాఠశాలలపై ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భౌతిక దాడులు చేసామని, అధిక ఫీజులు వసూలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శనివారం ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండ ల కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాల విద్యాసంస్థ పేరుతో అధిక ధరలకు పుస్తకాలు అమ్మడాన్ని నిరసిస్తూ పాఠశాల పుస్తక స్టోర్స్ సెంటర్ ముందు ధర్నా చేసి సం బంధిత స్టోర్‌ను సీజ్ చేయించారు. ఈ సందర్భంగా మణికంఠరెడ్డి మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పుస్తకాలను అధిక ధరలకు అమ్ముతూ తల్లిదండ్రుల వద్ద వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, తమ పాఠశాల స్టోర్‌లోనే పుస్తకా లు కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులను బెదిరిస్తున్నారన్నారు. చేస్తూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్నారని, అందుకు విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య పాఠశాలలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధిక ఫీజులు వసూలు చేస్తే భౌతికదాడులకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శ మామిడిపల్లి హేమంత్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నునావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఐ

సిపిఐ మండల మహాసభలో సాబీర్ పాషా

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** పేదల పక్షాన పోరాడే ఏకైక కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని, వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక అలుపెరగని పోరాటాలు చేసిందని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్‌పాషా అన్నారు. సిపిఐ అశ్వారావుపేట మండల సమితి ఆధ్వర్యంలో శనివారం 16మండల మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర ఉన్న పార్టీ బూర్జువ పార్టీలకు వ్యతిరేకంగా ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలను చేసిన ఘనత సిపిఐకి ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నాయని, వారికి త్వరలోనే గుణపాఠం చెబుతామని, దేశవ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టులు అందరూ ఏకమై కులమతబేధాలు లేకుండా ఎటువంటి వ్యత్యాసాలు చూడకుండా ప్రజాభీష్టం మేరకు ప్రజల కోసం పనిచేసే ప్రభుతాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ప్రజల ఓట్లతో నెగ్గిన ప్రభుత్వాలు వారి ప్రయోజనాల కోసం పనిచేయాలని, అలా కాకుండా ఈ ప్రభుత్వాలు ప్రజలను దోచుకునే విధంగా పనిచేస్తున్నాయన్నారు. ముందుగా 49 సభ్యులతో కూడిన మండల కౌన్సిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అశ్వారావుపేట సిపిఐ మండల ఇన్‌చార్జిగా గన్నిన రామకృష్ణ, మండల కార్యదర్శిగా వగెల అర్జున్‌రావును, సహాయ కార్యదర్శులుగా చిన్నయ్య, కోర్స తిరుపతిరావు, ముక్కంటిలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ మండల కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతిఒక్క సభ్యుడు మండలంలో పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేయాలన్నారు.రాబోయే పంచాయతీ ఎన్నికల్లో వీలైనన్ని స్థానాల్లో గెలిచే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, డివిజన్ కమిటీ సభ్యులు జోగిరాజు, జాయింట్ సెక్రటరీలు సయ్యద్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు సిపిఐ నగర మహాసభ

సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సిపిఐ రామగుండం నగర నాలుగో మహాసభలు ఆదివారం ఖనిలోని భాస్కర భవన్‌లో నిర్వహిస్తున్నామని అట్టి మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక భాస్కరరావు భవన్‌కు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భారతదేశంలో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తుందని సిపిఐకి ప్రజలందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ మహాసభలకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డీ ఎల్లా గౌడ్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సిపిఐ అనేక పోరాటాలు నిర్వహించిందని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అన్ని డివిజన్‌లలో పోటీ చేస్తుందని తెలిపారు. నగర మహాసభల అనంతరం వివిధ డివిజన్లలో బూతు స్థాయి కమిటీలను వేయడం జరుగుతుందని అనేక డివిజన్‌లో సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రతిష్టమైన క్యాడర్ కలిగి ఉందని సిపిఐ ఎఐటియుసి ప్రజాసంఘాలు పూర్తిస్థాయిలో నిమగ్నమై కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటాలని ఆయన సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గోసిక మోహన్,పూర్వ కార్యదర్శి కామ్రేడ్ గౌతం గోవర్ధన్,నగర కార్యదర్శి కామ్రేడ్ కె కనకరాజ్, సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్ళ పెల్లి మల్లయ్య కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ మాటేటి శంకర్,శనిగరపు చంద్రశేఖర్, మర్కా పూరి సూర్య, సిరిసిల్ల మల్లేష్, పడాల కనకరాజు, అసల రమ, అబ్దుల్ కరీం,నవీన్,సురేష్,నాని, ఎం ఏ గౌస్,గని తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు ఎన్‌కౌంటర్‌లు ఆపాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని, బూటకపు ఎన్‌కౌంటర్లను ఆపాలని, నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, ఇతర పార్టీల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించకుండా పోరాటాలను, ప్రజా ఉద్యమాలను పక్కతోవ పట్టించే విధంగా వ్యవహరిస్తూ భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని హరిస్తూ దేశంలో పాలన కొనసాగిస్తుందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్ నాయకులను, అమాయకపు గిరిజనులను ఎన్‌కౌంటర్ పేరుతో చంపేస్తూ నరమేధం సృష్టించిందన్నారు. దీన్ని వెంటనే ఆపాలని నాయకులు డిమాండ్ చేశారు. దేశ ప్రజలలో ఉన్న అసంతృప్తి తిరుగుబాటుగా మారకముందే ప్రజా సమస్యలను పరిష్కరించి ఆపరేషన్ కగార్‌ను ఆపేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ పూర్వ అధ్యక్షులు నర్సింహారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నరసింహం తదితరులు పాల్గొన్నారు.



# రీల్

## శ్రీలీలకు బర్త్ డే స్పెషల్
### ఉస్తాద్ భగత్ సింగ్ పోస్టర్




తెలుగు తెరపై అతి తక్కువ సమయంలో టాప్ స్టార్‌గా ఎదిగిన తెలుగు అమ్మాయి శ్రీలీల. బాలకృష్ణ, మహేష్ బాబు వంటి స్టార్స్‌తో సినిమాలు చేసిన శ్రీలీల ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సరసన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. శ్రీలీల బర్త్ డే సందర్భంగా శనివారం ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలోని పోస్టర్‌ను విడుదల చేశారు. ఉస్తాద్ భగత్ సింగ్ టీం ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఓ పోస్టర్‌ను మీడియాకు రిలీజ్ చేశారు. పవన్ కళ్యాణ్‌తో సూపర్ డూపర్ హిట్ కొట్టిన హరీష్ శంకర్ తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్‌ను తెరకెక్కిస్తున్నారు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. ఇటీవలే ఈ సినిమా షూటింగ్‌లో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ సినిమా నిర్మిస్తోంది.

## నటుడు గోపాలరావు మృతి



ప్రముఖ సినీ టీవీ నటులు అల్లం గోపాలరావు కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న గోపాల్ రావు శనివారం ఉదయం తన నివాసంలో మృతి చెందారు. ఆయన వయసు 75 సంవత్సరాలు. ఆయనకు భార్య విమల, ఇద్దరు కుమారులు అనిల్, సునీల్ ఉన్నారు. పెద్దబాయ్ అనిల్ సీరియల్స్‌తో పాటు సినిమాల్లో కూడా నటిస్తున్నారు. గోపాలరావు అంత్యక్రియలు సాయంత్రం మహాప్రస్థానంలో జరగాయి. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పలువురు సినీ ప్రముఖులు నివాళులు అర్పించారు. అలాగే ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ మేనేజ్మెంట్ కమిటీ గోపాలరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. పాతతరం నాటి చాలా సీరియల్స్‌లో గోపాల్ రావు పాటించారు.

## సామాజిక ఇతివృత్తంతో దండోరా




ఆవకాయ బిర్యాని సినిమాతో హీరోయిన్‌గా పాపులర్ అయిన బిందు మాధవి చాలా రోజుల తర్వాత దండోరా అనే సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. అందం, అభినయం మిళితమైన తెలుగు అమ్మాయి బిందు మాధవి బర్త్ డే సందర్భంగా దండోరా సినిమా నుంచి ఆమె పోస్టర్ విడుదల చేశారు. దండోరా సినిమాలో శ్రీలత క్యారెక్టర్‌లో కనిపించనుంది. ఈ సినిమాకు మురళీ దర్శకత్వం వహిస్తున్నారు. సామాజిక సమస్యలను ఇతివృత్తంగా తీసుకుని ఈ సినిమాను రూపొందించారు. ఇతర పాత్రల్లో శివాజీ, నందు, రవికిషన్, రేఖా భోగారపు తదితరులు నటించారు.

# అంగరంగ వైభవంగా టిజిఎఫ్‌ఎ అవార్డు వేడుక



తెలంగాణ గద్దర్ ఫిలిమ్ అవార్డుల వేడుక శనివారం హైటెక్స్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవార్డులను అందజేశారు. ఆరు జాతీయ అవార్డులతో పాటు 2014 నుంచి 2023 వరకు ఒక్కో ఏడాదికి మూడు సినిమాలకు గాను అవార్డులు ఇచ్చారు. 2024వ ఏడాదికి సంబంధించి వ్యక్తి గత అవార్డులను ప్రదానం చేశారు. ఉత్తమ దర్శకుడిగా సింగిరెడ్డి నాగ్ అశ్విన్ (కల్కి), ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ (పుష్ప2), ఉత్తమ నటిగా నివేత థామస్ (35 చిన్న కథ కాదు) గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డులను గెలుచుకున్నారు. ఉత్తమ సహాయ నటుడిగా ఎస్ జె సూర్య (సరిపోదా శనివారం), ఉత్తమ సహాయ నటిగా శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ఉత్తమ సంగీత దర్శకుడిగా భీమ్స్ సిసిరోలియో (రజాకార్), ఉత్తమ గాయకుడిగా సిద్ శ్రీరామ్ ఊరు పేరు భైరవకోన సినిమాలోని 'నిజమేనే చెవుతున్న జానే జానా' పాటకు అవార్డు దక్కించుకున్నారు. పుష్ప2 సినిమాలోని 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామీ' పాటకు ఉత్తమ గాయనిగా శ్రేయ గోషాల్ పురస్కారం లభించింది. అయితే అవార్డు అందుకోడానికి ఆమె రాలేదు. ఉత్తమ హాస్య నటుడిగా 'మత్తువదలరా2' సినిమాలో నటించిన వెన్నెల కిషోర్, సత్య ఇద్దరికీ కలిపి ఉత్తమ హాస్య నటుడి అవార్డు అందుకున్నారు. ఫరియా అబ్దుల్లాను జ్యూరీ ప్రత్యేక అవార్డు అందుకున్నారు. అలాగే ఉత్తమ బాల నటుల అవార్డును కూడా ఇద్దరికీ ఇచ్చారు. '35 చిన్న కథ కాదు' సినిమాలో నటించిన అనుదేవ్ పోతుల, 'మెర్సీ కిల్లింగ్' సినిమాలో నటించిన బేబీ హారికకు ఉత్తమ బాల నటుల అవార్డు అందుకున్నారు. ఉత్తమ కథ రచయితగా శివ పాలడుగు (మ్యూజిక్ షాప్ మూర్తి), ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్), ఉత్తమ గేయ రచయిత చంద్ర బోస్ 'రాజు యాదవ్' ఉత్తమ సినిమాటోగ్రాఫర్‌గా విశ్వనాథ్ రెడ్డి (గామి), ఉత్తమ ఎడిటర్‌గా నవీన్ నూలి (లక్కీ భాస్కర్), ఉత్తమ ఆడియోగ్రాఫర్ గా అరవింద్ మీనన్ (గామి), ఉత్తమ నృత్య దర్శకుడిగా గణేష్ ఆచార్య 'దేవర' సినిమాలోని ఆయుధ పూజ పాటకు గణేష్ ఆచార్య ముంబాయి నుంచి వచ్చి అందుకున్నారు. ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్‌గా అదినితిన్ జిహాని చౌదరి(కల్కి), ఉత్తమ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా చంద్ర శేఖర్ రాథోడ్ (గ్యాంగ్ స్టార్), ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్‌గా నల్ల శ్రీను (రజాకర్), ఉత్తమ కాస్ట్యూమ్స్ కొరకు అర్చన రావు, అజయ్ కుమార్ అవార్డు అందుకున్నారు.





## జ్యూరీ అవార్డు

పొట్టేల్ సినిమాలో నటించిన హీరోయిన్ అనన్య నాగళ్ళ, 'క' సినిమా దర్శకులు సుజిత్ అండ్ సందీప్, రాజు యాదవ్, మత్తువదలరా2 సినిమాలో హీరోయిన్‌గా నటించి ర్యాప్ సాంగ్ రాసుకుని పాడిన ఫరియా అబ్దుల్లా అవార్డులను అందుకున్నారు. 2024 జ్యూరీ మెంబర్స్‌ను కూడా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఘనంగా సన్మానించారు. చైర్మన్ జయసుధ, సభ్యులు మసాదే లక్ష్మి నారాయణ, కాసర్ల శ్యాం, శ్రీనాథ్, వివన్ ఆదిత్యా, శివ నాగేశ్వరరావు, విజయ్ కుమార్, డాక్టర్ గౌతం, ఏడిద రాజాలను సన్మానించారు. కాగా, ఎన్టీఆర్ జాతీయ అవార్డు ను బాలకృష్ణ, పైడి జయరాజ్ అవార్డును మణిరత్నం, బిఎన్ రెడ్డి ఫిలిం అవార్డు ను సుకుమార్, నాగిరెడ్డి చక్రపాణి ఫిలిం అవార్డు అట్లూరి పూర్ణ చంద్రరావు, కాంతారావు ఫిలిం అవార్డును, విజయ్ దేవరకొండ, రఘుపతి వెంకయ్య అవార్డును యండమూరి వీరేంద్రనాథ్, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్నారు.

మరో అద్భుత విజయం...!
IIT/Advance, JEE Mains తో పాటు NEET-2025 లో
అద్భుత ఫలితాలు సాధించిన మా విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు
మొన్న JEE, నిన్న EAPCET, నేడు NEET ఫలితాలతో మరొక్కసారి తమకు తిరుగులేదని నిరూపించిన "శివాని"
495 M. MUKESH HT: 4206103333
451 A. MANOJ HT: 4206104170
443 E. KARTHIK HT: 4208112002
438 A. NISSY HT: 4205111065
JEE Advance - 2025
AIR 98 B. ABHINAY HT: 256198018
AIR 536 G. RAMESH HT: 256195012
AIR 548 J. SURENDAR HT: 256195234
AIR 632 G. THARUN HT: 256196032
AIR 1756 B. SANDEEP HT: 256127166
AIR 1944 J. YAKESH HT: 256195143
Planning + Hardwork = Success
Shivani JUNIOR COLLEGES
BALASAMUDRAM / ASHOKA COLONY / BHEEMARAM Dist: HANUMAKONDA
వరంగల్ & హన్మకొండ ✆ 6281938394 (B), 8977192728 (G)

India's No.1 Institute from Kota Rajasthan
College Code : 38314
MOTION 18 YEARS OF LEGACY
Junior College with IIT-JEE & NEET
AC CAMPUS | DAY & RESIDENTIAL
Heartly Congratulations...
స్థాపించిన మొదటి సంవత్సరంలోనే JEE (Main & Advance), INTER, EAPCET - 2025 ఫలితాలలో అద్భుతమైన విజయాలు సాధించి...
ఈ రోజు విడుదలైన NEET-2025 ఫలితాలలో జాతీయ స్థాయి మార్కులు సాధించిన మా MOTION COLLEGE ఆణిముత్యాలు
Our Results are Testimony of Our Pedagogy...!
NEET-2025 RESULTS
450 Marks G. Shanmukha Sree HT. No. 250410008273
429 Marks Shagufta Mahaveen HT. No. 25411780311
408 Marks Bandi Renuka HT. No. 250410147871
Courses Offered
MPC + IIT-JEE (Mains & Adv.)
MPC + EAPCET | BiPC + NEET
NEET Long Term (2026)
NEET LONG TERM Batch Starts on 23-06-2025
ADMISSIONS OPEN FOR 2025-26 IIT-JEE / NEET
Enroll Now Contact us
9703000850/51/52
NITIN VIJAY (NV Sir) Founder & CEO
MOTION HEAD OFFICE Naimnagar, Hanamkonda
OFFICE : Opp: CMR Shopping Mall, Naimnagar, Hanamkonda.

The PRIDE of TELANGANA | MAHARASHTRA
The PREMIER for IIT | NEET Coaching
ALPHORES NEET ACADEMY
Dr.V. NARENDER REDDY Chairman
Sets the HISTORY with the SENSATIONAL MARKS in NEET-2025
599 V. SHASHANK REDDY
556 B. VARSHITH
553 ADIBA FIRDOS
535 J. MYTHILI PATEL
513 MD. AFNAN
508 B. BHUVANA KRUTHI
507 A. SATHWIKA
500 J. ANUSHA
496 K. SAI SHRIYANS REDDY
481 P. AKSHAYA
480 K. ARCHANA
477 NIMRA MALIHA
476 ISSA MAHVEEN
471 AISHA SAMREEN
468 SYEDA KHADIJAH FAREEHA
462 UMME AYMAN
462 V. VISHAL REDDY
460 SYEDA AYESHA FATHIMA
459 SAMIYA ZAINAB
458 K. MANOJ KUMAR
457 M. PRANEETH
456 ZEENATH FATHIMA
454 NIDA
453 BISHWAS ABHINAV
452 Y. NIRMAL KIRAN
450 P. HARINI
& MANY MORE
LONG TERM IIT - JEE & NEET 2026 ADMISSIONS OPEN
BEST CONCESSIONS to the BEST SCORERS...HURRY UP !
....Always LEADS in all STREAMS
Delightful Greetings to the Glorious ALPHORESIANS | STAFF | PARENTS
HYDERABAD: SUCHITRA ALWAL 91608 61444 | GHATKESAR 91601 28444 | KARMANGHAT 92468 34441
NEW NALLAKUNTA 91608 67444 | HASTINAPURAM 91339 73444
KARIMNAGAR 91335 88857, 91602 94441 | JAGTIAL 92470 66444 | HANAMKONDA 91333 12830
MANCHERIAL 9160264443 | NIRMAL 91602 94446 | ARMOOR 91604 63444 | NIZAMABAD 91604 15444

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com